# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 38 పేజీలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం - 03 - ఫిబ్రవరి- 2025


## రాష్ట్రంలో ఉప ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి..



- ఉప ఎన్నికల కోసం బీఆర్ఎస్ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని
- ఈనెల 10న సుప్రీంకోర్టులో కేసు విచారణ జరుగుతుందని కేటీఆర్
- తెలంగాణలో ప్రస్తుతం రాజకీయ భవిష్యత్తుపై అనేక ప్రశ్నలను రేపుతోంది.

తెలంగాణ లో మరికొన్ని రోజుల్లో ఉప ఎన్నికలు జరిగే అవకాశం ఉందని బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి, మాజీ మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. మిగతా..2లో

## తెలంగాణలో కులగణన చేసి సక్సెస్ అయ్యాం: రాహుల్ గాంధీ

- రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం
- లోక్ సభలో చర్చ సందర్భంగా రాహుల్ గాంధీ ప్రసంగం
- దేశంలో కులగణన ఎందుకు చేయడంలేదన్న రాహుల్
- తెలంగాణలో 90 శాతం మంది వెనుకబడినవాళ్లేనని వెల్లడి


వివరాలు 2లో..

రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై లోక్ సభలో చర్చ సందర్భంగా విపక్ష నేత రాహుల్ గాంధీ ప్రసంగించారు. దేశంలో కులగణన ఎందుకు చేయడంలేదని ఎన్డీయే ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. తెలంగాణలో కులగణన చేసి సక్సెస్ అయ్యామని అన్నారు. తెలంగాణలో 90 శాతం మంది వెనుకబడినవాళ్లేనని తెలిపారు. ఇక, రాష్ట్రపతి ప్రసంగంలోని అంశాలు ప్రతి సంవత్సరం ఒకేలా ఉంటున్నాయని విమర్శించారు. మేకిన్ ఇండియా పథకం ఉద్దేశం మంచిదేనని, కానీ ఇప్పటిదాకా ఆ పథకంతో ఒరిగిందేమీలేదని వ్యాఖ్యానించారు. మేకిన్ ఇండియా ఆచరణలో ప్రధాని నరేంద్ర మోదీ విఫలమయ్యారని రాహుల్ గాంధీ అన్నారు. చాలా సంస్థలు ఉత్పాదనలు పెంచడానికి ప్రయత్నించాయని, కానీ తయారీ అవకాశాలను పూర్తిగా వినియోగించుకోలేకపోయిన విషయం స్పష్టంగా కనిపిస్తోందని తెలిపారు. ప్రస్తుతం మొత్తం ఉత్పత్తులను చైనాకు అప్పగించామని అన్నారు. మిగతా..2లో


## ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత కోరుతూ సుప్రీంకోర్టుకు కేటీఆర్

- తెలంగాణ స్పీకర్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.
- బీఆర్ఎస్ తరపున సీనియర్ న్యాయవాది ఆర్య రామసుందరం వాదనలు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపులపై నిర్ణయం తీసుకోవడానికి మీ దృష్టి



హైదరాబాద్ : తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సుప్రీం కోర్టు ను ఆశ్రయించారు. కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. బీఆర్ఎస్ తరపున సీనియర్ న్యాయవాది ఆర్య రామసుందరం వాదనలు వినిపించారు. ఇదే వ్యవహారంపై గతంలో దాఖలైన పిటిషన్‌కు కేటీఆర్ వేసిన పిటిషన్‌ను ధర్మాసనం జతచేసింది. కేటీఆర్ వేసిన పిటిషన్‌ను.. దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు అనర్హత పిటిషన్‌తో కలిపి విచారిస్తామని సుప్రీం ధర్మాసనం స్పష్టంచేసింది. పాత పిటిషన్‌తో కలిపి కేటీఆర్ పిటిషన్‌పై విచారణ చేస్తామని చెబుతూ తదుపరి విచారణను సుప్రీంకోర్టు ఈ నెల 10కి వాయిదా వేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వేసిన పిటిషన్‌పై రెండు రోజుల క్రితం సుప్రీంలో విచారణ జరుగగా.. సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. మిగతా..2లో

## విభజన అంశాలపై కేంద్రం ఏం తేల్చనుంది



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన అంశాల అమలు, తీరుతెన్నులపై కేంద్ర హోంశాఖలో సోమవారం కీలక సమావేశం జరిగింది. కేంద్ర హోం శాఖ కార్యదర్శి నేతృత్వంలో ఈ భేటీ జరుగుతోంది. రెండు తెలుగు రాష్ట్రాల రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, ఇతర అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఇరు రాష్ట్రాల మధ్య ఇంకా పరిష్కారం కాని ప్రధాన అంశాల పరిష్కారంపై చర్చ జరుగుతున్నట్లు సమాచారం. విభజన చట్టం 9, 10 షెడ్యూల్‌లో ఉన్న సంస్థలు, కార్పొరేషన్‌ల విభజన, వాటి ఆస్తులు, అప్పుల పంపకాలపై చర్చించనున్నారు. ఏపీ ఫైనాన్స్ కార్పొరేషన్ విభజన, చట్టంలో పేర్కొన్న మరికొన్ని సంస్థల విభజనపై చర్చ జరిగే అవకాశం ఉంది.

## 1995లో హైదరాబాద్ పాడుబడ్డట్టు ఉండేది.. తెలంగాణను మళ్లీ అవమానించిన చంద్రబాబు



- 1995లో హైదరాబాద్ పాడుబడినట్లు ఉండేదని వ్యాఖ్యానించారు.
- ఇక్కడి ప్రజలు సరైన గాలి పీల్చాలంటే.. మోదీ ఆక్సిజన్ ఇవ్వాలని

హైదరాబాద్ : తెలంగాణపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు మరోసారి అవమానించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న చంద్రబాబు.. హైదరాబాద్ స్థాయిని దిగజార్చేలా మాట్లాడారు.

## అమెరికా మాజీ అధ్యక్షుడికి గ్రామీ అవార్డు




ఢిల్లీ: సంగీత రంగంలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావించే గ్రామీ అవార్డుల ప్రదానోత్సవం అట్టహాసంగా జరుగుతోంది. లాస్ ఏంజెల్స్ వేదికగా జరుగుతున్న ఈ వేడుకకు ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న గాయనీ గాయకులు, మ్యూజిక్ డైరెక్టర్లు హాజరై సందడి చేస్తున్నారు. రెడ్ కార్పెట్‌పై నడుస్తూ ఫొటోలకు ఫోజులిస్తూ ఆకట్టుకుంటున్నారు. ఇక ఈ వేడుకల్లో అమెరికా

## కూటమి ప్రభుత్వం రైతులకు నిజమైన భరోసా ఇచ్చింది: మంత్రి నాదెండ్ల



- 31,52,753 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరిపామన్న నాదెండ్ల
- రైతులకు రూ.7,222.35 కోట్లు చెల్లించామని వెల్లడి
- 5,00,352 మంది రైతులకు లబ్ధి చేకూరిందని వివరణ మిగతా..2లో

## మరోసారి మానవత్వం చాటుకున్న సోనూసూద్.. సీఎం చంద్రబాబును కలిసి..




వివరాలు 2లో..



విజయవాడ: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని ప్రముఖ నటుడు సోనూసూద్ మర్యాదపూర్వకంగా కలిశారు. తన ట్రస్టు తరపున ఏపీకి నాలుగు అత్యాధునిక అంబులెన్స్‌లను సోనూసూద్ అందించారు. ఈ సందర్భంగా ఆయన అందించిన అంబులెన్స్‌లను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. అనంతరం వాహనాలు అందించినందుకు చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు.

- ఏపీకి నాలుగు అత్యాధునిక అంబులెన్స్‌లను సోనూసూద్ అందించారు.
- సీఎం చంద్రబాబుతో భేటీ అనంతరం సోనూసూద్ మీడియాలో
- "ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ ఫెసిలిటీ అభివృద్ధి చేయడంలో మా వంతు కృషి చేస్తున్నా.
- సీఎం చంద్రబాబు నన్ను ఏపీకి బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండమంటే నేను రెడీ.

## కుంభమేళా తొక్కిసలాటపై పిల్... విచారణకు నిరాకరించిన సుప్రీంకోర్టు



- గత నెల 13 నుంచి యూపీలోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళా
- గత నెల 29న మౌని అమావాస్య సందర్భంగా తొక్కిసలాట ఘటన
- తొక్కిసలాటలో 30 మంది మృతి
- ఈ దుర్ఘటనపై యోగి ప్రభుత్వం బాధ్యత వహించాలంటూ సుప్రీంకోర్టులో పిల్
- అలహాబాద్ హైకోర్టుకు వెళ్లాలని పిటిషర్ కు సుప్రీం సూచన

గత నెల 13 నుంచి యూపీలోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళా జరుగుతున్న విషయం తెలిసిందే. 45 రోజుల పాటు జరిగే ఈ కుంభమేళా ఈ నెల 26 వరకు కొనసాగనుంది. అయితే, గత నెల 29న (బుధవారం) తొక్కిసలాట ఘటన చోటుచేసుకున్న విషయం తెలిసిందే. మిగతా..2లో

## సికింద్రాబాద్‌లో కవచ్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేస్తాం: రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్



- తెలంగాణ నుంచి మరిన్ని వందే భారత్ రైళ్లు నడుపుతామన్న కేంద్రమంత్రి
- కాజీపేట రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నామన్న కేంద్రమంత్రి
- 2026 లోపు దేశమంతా కవచ్ టెక్నాలజీని అందుబాటులోకి తెస్తామన్న అశ్వినీ వైష్ణవ్

సికింద్రాబాద్‌లో కవచ్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేస్తామని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు.

## ఏపీ వెయిట్ లిఫ్టర్ సత్యజ్యోతికి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ అభినందనలు

- ఉత్తరాఖండ్ లో 38వ జాతీయ క్రీడలు
- వెయిట్ లిఫ్టింగ్ లో ఏపీ క్రీడాకారుల హవా
- 87 ప్లస్ కిలోల కేటగిరీలో సత్యజ్యోతికి కాంస్యం



ఉత్తరాఖండ్ లో జరుగుతున్న 38వ జాతీయ క్రీడల్లో ఏపీ వెయిట్ లిఫ్టర్ల హవా కొనసాగుతోంది. ఇప్పటికే పురుషుల విభాగం 67 కిలోల కేటగిరీలో నీలం రాజు, మహిళల 71 కిలోల విభాగంలో పల్లవి స్వర్ణ పతకాలు సాధించారు. తాజాగా, 87 ప్లస్ కిలోల కేటగిరీలో రాష్ట్రానికే చెందిన టి.సత్యజ్యోతి కాంస్యం సాధించింది. దీనిపై సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "విజయనగరంకు చెందిన సత్యజ్యోతికి కంగ్రాచ్యులేషన్స్. ఉత్తరాఖండ్ లో జరుగుతున్న జాతీయ క్రీడల్లో సత్యజ్యోతి వెయిట్ లిఫ్టింగ్ క్రీడలో 87 ప్లస్ కిలోల కేటగిరీలో కాంస్యం సాధించింది. నీకు మరింత శక్తి కలగాలని కోరుకుంటున్నాను అమ్మా! ముమ్ముందు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాను" అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.

### నీవంటి మహిళ మాకందరికీ ప్రేరణ: నారా లోకేశ్

విజయనగరంకు చెందిన టి.సత్యజ్యోతి జాతీయ క్రీడల వెయిట్ లిఫ్టింగ్ క్రీడాంశంలో కాంస్యం సాధించినందుకు అభినందిస్తున్నాను అంటూ మంత్రి లోకేశ్ కూడా ట్వీట్ చేశారు. "నీ కఠోర శ్రమ, అంకితభావం, స్ఫూర్తి మాకందరికీ ప్రేరణ. నీవంటి మహిళ అడ్డంకులను అధిగమించి వెయిట్ లిఫ్టింగ్ క్రీడలో ఎదగడం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకం. ఎప్పుడూ విజయాలు సాధిస్తూ మరింత ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షిస్తున్నాను" అంటూ మంత్రి లోకేశ్ తన ట్వీట్ లో పేర్కొన్నారు.

## మంత్రి నారా లోకేశ్ ను కలిసిన ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాలు


వివరాలు 2లో..

అమరావతి : రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కళాశాలల్లో నాణ్యత పెంచడంపై యాజమాన్యాలు దృష్టి సారించాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ఉండవల్లి నివాసంలో ఇంజనీరింగ్ కళాశాలల మేనేజ్ మెంట్ అసోసియేషన్ ప్రతినిధులు నేడు మంత్రి లోకేశ్ ను కలిశారు. ఈ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తెచ్చారు. మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా విద్యావ్యవస్థ నిర్వీర్యమైందని, ప్రాథమికస్థాయి నుంచే పరివర్తన తేవాలన్నది తమ లక్ష్యమని అన్నారు. ఇంటర్మీడియట్ విద్యలో గత 10 సంవత్సరాలుగా సంస్కరణలు లేవని, తాను హెచ్ ఆర్ డి మంత్రి అయ్యాక సంస్కరణలకు శ్రీకారం చుట్టామని తెలిపారు. విద్యావ్యవస్థలో నైతిక విలువలతో కూడిన సంస్కరణలు తీసుకురావాలన్నది తమ ఉద్దేశంగా పేర్కొన్నారు. సంస్కరణలు అమలుచేసే క్రమంలో ఏవైనా తప్పులు దొర్లితే సరిదిద్దుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని

- క్యాలెండర్ ప్రకారం రీయింబర్స్ మెంట్ సొమ్ము విడుదలకు వినతి
- గత పాలకుల కారణంగా విద్యావ్యవస్థ నిర్వీర్యమైందన్న లోకేశ్
- ఉండవల్లి నివాసంలో ఇంజనీరింగ్ కళాశాలల మేనేజ్ మెంట్ అసోసియేషన్ ప్రతినిధులు నేడు మంత్రి లోకేశ్ ను కలిశారు
- విద్యావ్యవస్థలో నైతిక విలువలతో కూడిన సంస్కరణలు తీసుకురావాలన్నది తమ ఉద్దేశం

## విభజన అంశాలపై కేంద్రం ఏం తేల్చనుంది

### ఆంధ్రప్రదేశ్‌కి సంబంధించిన ప్రత్యేక అంశాలు.

మొదటి పేజి తరువాయి

గ్రేహౌండ్స్ కేంద్రం ఏర్పాటు కొత్త రాజధాని నిర్మాణానికి ఆర్థిక సహకారం, వెనుకబడిన జిల్లాలకు అభివృద్ధి గ్రాంటు, కేంద్ర సాయం తర్వాత కూడా ఉన్న రెవెన్యూ లోటు భర్తీ, పోలవరం ప్రాజక్టు నిర్మాణం 13 షెడ్యూల్‌లో పేర్కొన్న సంస్థలు, మౌలిక వసతులు ప్రాజక్టుల గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు దుగరాజపట్నం పోర్టు నిర్మాణం కడప జిల్లాల్లో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు పెట్రోలియం రిఫైనరీ, పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటు కొత్త రాజధాని నుంచి హైదరాబాద్ సహా ప్రధాన నగరాలకు రోడ్ల అనుసంధానం, ర్యాపిడ్ రైలు కనెక్టివిటీ ఢిల్లీ-ముంబై పారిశ్రామిక కారిడార్ తరహాలోనే విశాఖ-చెన్నై కారిడార్ ఏర్పాటు. విశాఖ, విజయవాడ, తిరుపతి విమానాశ్రయాలను అంతర్జాతీయ విమానాశ్రయాలుగా విస్తరణ, కొత్త రైల్వే జోన్ ఏర్పాటు విశాఖపట్నం, విజయవాడ-గుంటూరు-తెనాలి మెట్రో రైలు నిర్మాణం తెలంగాణకు సంబంధించిన ప్రత్యేక అంశాలు వెనుకబడిన జిల్లాల అభివృద్ధి గ్రాంటు, 13 షెడ్యూల్‌లో పేర్కొన్న సంస్థలు, మౌలిక వసతులు ప్రాజక్టులు హార్టికల్చర్, గిరిజన విశ్వవిద్యాలయాల ఏర్పాటు ఖమ్మం జిల్లాలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు వెనుకబడిన ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధి అవసరమైన బొగ్గు సరఫరాతో రాష్ట్రంలో 4వేల మెగావాట్ల విద్యుత్ సదుపాయాలు రైల్వే కోచ్ కర్మాగారం ఏర్పాటు

## సికింద్రాబాద్‌లో కవచ్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేస్తాం: రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్

సోమవారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ నుండి మరిన్ని వందే భారత్ రైళ్లను నడుపుతామని తెలిపారు. కాజీపేట రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నామని, కొన్ని పనులకు అనుమతులు రావాల్సి ఉన్నందున ఆలస్యమవుతోందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమైన స్టేషన్ల పరిధిలో రక్షణ వ్యవస్థ కవచ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. తెలంగాణలో 1,026 కిలోమీటర్ల మేరకు కవచ్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. 2026 నాటికి దేశమంతటా కవచ్ టెక్నాలజీ అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన స్పష్టం చేశారు. ఇందులో భాగంగా సికింద్రాబాద్‌లో కవచ్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ నుంచి ఐదు వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయని ఆయన అన్నారు. రాష్ట్రంలో అన్ని రైల్వే లైన్ల విద్యుదీకరణ పనులు పూర్తయ్యాయని ఆయన తెలియజేశారు. పేదల కోసం తాము నమో భారత్ రైళ్లను నడుపుతున్నామని, త్వరలో దేశమంతటా దాదాపు వంద నమో భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన వెల్లడించారు.

## 1995లో హైదరాబాద్ పాడుబడ్డట్టు ఉండేది.. తెలంగాణను మళ్లీ అవమానించిన చంద్రబాబు

1995లో హైదరాబాద్ పాడుబడినట్లు ఉండేదని వ్యాఖ్యానించారు. ఢిల్లీలో తెలుగు ప్రజలు అధికంగా ఉండే షాద్ర ఏరియాలో బీజేపీ తరపున ఆదివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఏపీ సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఢిల్లీకి వస్తే చాలా బాధేస్తోందని అన్నారు. ఎప్పుడో 1995లో పాడుబడిపోయిన హైదరాబాద్ మాదిరి ఢిల్లీ తయారైందని వ్యాఖ్యానించారు. ఢిల్లీ ఇలా అవ్వడానికి కారణం ఎవరు? గత పదేళ్లు ఎవరు పరిపాలించారని ప్రశ్నించారు. అదే ఈ పదేళ్లు డబుల్ ఇంజిన్ సర్కార్ అధికారంలోకి వచ్చి ఉంటే వాషింగ్టన్ డీసీ, న్యూయార్క్‌ను తలదన్నేలా తయారయ్యేదని చెప్పుకొచ్చారు. దేశ రాజధాని ఢిల్లీ సమస్యల వలయంలో చిక్కుకుందని చంద్రబాబు నాయుడు అన్నారు. ఇక్కడి ప్రజలు సరైన గాలి పీల్చాలంటే.. మోదీ ఆక్సిజన్ ఇవ్వాలని వ్యాఖ్యానించారు. అందుకే ఢిల్లీలో ఉండే తెలుగువాళ్లు ఇంటింటికీ వెళ్లి బీజేపీ గెలుపు దేశ ప్రగతికి మలుపు అని చెప్పాలని తెలిపారు. చంద్రబాబు చేసిన ఈ వ్యాఖ్యలపై తెలంగాణ ప్రజలు సోషల్‌మీడియాలో భగ్గుమంటున్నారు. చంద్రబాబు అంత చెత్త పొలిటీషియన్ దేశంలోనే ఎక్కడా లేదని మండిపడుతున్నారు. బాబు రాజకీయాల్లోకి రాకపోయుంటే ఏపీ, తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందేదని కామెంట్లు పెడుతున్నారు.

## అమెరికా మాజీ అధ్యక్షుడికి గ్రామీ అవార్డు

మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ కు గ్రామీ పురస్కారం వరించింది. నోబెల్ శాంతి బహుమతి గ్రహీత అయిన జిమ్మీ కార్టర్ (100) గతేడాది డిసెంబర్ 30న కన్నుమూసిన విషయం తెలిసిందే. మరణానంతరం ఆయనకు ఈ పురస్కారం వరించింది. ఆయన రచించిన 'ది లాస్ట్ సండేస్ ఇన్ ప్లేన్స్'కు బెస్ట్ ఆడియోబుక్ నెరేషన్ విభాగంలో అవార్డు లభించింది. ఈ అవార్డును ఆయన మనవడు జేసన్ కార్టర్ అందుకున్నారు. జిమ్మీ కార్టర్ అమెరికాకు 39వ అధ్యక్షుడిగా పని చేశారు. తన పదవీకాలంలో ప్రపంచ శాంతి కోసం ఆయన కృషి చేశారు. 1979లో ఈజిప్ట్, ఇజ్రాయెల్ మధ్య చారిత్రక శాంతి ఒప్పందానికి మధ్యవర్తిత్వం వహించారు. చైనాతో దౌత్యపరమైన సంబంధాలను ఏర్పాటు చేసుకోవడంతో పాటు అమెరికా విదేశాంగ విధానంలో మానవ హక్కులకు ప్రాధాన్యం కల్పించారు. 1980 ఎన్నికల్లో ఆయన ఓడిన తర్వాత పూర్తిస్థాయిలో ప్రపంచ శాంతికి కృషి చేశారు. దీంతో 2002లో ఆయనకు నోబెల్ శాంతి బహుమతి లభించింది.

## ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత కోరుతూ సుప్రీంకోర్టుకు కేటీఆర్

తెలంగాణ స్పీకర్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవడంలో తెలంగాణ స్పీకర్ ఆలస్యం చేయడాన్ని తప్పుపట్టింది. ఇంకా ఎంత సమయం కావాలంటూ గత విచారణలో గట్టిగా ప్రశ్నించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపులపై నిర్ణయం తీసుకోవడానికి మీ దృష్టిలో తగిన సమయం అంటే ఎంత.. మహారాష్ట్ర తరహాలో శాసనసభ గడువు ముగిసేదాకనా అని క్వశ్చన్ చేసింది. స్పీకర్‌కు ఎంత సమయం కావాలో మీరే కనుక్కొని చెప్పాలంటూ న్యాయవాది ముకుల్ రోహత్గీని ఆదేశించింది. ఆపై తదుపరి విచారణను వాయిదా వేసింది. పార్టీ ఫిరాయించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్, తెల్లం వెంకటరావుపై అనర్హత వేటు వేయాలని.. పాడి కౌశిక్ రెడ్డి, వివేకానంద పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే.

## కూటమి ప్రభుత్వం రైతులకు నిజమైన భరోసా ఇచ్చింది: మంత్రి నాదెండ్ల

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక కూటమి ప్రభుత్వం రైతులకు నిజమైన భరోసా ఇచ్చిందని ఆహారం, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. 202425 ఖరీఫ్ సీజన్లో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ద్వారా చేపట్టిన 31,52,753 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకుగాను రూ.7,222.35 కోట్లు చెల్లించామని వెల్లడించారు. తద్వారా 5,00,352 మంది రైతులకు లబ్ధి చేకూరిందని తెలిపారు. "ఇదీ... మా ప్రభుత్వం సాధించిన ఘనత అని సంతోషంగా చెబుతున్నాం. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రైతుల క్షేమం కోసం నిరంతరం ఆలోచిస్తుంటారని చెప్పడానికి ఇదొక ఉదాహరణ" అని నాదెండ్ల ట్వీట్ చేశారు. ఈ మేరకు ధాన్యం కొనుగోళ్ల గ్రాఫ్‌ను కూడా పంచుకున్నారు.

## మరోసారి మానవత్వం చాటుకున్న సోనూసూద్.. సీఎం చంద్రబాబును కలిసి..

ఆయన చేసిన సేవలను ప్రత్యేకంగా కొనియాడారు. సీఎం చంద్రబాబుతో భేటీ అనంతరం సోనూసూద్ మీడియాలో మాట్లాడారు. ఈ సందర్భంగా సోనూసూద్ మాట్లాడుతూ.. "ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ ఫెసిలిటీ అభివృద్ధి చేయడంలో మా వంతు కృషి చేస్తున్నా. చాలా మంది అంబులెన్స్‌లు కావాలని అడిగారు. అందుకే ఎమర్జెన్సీ లైఫ్ సేవింగ్ కోసం వాటిని అందిస్తున్నా. ఏపీ ప్రజలు నా హృదయానికి చాలా దగ్గరగా ఉంటారు. సీఎం చంద్రబాబు సారథ్యంలో యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు ఏపీ ప్రభుత్వం కృషి చేస్తోంది. ఏపీ నా రెండో ఇల్లు లాంటింది. ఇక్కడి ప్రజలు నన్ను ఉన్నతస్థాయిలో నిలబెట్టారు. నా భార్య ఏపీకి చెందిన మహిళే. ఎవ్వరికీ ఏ అవసరం వచ్చినా ఒక్క ఫోన్ కాల్ దూరంలో ఉంటా. ప్రతి ఒక్కరూ గొప్పవారు అయ్యాక సమాజానికి సేవ చేయాలి. నటులు సైతం సినిమాల్లో నేమ్, ఫేమ్ సంపాదించాక తిరిగి సొసైటీకి ఎంతో కొంత ఇవ్వాలి. కొవిడ్ సమయం నుంచీ నేను చంద్రబాబుతో టచ్‌లో ఉన్నా. మొదటిసారిగా ఏపీకే అంబులెన్స్‌లు ఇచ్చా. నా ఫౌండేషన్ ప్రతి సామాన్యుడి కోసం పని చేస్తోంది. నేనూ సామాన్యుడిగానే ఉండాలని అనుకుంటా. ప్రజలకు సేవ చేయడానికే రాజకీయ నాయకులు ఉన్నారు. సీఎంకు ఇప్పుడే నాలుగు అత్యాధునిక అంబులెన్స్‌లు ఇచ్చా. అందులో టాప్ ఫెసిలిటీలు ఉన్నాయి. మేము ఇచ్చే వాహనాలను నడపేందుకు డ్రైవర్లు కావాలి, మెయిన్‌టనెన్స్ చేయాలి. ఆ సపోర్ట్ ఏపీ ప్రభుత్వం నుంచి వస్తోంది. రాష్ట్రంలో వాటి అవసరం ఎవ్వరికి ఉన్నా వాడుకోవచ్చు. సీఎం చాలా బాగా రిసీవ్ చేసుకున్నారు. ఇది చాలా మందిని ఇన్‌స్పైర్ చేస్తోందని చెప్పారు. సీఎం చంద్రబాబు నన్ను ఏపీకి బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండమంటే నేను రెడీ. తెలుగులో సినిమాలు చేయలేకపోవడానికి ఫతే సినిమా నిర్మాణంలో బిజీగా ఉండడమే కారణం. ఈ సినిమాకు సిరీస్ కూడా ప్లాన్ చేస్తున్నానని" చెప్పారు.

## కుంభమేళా తొక్కిసలాటపై పిల్... విచారణకు నిరాకరించిన సుప్రీంకోర్టు

మౌని అమావాస్య సందర్భంగా లక్షలాది మంది భక్తులు ఒకేసారి తరలిరావడంతో సంగం ఘాట్ వద్ద చోటుచేసుకున్న తొక్కిసలాటలో 30 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఈ దుర్ఘటనకు యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం బాధ్యత వహించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు అయింది. విశాల్ తివారీ అనే న్యాయవాది ఈ వ్యాజ్యాన్ని వేశారు. కాగా, దేశ అత్యున్నత న్యాయస్థానం ఈ పిల్ ను స్వీకరించడానికి నిరాకరించింది. ఇది ఒక దురదృష్టకర సంఘటనగా సుప్రీంకోర్టు పేర్కొంది. అలాగే పిల్ వేసిన న్యాయవాదికి కూడా సూచనలు చేసింది. అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించాలని స్పష్టం చేసింది. అటు ఈ తొక్కిసలాట ఘటనపై స్పందించిన యూపీ ప్రభుత్వం... మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున పరిహారం ఇస్తామని

## మంత్రి నారా లోకేశ్ ను కలిసిన ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాలు

మొదటి పేజి తరువాయి



తెలిపారు. తమ ప్రభుత్వంలో ఏకపక్ష నిర్ణయాలు ఉండవని, చర్చలు, సంప్రదింపుల ద్వారానే ఏదైనా విధానపరమైన నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఈ ఏడాది ఆర్టీఎఫ్ స్కాలర్ షిప్ లకు సంబంధించి తొలి విడతలో రూ.788 కోట్లకు గాను, ఇప్పటికే 571.96 కోట్లు విడుదల చేశామని, రెండు, మూడు రోజుల్లో మిగిలిన 216.04 కోట్లు కూడా విడుదల చేస్తామని తెలిపారు. కాలేజీలు ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్, ఆర్ అండ్ డీ, ఇన్నోవేషన్స్ పై దృష్టి సారించాలన్నారు. రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కళాశాలల్లో ప్లేస్ మెంట్స్ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ ద్వారా ప్రభుత్వానికి తెలియజేయాలని కోరారు. విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకురావాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత ఒక రోజు వర్క్ షాప్ నిర్వహించి ఇంజనీరింగ్ విద్య నాణ్యత పెంచేందుకు అందరి అభిప్రాయాలు తీసుకుంటామని లోకేశ్ అన్నారు. ఇంజనీరింగ్ కళాశాలల ప్రతినిధులు మాట్లాడుతూ... ఇంజనీరింగ్ విద్యార్థులకు సంబంధించి ఫీజు రీఎంబర్స్ మెంట్ సొమ్మును ఎప్పటికప్పుడు క్యాలండర్ ప్రకారం విడుదల చేయాలని కోరారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఫీజులు గిట్టుబాటుగా లేవని, వాటిని సవరించాలని కోరారు. ఈ విషయంలో ముందస్తుగా కసరత్తు ప్రారంభించాలన్నారు. ఎంసెట్ షెడ్యూలును నిర్ణీత సమయం ప్రకారం విడుదల చేయాలని, ఎంసెట్ లో 3 కౌన్సిలింగ్స్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఇంజనీరింగ్ కళాశాలల్లో చదివిన విద్యార్థుల ప్లేస్ మెంట్స్ విషయంలో ప్రభుత్వం చొరవచూపాలని, ఇందుకోసం స్టేట్ లెవల్ జాబ్ మేళా తో సహా యూనివర్సిటీల్లో ఆయా కంపెనీలను రప్పించి జాబ్ మేళాలు నిర్వహించాలన్నారు. అటెండెన్స్ విషయంలో వెయిటేజి విధానాన్ని అమలుచేస్తే సత్ఫలితాలు ఉంటాయని సూచించారు. తద్వారా విద్యార్థుల్లో మోటివేషన్ వచ్చి హాజరుశాతం పెరిగే అవకాశం ఉందని అన్నారు. రాష్ట్రంలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ టీచర్స్ ట్రైనింగ్ అండ్ రిసర్చ్ (ఎన్ఐటీటీపీఆర్) ను పునరుద్ధరించాలని, వీలైతే 3చోట్ల ఈ కేంద్రాలను ఏర్పాటుచేసి అధ్యాపకులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నేషనల్ క్రెడిట్ అండ్ క్వాలిటీ ఫ్రేమ్ వర్క్ (ఎన్ సీక్యూఎఫ్) కు లోబడి మైక్రో సర్టిఫికేషన్ ను అమలుచేయాలని సూచించారు.

## వాల్తేర్ డివిజన్‌లో అధికంగా రైళ్లు కేటాయింపు

విశాఖపట్నం, ఫిబ్రవరి 03: వాల్తేర్ డివిజన్‌లో అధికంగా రైళ్ల కేటాయింపునకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని డీఆర్ఎమ్‌వో మనోజ్ కుమార్ సాహూ స్పష్టం చేశారు. సోమవారం విశాఖపట్నంలోని డివిజన్ కార్యాలయంలో రైల్వే అధికారులు బడ్జెట్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయింపులపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడ్జెట్‌లో ఏపీలో రైల్వే కోసం రూ. 9147 కోట్లు కేటాయించారని వివరించారు. అలాగే రాష్ట్రానికి 200 వందే భరత్, 100 నవ భారత్ రైళ్లను దశలు వారిగా కేటాయింపునకు కేంద్రం అంగీకారం తెలిపిందన్నారు. అమృత భారత్ స్టేషన్‌ల అభివృద్ధికి రూ. 800 కోట్లు కేటాయించిందని చెప్పారు. దువ్వాడ, సింహాచలం, కొత్తవలస, నౌపద, అరుకు, చీపురుపల్లి, విజయనగరం, బొబ్బిలి, పార్వతీపురం, జైపూర్ తదితర స్టేషన్లు అమృత్ భారత్ స్టేషన్ల.. విశాఖ జోన్‌లో ఉండటం సంతోషంగా ఉందన్నారు. అమృత్ భారత్ రైల్‌లో ప్రయాణం తక్కువ ధరలో ఇచ్చేందుకు రూపకల్పన చేసినట్లు తెలిపారు. 1000 కిలో మీటర్ల రైలు ప్రయాణానికి రూ. 450గా టికెట్ ధరను నిర్ణయించినట్లు తెలిపారు. ప్రస్తుతం విశాఖపట్నం నుంచి నాలుగు వందే భరత్ ట్రైయిన్లు నడుపుతున్నామని పేర్కొన్నారు. 300 కిలోమీటర్లు ఆధునీకరణతో రైల్వే ట్రాక్ నూతనంగా నిర్మిస్తున్నామన్నారు. కేంద్రం ప్రకటించిన బడ్జెట్‌తో వాల్తేర్ రైల్వే డివిజన్ అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రూ.500 కోట్లతో విశాఖపట్నం స్టేషన్ ఆధునీకరణకు కేటాయించారని వివరించారు. మరోవైపు తెలుగు రాష్ట్రాల్లో రైల్వేల కోసం బడ్జెట్‌లో కేటాయింపులపై ఆ శాఖ కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ సోమవారం న్యూఢిల్లీలో వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే అభివృద్ధి కేటాయించిన నిధులను వివరించారు. ఇది యూపీఏ హయాంలో కంటే 11 రెట్లు అధికమన్నారు. అలాగే రాష్ట్రంలో రూ.84,559 కోట్ల ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయని చెప్పారు.



### మేజిస్ట్రేట్ ముందు తిట్టుకొన్న మోహన్ బాబు, మనోజ్

అందులోభాగంగా 73 రైల్వేస్టేషన్లు అభివృద్ధి చేశామని.. నూటికి నూరు శాతం రైల్వే లైన్లు విద్యుదీకరణ పూర్తయిందని తెలిపారు. అదే విధంగా1,560 కిలోమీటర్ల మేర రైల్వే ట్రాక్ నిర్మించామని వెల్లడించారు. రాష్ట్రంలో రైల్వే అభివృద్ధికి సీఎం చంద్రబాబు నాయుడు సహకరిస్తున్నారని.. ఈ నేపథ్యంలో ఆయనకు ధన్యవాదాలు సైతం తెలిపారు.

### హెల్మెట్‌కి సెల్యూట్.. ప్రాణాలు కాపాడడం అదుర్స్

16 జిల్లాలను కలుపుతూ ఏపీలో 8 వందే భారత్ రైళ్లు సేవలందిస్తున్నాయన్నారు. భవిష్యత్‌లో ఆంధ్రప్రదేశ్‌కు మరిన్ని వందే భారత్ రైళ్లు వస్తాయని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించారు. అలాగే దేశవ్యాప్తంగా 110 కిలోమీటర్ల వేగంతో వెళ్లేందుకు రైల్వే ట్రాక్స్‌ను సిద్ధం చేస్తున్నామన్నారు. కొన్ని రూట్లలో 130 కిలోమీటర్ల వేగంతో.. మరికొన్ని రూట్లలో 160 కిలోమీటర్ల వేగంతో రైళ్లు ప్రయాణించేందుకు ట్రాక్స్ సిద్ధం చేస్తున్నామని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వివరించారు.

## రాష్ట్రంలో ఉప ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి..

మొదటి పేజి తరువాయి

ఈ ఉప ఎన్నికల కోసం బీఆర్ఎస్ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని సూచించారు. అయితే సుప్రీంకోర్టులో ఫిబ్రవరి 10న పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై విచారణ జరగనున్న నేపథ్యంలో కేటీఆర్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి. ఈ క్రమంలో రాజ్యాంగం నిర్దేశించిన చట్టం ప్రకారం కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపుదారులను రక్షించడం అసాధ్యమని కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు.



### ఉప ఎన్నికలతోపాటు

దీంతో తెలంగాణలో ప్రస్తుతం ఎమ్మెల్యేల ఫిరాయింపుల అంశం పెద్ద చర్చకు దారితీస్తుంది. రాజ్యాంగం ప్రకారం, ఫిరాయింపు ఎమ్మెల్యేలు పార్టీ మారడం లేదా శాసనసభ నుంచి అనర్హత పొందడం అనేది కీలక అంశంగా మారింది. అయితే దీనిపై కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తోంది. ఈ అంశంపై ఈనెల 10న సుప్రీంకోర్టులో కేసు విచారణ జరుగుతుందని కేటీఆర్ తెలిపారు. సుప్రీంకోర్టులో వచ్చే ఆదేశాలను బట్టి జవాబుదారీగా ఎటువంటి నిర్ణయం తీసుకోబడినా, పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, తదుపరి ప్రయత్నాల కోసం చొరవ తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ విచారణలో ముఖ్యంగా పార్టీ మారిన పలువురు ఎమ్మెల్యేలు ప్రత్యర్థుల నుంచి ఎదురు దాడి ఎదుర్కొంటున్నారు. ఈ అంశం తెలంగాణలో ప్రస్తుతం రాజకీయ భవిష్యత్తుపై అనేక ప్రశ్నలను రేపుతోంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వచ్చే పరిణామాలు, కొత్త వ్యూహాలను మరింత జాగ్రత్తగా అంచనా వేస్తుందని తెలుస్తోంది. గతంలో కూడా అనేక ఇతర రాజకీయ పార్టీల నేతలు.. ముఖ్యంగా కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల్లో గెల్చిన తర్వాత పలు పార్టీలకు మారిన సంఘటనలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మారిన ప్రతి సారీ కూడా ఈ పార్టీ ఫిరాయింపుల అంశం తెరపైకి వస్తుంది. ఈ క్రమంలో ఈసారి సుప్రీంకోర్టు దీనిపై ఎలాంటి తీర్పు వెలువరిస్తుందో చూడాలి మరి.

## ప్రైవేటు పాఠశాలల గుర్తింపు గడువును పదేళ్లకు పెంచుతామని వెల్లడి

### ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ ప్రతినిధులతో మంత్రి లోకేశ్ సమావేశం

### ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిస్తామని హామీ



ఏపీలోని ప్రైవేటు పాఠశాలలకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తియ్యని కబురు చెప్పారు. రాష్ట్రంలోని ప్రైవేటు పాఠశాలల గుర్తింపు గడువును పదేళ్లకు పెంచుతామని వెల్లడించారు. ఉండవల్లిలోని నివాసంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ ప్రతినిధులు, యాజమాన్యాలతో మంత్రి నారా లోకేశ్ నేడు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పోటీ పడదాం... అందరం కలిసి విద్యావ్యవస్థను బలోపేతం చేద్దాం అని పిలుపునిచ్చారు. "కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలైంది. విద్యాశాఖ మంత్రిగా నాపై పవిత్ర బాధ్యత ఉంది. ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తాం. గత వైసీపీ ప్రభుత్వ అసమర్థత వలన లక్షల మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు తరలివెళ్లారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టాం. కరిక్యులమ్ లో మార్పులు తీసుకురావడంతో పాటు నైతిక విలువలు పెంపొందించేందుకు చర్యలు చేపట్టాం. వైసీపీ హయాంలో విద్యావ్యవస్థ సంక్షోభంలో కూరుకుపోయింది. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాలు పడిపోతే అనేక సమస్యలు ఉత్పన్నం అవుతాయి. పాఠశాల విద్యలో సంస్కరణలపై మేం అందరి అభిప్రాయాలు తీసుకున్న తర్వాతనే ముందుకు వెళుతున్నాం. నేను ఏరికోరి విద్యాశాఖను ఎంచుకున్నా. వైసీపీ పాలనలో గందరగోళంగా మారిన విద్యావ్యవస్థను ఛాలెంజ్ గా తీసుకుని పనిచేస్తున్నాం. మేం చిత్తశుద్ధితో చేయాలనే తపనతో ఉన్నాం. విద్యా రంగంలో ప్రైవేటుకు, ప్రభుత్వానికి బాధ్యత ఉంది. అందరం కలిసి విద్యా వ్యవస్థను బలోపేతం చేద్దాం. యువగళం పాదయాత్ర సమయంలో ఉపాధ్యాయుల సమస్యలు అనేకం నా దృష్టికి వచ్చాయి. పాదయాత్రలో హామీ ఇచ్చిన విధంగా ప్రైవేటు పాఠశాలల గుర్తింపు గడువును పదేళ్లకు పెంచుతాం. ప్రైవేటు స్కూల్స్ నిర్వాహకులతో సమావేశాలు నిర్వహించి వారి అభిప్రాయాలు తెలుసుకుంటాం" అని చెప్పారు.

### ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలి

ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ ప్రతినిధులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రైవేటు పాఠశాలల గుర్తింపు గడువును పదేళ్లకు పెంచాలని కోరారు. క్యాంపస్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకురావడంతో పాటు ఫైర్ సర్టిఫికెట్, స్ట్రక్చరల్ ఎన్వోసీ, శానిటేషన్ సర్టిఫికెట్ మంజూరును సులభతరం చేయాలని సూచించారు. ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్లకు గుర్తింపు ఇవ్వాలని కోరారు. ప్రీ ప్రైమరీ పాఠశాలలకు గుర్తింపు ఇవ్వడంతో పాటు అర్హత లేని ఉపాధ్యాయులకు డీఎల్ఈడీ చేయడానికి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కరోనా సమయంలో రెండేళ్ల పాటు ప్రైవేటు స్కూల్ బస్సులు నిరుపయోగంగా ఉన్నాయని, వాటి కాలపరిమితి రెండేళ్లు పెంచాలని కోరారు. రాష్ట్రంలో తెలుగు మీడియం ప్రైవేటు పాఠశాలలు 150 వరకు ఉన్నాయని, వాటిని ఇంగ్లీషు మీడియంగా కన్వర్షన్ చేయాలని అభ్యర్థించారు. "బడ్జెట్ స్కూల్స్ కు రుణ సదుపాయం కల్పించాలి. ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు కూడా ప్రతిభా పురస్కారాలు అందజేయాలి. ప్రైవేటు స్కూల్స్ ను కేటగిరైజ్ చేసే అంశాలన్ని పరిశీలించాలని సూచించారు. ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు కూడా శిక్షణ తరగతులు నిర్వహించడంతో పాటు ప్రభుత్వ ఉపాధ్యాయులతో కలిసి క్రీడల్లో పాల్గొనేందుకు అనుమతి ఇవ్వాలి. పదో తరగతిలో తిరిగి గ్రేడింగ్ సిస్టమ్ ను తీసుకురావాలి. ఓపెన్ స్కూల్స్ కు కూడా గుర్తింపు గడువును పదేళ్లకు పెంచాలి. ముంపు మండలాల్లో ప్రైవేటు పాఠశాలల నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి. ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి. స్కూల్ బస్సుల విషయంలో పన్నుల భారాన్ని తగ్గించాలి" అని కోరారు. ఆయా అంశాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి నారా లోకేశ్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు పరుచూరి అశోక్ బాబు, కంచర్ల శ్రీకాంత్, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, వేపాడ చిరంజీవితో పాటు వివిధ ప్రైవేటు స్కూల్స్ అసిసోయేషన్ ప్రతినిధులు, పాఠశాలల నిర్వాహకులు పాల్గొన్నారు.

మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL

## సంపాదకీయం

# వస్తువు, శిల్పం, దృక్పథం అవిభాజ్యం!

మానవ జీవితంలో సాహిత్యం నిర్వహించే పాత్రకు అల్లం రాజయ్య కథలు, నవలలు అత్యుత్తమ ఉదాహరణ. సృజనాత్మకమైన ప్రజా ఆచరణ నుంచి ఆయన సాహిత్యం రూపుదాల్చి తిరిగి ప్రజా ఆచరణను ప్రభావితం చేస్తుంది. జీవితంలో రద్దయిపోతున్న దాన్ని, నిర్మాణమవుతున్న దాన్ని ఎత్తి చూపడమే ఆయన సాహిత్య శిల్పం. తన రచనలతో తెలుగు సాహిత్యంలో వర్గ సంఘర్షణను బహుముఖాలుగా ఆయన ప్రవేశ పెట్టారు. చరిత్రతో ప్రజలు చేసే సంభాషణే సాహిత్య శిల్పమని ఆయన కథలు, నవలలు నిరూపిస్తాయి. ఇది 'నవలా శిల్పం' శీర్షికన ఆయనతో జరిపిన సంభాషణ. పాత వ్యవస్థను అధిగమిస్తూ కొత్తను సృజనాత్మకంగా నిర్మించడమే మీ నవలా ఇతివృత్తం కదా. దానికి తగినట్లు మీరు ప్రత్యేకంగా శిల్పాన్ని ఎన్నుకుంటారా? ఏ వ్యవస్థ అయినా దాని ఉత్పత్తి సంబంధాల వల్ల ఉనికిలో ఉంటుంది. అది ఏ రంగంలోనైనా మౌలిక మార్పులు రాకుండా నిరోధిస్తూ ఉంటుంది. వర్గపోరాటం దాన్ని ఎదుర్కొంటుంది. కొత్త వ్యవస్థను నిర్మిస్తుంది. ఈ లక్ష్యంతో కరడుగట్టిన భూ స్వామ్య సమాజంలో మార్పులు తీసుకురావడానికి 1967లో నక్సల్బరీ పోరాటం ఆరంభమైంది. 1977%-%78 నాటికి ఆదిలాబాద్, కరీంనగర్ రైతాంగ పోరాటాలు రూపుదిద్దుకున్నాయి. వీటి వల్ల పాత ఉత్పత్తి సంబంధాల్లో కదలిక మొదలైంది. ఇక్కడి నుంచి కొత్త సాహిత్య వస్తువు వచ్చింది. సామాజిక సంఘర్షణ లోంచి వచ్చిన ఈ కొత్త కథా, నవలా వస్తువుకు తగిన శిల్పం అవసరమైంది. ప్రజలు అత్యంత సృజనాత్మకంగా వర్గపోరాటంలో పాల్గొంటున్నారు. నేను ఉన్న స్థల కాలాల్లో నా తరం ప్రజలందరిలాగే నేనూ అందులో భాగమయ్యాను. ఆ పోరాటాల్లో పాలుపంచుకుంటున్న ప్రజలందరికీ కొత్త సాహిత్యం అవసరమైంది. దాని కోసం భాషలో, వ్యక్తీకరణలో, కథన పద్ధతిలో వర్గ పోరాటం అందించిన సృజనాత్మకతను నా నవలా శిల్పంలోకి తీసుకొచ్చాను. చలనంలో ఉన్న, దృగ్గోచరం కాని సామాజిక వాస్తవికతను అర్థం చేసుకోడానికి తగిన శిల్పం అది. సోషలిస్టు వాస్తవికతా వాద సాహిత్యానికి అవసరమైన నవలా శిల్పాన్ని విప్లవోద్యమంలోంచి స్వీకరించాను. సృజనాత్మక వర్గపోరాటంలో భాగమైన ప్రజల భావోద్వేగాలను, ఆచరణను రాయడానికి పాత సంప్రదాయక నవలా శిల్పం సరిపోదు. ఉదాహరణకి%-% రైతుకూలీల సృజనాత్మక నిర్మాణ వ్యక్త రూపం, శిల్పం రైతుకూలీ సంఘం. దాని భాష, అవగాహన మౌఖికంగా నిరంతరం మారుతూ కొత్తగా అభివృద్ధి చెందుతున్నది. నా నవలల ఇతివృత్తమేగాక, శిల్పం కూడా ఆ కొత్తకు సంబంధించింది. 'సృజన' సాహితీ మిత్రుల వల్ల నా మొదటి నవల 'కొలిమంటుకున్నది' గూగీ చెప్పిన 'ఔరేచర్' పద్ధతిలో తయారైంది. వస్తువుకు స్థలకాలాలు ఉన్నట్లే శిల్పానికీ ఉంటాయా? తప్పక ఉంటాయి. పాత ధ్వంసమైపోయి కొత్త సమాజం నిర్మాణమవుతున్నప్పుడు వస్తువులో ఇది కనిపించినంతగా శిల్పంలో వెంటనే కనిపించదు. సమాజం పరిమాణాత్మక దశ నుంచి గుణాత్మకంగా మారేటప్పుడు శిల్పంలో కూడా మార్పులు వస్తాయి. ఆ రకంగా శిల్పం స్థలకాలబద్ధంగా ఉంటుంది. వర్గపోరాటం మందకొడిగా ఉన్న సమాజాల్లో నవలా శిల్పంలో పెద్దగా మార్పు కనిపించదు. యూరప్ నుంచి వస్తున్న నవలల్లో ఇది చూడవచ్చు. గత యాభైఏళ్ల విప్లవోద్యమ పోరాట రూపాలకు తగినట్లు మీ నవలా శిల్పాన్ని ఎట్లా మార్చుకుంటూ వస్తున్నారు? మధ్యయుగాలనాటి కాన్‌సంట్రేషన్ క్యాంపుల్లా ఉండిన భూ స్వామ్య కుల వర్గ గ్రామ పునాదిని విప్లవోద్యమం కూలగొడుతున్న కాలంలో అదే మా కాలంలో గొప్ప సృజనాత్మక శిల్పం. ఒక పెనుమార్పుగా అది పాట, కవిత్వం, బ్యాలె, కథ, నవల, ప్రసంగం అన్నిటిలోకి వచ్చింది. అప్పుడు నేను నవలా రచన మొదలుపెట్టాను కాబట్టి అది 'కొలిమంటుకున్నది' నవలా శిల్పాన్ని నిర్ణయించింది. ఆ తర్వాత వర్గపోరాటం ఉధృతమై సామాజిక ఆర్థిక సాంస్కృతిక సంబంధాలు కొత్తగా నిర్మాణమయ్యే క్రమంలో దొరలు సాంఘిక బహిష్కారం అయ్యారు. ఉత్పత్తిదాయకమైన ప్రజలు గ్రామంలో కేంద్ర స్థానానికి వచ్చారు. కల్లోలిత ప్రాంత చట్టం వచ్చి గ్రామాల్లో రాజ్య నిర్బంధం పెరిగింది. తీవ్రమైన భావజాల సాంస్కృతిక సంఘర్షణ గ్రామాల స్వరూప స్వభావాన్ని మార్చేశాయి. అన్ని వైపుల నుంచి దాడులను అనేక పోరాట రూపాలతో ప్రజలు ఎదుర్కొని కొత్త సంబంధాలను కాపాడుకున్నారు. ప్రజలు గడించిన ఈ క్షేత్ర అనుభవం 1982లో రాసిన 'ఊరు' నవలలోని శిల్పాన్ని మార్చింది. అట్లాగే 1979 నుంచి విప్లవోద్యమం గెరిల్లా స్థావరాల నిర్మాణాన్ని చేపట్టింది. రైతాంగ ఉద్యమంలో తర్ఫీదైన మహిళలు ఈ ఉన్నత దశలో భాగమయ్యారు. దీని వల్ల పితృస్వామ్య వ్యతిరేక చైతన్యం పెరిగింది. స్త్రీలను విప్లవంలో పూర్తిస్థాయిలో భాగం చేయడం ఎలా? అనే కొత్త చర్చ వెనుక ఉన్న భావజాల, సాంస్కృతిక ఆచరణ అంతా 'అగ్నికణం' నవలా వస్తువునేగాక శిల్పాన్ని కూడా నిర్ణయించింది. అటవీ ప్రాంత ఉద్యమం విస్తరించే క్రమంలో ఇంద్రవెల్లి మారణకాండ జరిగింది. ఈ ప్రపంచాన్ని మార్చే పోరాటంలో భాగమైన ఆదివాసులు తమ గత పోరాట వారసత్వాన్ని ముందుకు తీసుకొచ్చారు. సమాజాన్ని ముందుకు తీసికెళ్లే వర్గపోరాటం నిరంతరం చరిత్రలోని గతంతో సంభాషించి వర్తమానాన్ని నిర్మిస్తుంది. ఈ అవగాహనతో 'కుమురం బీం' (1983) నవల సాహుతో కలిసి రాశాను. విప్లవోద్యమాన్ని ముందుకు తీసుకపోవడంలో పాత నాయకత్వం వెనుకబడితే రైతాంగ, కార్మిక పోరాటాల నుంచి ఎదిగిన కొత్త నాయకత్వం ముందుకు పోవాలనుకుంది. ఈ ఘర్షణ రాజకీయ, సైనిక రంగాల్లో జరిగి ఉద్యమాన్ని కొత్త దశకు తీసికెళ్లింది. ఇదంతా 'వసంతగీతం' (1987) నవలలో కనిపిస్తుంది. 2017లో రాసిన 'టైగర్ జోన్' నవల వస్తు శిల్పాలు ఆదివాసీ ఉద్యమానికి సంబంధించినవైతే, 2021 రాసిన 'సైరన్' కార్మిక

# నిబద్ధతతో సంరక్షిస్తూ...

"జంతువులన్నా, పక్షులన్నా నాకు ఎంతో ఇష్టం. ఈ ఇష్టం నాకు చిన్న వయసులోనే ప్రారంభమయింది. మాది గుజరాత్‌లోని వడోదర నగరం. సెలవులు వచ్చినప్పుడల్లా జంతు ప్రదర్శనశాలకు తీసుకువెళ్ళాలని అమ్మను, నాన్నను అడిగేదాన్ని. ఇంట్లో జంతువుల్ని పెంచాలనే కోరిక ఎంతగానో ఉండేది. కానీ మేము నివసించే హౌసింగ్ సొసైటీలో జంతువులను రానిచ్చేవారు కాదు. అప్పటికీ ఒక కుటుంబం వాళ్ళు కుక్క పిల్లల్ని పెంచుకొనేవారు. అవి బయటికి వచ్చి పరిసరాలను చెత్త చేస్తున్నాయనే ఆరోపణతో... వాటిని వీధుల్లో విసిరేసేవరకూ సొసైటీ కార్యవర్గం శాంతించలేదు. "ఈ భూమి మనందరిదీ. ఇక్కడ జీవించే హక్కు ప్రతి జీవికీ ఉంది" అని మా బడిలో మాకు చెప్పేవారు. దానికి విరుద్ధంగా జరిగిన ఈ సంఘటన నాకు చాలా ఆవేదన కలిగించింది. తమ బాధ చెప్పుకోలేని మూగ ప్రాణులను కాపాడడం కోసం... 2013లో 'హ్యూమన్స్ విత్ హ్యుమానిటీ' అనే సంస్థను ఎనిమిదిమంది మిత్రులతో కలిసి ప్రారంభించాను. వీధులపాలైన జంతువులకు ఆశ్రయం కల్పించడం, గాయపడినవాటికి చికిత్స చేయించడంలాంటి కార్యక్రమాలు చేసేవాళ్ళం. నిస్సహాయమైన జంతువులు, పక్షులు ఎవరికైనా కనిపిస్తే మా నెంబర్‌ను సంప్రతించేవారు. అయితే ఒక సంఘటనతో నా పేరుతో పాటు మా సంస్థ పేరు కూడా చాలామందికి పరిచయం అయింది.

### ఎందరో అభినందించారు...

నేను, మరికొందరు ఎన్సీసీ క్యాడెట్లు.. రాసల్పూర్‌లోని మహీసాగర్ ప్రాంతానికి విహారయాత్ర కోసం వెళ్ళాం. అక్కడ నదిలో ఈతకు వెళ్ళిన ఇద్దరు యువకులు నీటిలో మునిగిపోయారు. వారిలో ఒకరిని స్థానికులు బయటకు తీశారు. మరో వ్యక్తి జాడ కనిపించలేదు. ఈ సంగతి తెలియగానే నేను ఏమాత్రం ఆలస్యం చెయ్యకుండా నదిలోకి దూకాను. సుమారు 12 నిమిషాల పాటు ఈదిన తరువాత... నదీ గర్భంలో కదలకుండా పడి ఉన్న ఆ వ్యక్తిని చూశాను. అతనికి స్పృహ లేదు. అతన్ని వీపు మీద మోసుకుంటూ బయటకు తీసుకువచ్చాను. వెంటనే అతనికి ప్రథమ చికిత్స చేసి, ఆసుపత్రికి తీసుకువెళ్ళాం. అతని ప్రాణాలకు ప్రమాదం లేదని వైద్యులు చెప్పాక... ఊరటగా అనిపించింది. ఒక మనిషి ప్రాణాలు కాపాడినందుకు నాకు 'గవర్నర్ పతకం', ఎన్సీసీ క్యాడెట్లకు ఇచ్చే 'రక్షామంత్రి ప్రశస్తి' పురస్కారం లభించాయి. ఈ సంఘటన గురించి మీడియాలో వచ్చాక... నా గురించి చాలామందికి తెలిసింది. మా సంస్థ గురించి ఆరా తీశారు. పలువురు జంతు ప్రేమికులు 'హ్యూమన్స్ విత్ హ్యుమానిటీ'లో సభ్యులయ్యారు. అయితే నాకు జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చింది మాత్రం... 2019లో 'ఎంటీవీ- రోడీస్ రియల్ హీరోస్' కార్యక్రమంలో పాల్గొన్న తరువాత. ఆ ప్రోగ్రామ్‌లో నా కథ వినిపించాను. జంతువుల హక్కుల గురించి మాట్లాడాను. మన దేశం నుంచే కాదు, విదేశాల నుంచి కూడా ఎందరో అభినందించారు. ఇది నాకు మరింత ఉత్సాహం కలిగించింది.

### అది మన కనీస బాధ్యత

జువాలజీలో డిగ్రీ పూర్తి చేసిన తరువాత... మా సంస్థ కార్యకలాపాల్లో పూర్తిగా నిమగ్నమయ్యాను. ఎన్నో సదస్సుల్లో, చర్చావేదికల్లో పాల్గొన్నాను. ప్రస్తుతం మా నెట్‌వర్క్‌లో మూడువేల మందికి పైగా జంతు ప్రేమికులు... దేశంలోని అన్ని ప్రాంతాల్లో జంతు సంరక్షణ కోసం పని చేస్తున్నారు. ఎనిమిదిమందితో ఆరంభమైన మా వాలంటీర్ల బృందంలో ప్రస్తుతం ఎనభై మందికి పైగా ఉన్నారు. ఎప్పటికప్పుడు ఔత్సాహికులు ఎందరో మాతో చేతులు కలుపుతున్నారు.. ఇప్పటివరకూ అయిదువేలకు పైగా జంతువులను మా సంస్థ రక్షించి, వాటికి పునరావాసాన్ని కల్పించింది. వీటిలో కుక్కలు, పిల్లులు, కోతుల్లాంటి జంతువులు, ఎన్నో పక్షి జాతులు ఉన్నాయి. ఒకసారి ఒక కుక్క బావిలో పడితే... తాళ్ళు కట్టుకొని, ఆ బావిలోకి దిగి దాన్ని కాపాడాను. ఇలాంటి ఉదంతాలు ఎన్నో ఎదురవుతూ ఉంటాయి. ఒక ప్రాణాన్ని కాపాడాననే సంతృప్తి ముందు ఏదీ రిస్క్ అనిపించదు. మమ్మల్ని మేము జంతు సంక్షేమ కార్యకర్తలుగా పిలుచుకోం, 'మానవతావాదులం' అనే చెప్పుకుంటాం. అన్ని జీవులనూ మనం గౌరవించాలి. వాటి పట్ల సానుభూతి చూపించడం, వాటికి ఏదైనా హాని జరిగినప్పుడు కాపాడడం మన కనీస బాధ్యతగా భావించాలి. అంకితభావం, నిబద్ధత, తోటి జీవుల పట్ల ఆపేక్ష ఉన్నప్పుడు.. మనం ఒంటరిగా చేసే ప్రయత్నమైనా ఎంతో కొంత మార్పును తీసుకువస్తుంది. అలాంటి మార్పుకు దోహదపడాలనే ఆలోచనను ప్రజల్లో ప్రేరేపించడమే నా ఆశయం.'

# సాయి కుమార్ కుటుంబానికి అండగా ఉంటాం


స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.

నిబద్ధత గల నాయకుడు సాయి: ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్.

నమ్మిన వారి కోసం శ్రమించే నాయకుడు: పామేన భీమ్ భరత్.



చేవెళ్ల, **(మరో ఉదయం) :** మంచి వ్యక్తులు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోతారని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.మంచిరేవుల గ్రామానికి చెందిన సి హెచ్ సాయి కుమార్ సంస్మరణ సభను బంధువులు, శ్రేయోభిలాషులు, స్నేహితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మంచిరేవుల గ్రామానికి చెందిన సి హెచ్ సాయికుమార్ తన తండ్రి బాబూరావు మాజీ సర్పంచ్ వారసత్వాన్ని పుణికి పుచ్చుకుని రాజకీయంగా సేవ చేస్తానని భావించి ఎంబీఏ పూర్తి చేసి సోషలిస్ట్, కమ్యూనిస్ట్, అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే లాంటి గొప్ప మహానుభావుల చరిత్రలు చదివి వాటికి ఆకర్షితుడై వారి ఆశయాలను కొనసాగిస్తూ జిల్లా వ్యాప్తంగా ప్రతి పల్లెలో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్నాడు.పేద వర్గాలకు తన వంతు సహాయం చేస్తూ చిన్న పెద్ద తేడా లేకుండా అందరిలో తలలో నాలుకలా ఉంటూ తండ్రికి తగ్గ తనయుడిగా ఎదిగిన సాయి కుమార్ డిసెంబర్ 25 న అకాల మరణం చెందడం పట్ల మంచిరేవుల గ్రామం మూగబోయింది. సాయి కుమార్ 40 రోజు సంతాప సభకు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హాజరై సాయి కుమార్ కు నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ సాయి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అలాగే సాయి కుమార్ తనకు అత్యంత ఇష్టమైన వ్యక్తి అని ఇంత చిన్న వయసులోనే మృతి చెందడం నన్ను ఎంతగానో కలచివేస్తోందని అన్నారు. నేను మరియు జ్ఞానేశ్వర్ ముదిరాజ్. ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ సాయి కుమార్ ఇద్దరి ఆడపిల్లలకు ఉచిత విద్య అందిస్తామని హామీ ఇచ్చారు . అదే విధంగా బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సాయికుమార్ మంచిరేవుల



గ్రామంలో ఆదర్శవంతమైన వ్యక్తి అని అన్నారు.గ్రామంలోని ప్రతి రాజకీయ నాయకుడు వేరే పార్టీల్లో జాయిన్ అయినా కూడా సాయికుమార్ ఒక్కడే ఒక నిబద్ధత కలిగిన నాయకుడిగా బిఆర్ఎస్ పార్టీలో ఉంటూ పేద వర్గాల ఉన్నతి కొరకై నిరంతరము తపించడము అభినందనీయమని, అలాంటి సాయికుమార్ అకాల మరణం చెందడం సమాజానికే కాకుండా బిఆర్ఎస్ పార్టీకి తీరనిలోటని తమ సంతాపంలో కొనియాడారు. సాయి మరణం ఎంతో మందికి మేలుకొలుపు గా ఉండాలని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు . వ్యసనాలకు దూరంగా ఉండాలని, ప్రతి ఇంట్లో పిల్లలను చదివించాలని అన్నారు.చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కంటెస్టెడ్ ఎమ్మెల్యే పామేనా భీంభరత్ మాట్లాడుతూ సాయి కుమార్ అకాల మరణం చెందడం తనను ఎంతో కలిసివేసిందని తనకు అండదండగా ఉంటూ గత అసెంబ్లి ఎన్నికల్లో ఎన్నికల్లో నా కోసం నా గెలుపు కోసం ఎంతో కృషి చేశారని అలాంటి సాయికుమార్ లేకపోవడం తనని ఎంతో కలచి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో సాయి కుటుంబానికి ఎల్లవేళలా తాను అండదండగా ఉంటానని తెలిపారు.తెలంగాణ గెజిటెడ్ అధికారుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ డి. భీంరాజ్ మాట్లాడుతూ సాయి మంచిరేవుల గ్రామానికి కాకుండా ఎంతో మందికి ఆదర్శప్రాయుడని అలాంటి తమ్ముడు అకాల మరణం చెందడం వ్యక్తిగతంగా నాకు నా కుటుంబానికి తీరని లోటని తెలిపారు. కొందరు జన్మిస్తారు జన్మ జన్మలు బ్రతికే ఉంటారు. మరికొందరు పుడతారు మరణిస్తారు సాయి మొదటివారని మంచిరేవుల గ్రామములో సాయి జన్మించడం ఈ గ్రామం చేసుకున్న అదృష్టమని కొనియాడారు. సాయి నుండి ఎన్నో విషయాలు తెలుసుకోవచ్చని ఉమ్మడి కుటుంబానికి ఉదాహరణ సాయికుమార్, స్నేహానికి ఉదాహరణ సాయికుమార్, పోరాటానికి స్ఫూర్తి సాయికుమార్, మంచికి మర్యాదకు గుర్తింపు సాయికుమార్ ఇలా చెప్పుకుంటూ పోతే సాయికుమార్ దగ్గర ఎన్నో మంచి లక్షణాలు ఉన్నాయని అలాంటి సాయికుమార్ ఇంకొన్ని రోజులు బ్రతికితే ఈ సమాజానికి ఎంతో సేవ చేసేవాడని సమాజంలో ఇలాంటివారు ఉండడం చాలా అవసరమని తమ బాధని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కడుమురు ఆనందం దళిత మేధావి మాట్లాడుతూ సాయిలాంటి వాళ్ళు ఈ సమాజానికి ఎంతో అవసరమని అలాంటి తమ్ముడు మరణించడం ఈ సమాజానికే కాకుండా వారి కుటుంబానికి కాకుండా ఈ సమాజానికి కూడా తీరని లోటని వారికి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి పిల్లలకు తమ చేతనైనంత వరకు సాయం చేయడానికి ఎల్లవేళలా ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు శ్రేయోభిలాషులు సాయి చేసిన సేవలను గుర్తించి సాయి ఇద్దరు ఆడపిల్లలకు చదువుల కొరకై 13 లక్షల ఆర్థిక సహాయాన్ని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,కడుమూరు ఆనందం,జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మంచిరేవుల మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ మైలారం శ్రీనివాస్,మంచిరేవుల గ్రామ మాజీ సర్పంచి ప్రవీణ్ కుమార్ యాదవ్, విజయ్ ఆర్య క్షత్రియ,డాక్టర్ డి. భీంరాజ్ చేతుల మీదుగా వారి భార్య శిరీష ఇద్దరూ ఆడపిల్లలు శరణ్య జాయ్, శేర్లిన్ జాయ్ లకు అందజేశారు.



సాయి చేసిన సేవలకు గుర్తింపుగా ఆర్థిక సహాయాన్ని అందజేసిన వారు గడ్డం ప్రసాద్ కుమార్ తెలంగాణ స్పీకర్ 100000/- రూపాయలు, జ్ఞానేశ్వర్ ముదిరాజ్ 100000/- రూపాయలు, పమేనా భీం భరత్ 100000/- రూపాయలు, డాక్టర్ డి భీంరాజ్ 100000/- రూపాయలు, వి దయానంద్ 100000/- రూపాయలు, జి శ్రీధర్ 100000/- రూపాయలు, పీసరి నరేష్ 100000/- రూపాయలు, మంచిరేవుల గ్రామ మాజీ సర్పంచి ప్రవీణ్ కుమార్ యాదవ్ 100000/- రూపాయలు, ఖానాపురం నరసింహ మాజీ సర్పంచ్ 50000/- రూపాయలు, మైలారం శ్రీనివాస్ మున్సిపల్ చైర్మన్ మంచిరేవుల 50000/- రూపాయలు, పలుకు చెరువు మహేష్ 50000/- రూపాయలు, గంగని అరుణ్ కుమార్ 50000/- రూపాయలు, విజయ్ ఆర్య క్షత్రియ 50000/- రూపాయలు, కడుమూరు ఆనందం 25000/- రూపాయలు, గునుగుర్తి యాదగిరి 25000/- రూపాయలు, ధనాల శ్రీనివాసరెడ్డి 25000/- రూపాయలు, ప్రేమ్ కుమార్ గౌడ్ మేయర్ బండ్లగూడ 25000/- రూపాయలు, నాగుల స్రవంతి నరేందర్ 21000/- రూపాయలు, వేల్పుల నర్సింగ్ రావు 20000/- రూపాయలు, %=జ% ఫ్రెండ్స్ 14000/- రూపాయలు, మలాకి రత్నం 10000/- రూపాయలు, చించలం స్వామి 10000/- రూపాయలు, రాహుల్ జాన్సన్ 10000/- రూపాయలు, చేగురి రాజు 10000/- కర్రోల్ల శ్రీధర్ 10000/- బెగారి వెంకటేష్ 10000/- కండ్లపల్లి శ్రీశైలం 10000/- హెచ్ నరేష్ 10000/- ఆర్ శ్రవణ్ కుమార్ 10000/- దేవనూరి ఆదిత్య 5000 రూపాయలు. ఈ కార్యక్రమంలో బంధువులు, గ్రామ పెద్దలు, వివిధ సంఘాల నాయకులు, కాంగ్రెసు నాయకులు, పార్టీ నాయకులు మేధావులు పాల్గొన్నారు.కార్యక్రమ నిర్వాహకులు చైర్మన్ ఏర్పుల నర్సింగ్ రావు వైస్ చైర్మన్ పిసరి నరేష్ మెంబర్ డాక్టర్ డి. భీంరాజ్. మెంబర్ గంభీరావ్ శ్రీధర్ బేగం పేట, కుటుంబ సభ్యులు.

# పైథానీకి పూర్వ వైభవం

## ఏమిటీ చీర గొప్పదనం?



రాధిక రాజే కట్టుకున్నది వందేళ్లనాటి కాటన్ పైథానీ నౌవరీ చీర. అంతేకాదు మహారాష్ట్ర రాజకుటుంబీకుల సంప్రదాయ వస్త్రం. తొమ్మిది గజాల ఈ చీర కొంగు, అంచులని స్వచ్ఛమైన బంగారంతో తయారు చేశారు. చీర మొత్తాన్ని నూలు దారాలు ఉపయోగించి మగ్గంపై నేశారు. మహారాష్ట్ర ఔరంగాబాద్‌లోని పైథానీ పట్టణంలోని చేనేత కళాకారులు వీటిని రూపొందిస్తారు. ఆ ప్రాంతం పేరుతోనే పైథానీ చీరలుగా ఇవి ప్రపంచ ప్రసిద్ధి పొందాయి. వీటిల్లో పట్టు చీరలది ప్రత్యేక స్థానం. ఈ పైథానీ నేత కళ శతాబ్దాల నాటిది. నాణ్యమైన రంగురంగుల దారాలను బంగారు లేదా వెండి పోగులతో కలిపి చీరను నేస్తారు. ఏ రెండు పైథానీ చీరలు కూడా ఒకే రకంగా ఉండవు. వేటికవే వైవిధ్యంగా ఆకట్టుకొంటాయి. అందుకే ఇవి దేశంలోనే అత్యంత ఖరీదైన చీరలుగా పేరు పొందాయి.

### ఆమె ఖాతా... చీరల నిధి

రాధిక రాజేకి భారతీయ వారసత్వ చీరలంటే ఎంతో ఇష్టం. ఆమె వద్ద చారిత్రక నేపథ్యంతో ముడిపడిన పురాతన కాలం చీరలు చాలా ఉన్నాయి. వాటి గురించి తెలుసుకోవాలంటే ఆమె ఇన్‌స్టాగ్రామ్ ఖాతా తెరిస్తే చాలు... అక్కడ అపురూపమైన చీరల నిధిని చూడవచ్చు. ఆమె ప్రత్యేకమైన చీర ధరించినప్పుడల్లా ఇన్‌స్టాగ్రామ్‌లో ఫొటోలు షేర్ చేయడమే కాదు... ఆ చీర ప్రత్యేకత, ఎవరు బహూకరించారు తదితర అంశాలన్నీ వివరిస్తారు. సవ్యసాచి ముఖర్జీ ఫ్యాషన్ రంగంలోకి అడుగుపెట్టి పాతికేళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన ఉత్సవంలో రాధిక పాల్గొన్నారు. ఆ ఫొటోలతోపాటు మరొక ఫొటో కూడా ఆమె తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. ఇందులో ఆమె అందమైన గులాబీ రంగు చీరతోపాటు ఆకుపచ్చని జాకెట్ ?ధరించారు. ఈ సందర్భంగా తన మనసులోని భావాన్ని ఇలా రాసుకున్నారు... "ఇది తొమ్మిది గజాల జరీ కాటన్ పైథానీ చీర. ఈ అందమైన తొమ్మిది గజాల చీర మొత్తం జరీ పువ్వులతో నిండి ఉంది. చీరకు జతగా యాంటిక్ ఫ్రెంచ్ బ్రొకేడ్ బ్లౌజ్ వేసుకున్నా! ఈ చీర భారతదేశ వస్త్ర వారసత్వానికి ప్రతీక. ఇండోర్ మహారాణి సంయోగిత రాజే ఇలాంటి చీరలు కట్టుకునేవారు. ఈ చేనేత సంప్రదాయ కళ ఇకపై కూడా కొనసాగాలని కోరుకుంటున్నా! నాజూగ్గా ఉంటూ అందమైన పువ్వులు, జరీ మోటిఫ్‌లతో నిండిన టిష్యూ, షిఫాన్, కాటన్, చందేరీ సిల్క్ చీరలను మహిళలు ఎక్కువగా ఇష్టపడుతున్నారు. ప్రస్తుతం నౌవరీ (తొమ్మిది గజాలు) చీరలను ఎవరూ కొనడం లేదు. వీటిని ఎక్కువగా అమ్మమ్మలు, బామ్మలు లేదంటే పనివాళ్లు, మత్స్యకారులు కట్టుకుంటున్నారు. వీటికి పూర్వ వైభవం తెచ్చేందుకే ఈ ప్రయత్నం." రాధిక రాజే ఈ నలుపు రంగు కాటన్ పైథానీ చీరని గతంలో కూడా ఓసారి ధరించారు. అప్పట్లో ఓ మ్యాగజైన్ కవర్ షూట్ నిమిత్తం ఆమె ఈ చీర కట్టుకుని దిగిన ఫొటోలను ఇన్‌స్టాలో షేర్ చేశారు. ఈ చీర గురించి చెబుతూ ఇది అత్యంత అరుదైన చీర అనీ, తనకు చాలా ప్రీతిపాత్రమైనదనీ, ఇలాంటి చీరలు ప్రస్తుతం లభ్యం కావట్లేదనీ వివరించారు.

# శాస్త్రోక్తంగా నాగదేవతల ప్రతిష్ఠ
## -ప్రతిష్టకు భారీగా తరలివచ్చిన భక్తజనం




కూడేరు : కూడేరు మండలం కొర్రకోడు-చోళసముద్రం గ్రామాల మధ్య వెలసిన పురాతనమైన గుండు నాగప్ప స్వామి కట్ట వద్ద ఆదివారం నాగ దేవతల ప్రతిష్ట శాస్త్రోప్తంగా జరిగింది. వేద పండితులు నాగ దేవతలకు.. గుండు నాగప్ప స్వామికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. ప్రతిష్ట కార్యక్రమానికి మండల పరిధి నుంచి భారీగా భక్త జనం తరలి వచ్చారు. భక్తిశ్రద్ధలతో నాగదేవతలను ,గుండు నాగప్ప స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా గుండు నాగప్ప స్వామి నామస్మరణ మార్మోగింది .అనంతరం భక్త జనానికి నిర్వాహకులు అన్నదానం చేశారు.

# బాలోత్సవం పోటిల్లో బాలుర పాఠశాల విద్యార్థులు ప్రతిభ



వేంపల్లె : కడప నగరంలో నిర్వహించిన బాలోత్సవ పోటిల్లో బాలుర పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపినట్లు డ్రాయింగ్ మాస్టర్ సురేష్ కుమార్ తెలిపారు. బాలోత్సవ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన చిత్ర లేఖనం, కోలాటం, మట్టి బోమ్మలు తయారి పోటిల్లో ధనుంజయ, ఫజిల్, హమీద్, రామ చరణ్, భువనేశ్వర్, శ్రీఆంజనీయ, విజయ సింహ, మల్లికార్జున విద్యార్థులు ప్రతిభ చూపడంతో సర్టిఫికెట్లు తో పాటు బహుమతులు అందుకున్నట్లు చెప్పారు. ప్రతిభ చూపిన పట్ల హెచ్ఎం శివ మునెమ్మ, ఉపాధ్యాయులు లత, మస్తాన్ వలి, ప్రసాద్ సంతోషం వ్యక్తం చేశారు.

# అసాధారణ బడ్జెట్ పై కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు
## జిల్లా బిజెపి ఉపాధ్యక్షురాలు సుష్మ



వేంపల్లె : 2025-26 ఆర్థిక సంవత్సరానికి పార్లమెంట్ లో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద, మధ్య తరగతి వారికి భారీగా లాభం చేకూర్చేలా ఉందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు పెడబల్లి సుష్మా పేర్కొన్నారు. ఆదివారం వేంపల్లెలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ మధ్య తరగతి ఉద్యోగులకు రూ 12 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇవ్వడంతో పాటు సూక్ష్మ మధ్యతరహా పరిశ్రమలకు ప్రోత్సాహాన్ని కల్పించడం జరిగిందని చెప్పారు. అసంఘటిత రంగం వాళ్ళకి నెల జీతం లేని వాళ్ళకి వారికి కూడా భరోసా కల్పిస్తూ ఈ బడ్జెట్ ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఈ బడ్జెట్ కేటాయింపులను పరిశీలిస్తే గ్రామీణ ప్రాంత వాసులకు నైపుణ్యం కల్పించి వారు ఉన్నచోటనే ఉపాధి అవకాశాలు కల్పించి వలసలను నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని తెలిపారు. అంతర్జాతీయ పరిస్థితులు అనుకూలంగా లేకపోయినా కూడా దేశాన్ని ప్రగతి పథంలో నడిపేందుకు మోడీ ప్రభుత్వం దేశాభివృద్ధికి ఉపయోగపడేలా ఈ వార్షిక బడ్జెట్ను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టుకు, విశాఖ స్టీల్ ప్లాంట్ కు, జీరో బడ్జెట్ వ్యవసాయానికి ఈ బడ్జెట్లో కేటాయింపు జరగడం శుభ పరిణామం అన్నారు. రాబోయే కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ఈ కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంది అనేదానికి ఈ కేటాయింపులే నిదర్శనం అన్నారు.

# వైసిపి కార్యకర్త పార్థివదేహానికి నివాళులర్పించిన మండల అధ్యక్షుడు బెల్లం ప్రవీణ్ కుమార్ రెడ్డి



చక్రాయపేట : చక్రాయపేట మండలం బురుజుపల్లె గ్రామానికి చెందిన వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్త సయ్యద్ లాలు అనారోగ్యం తో మృతి చెందారు.మరణవార్త తెలుసుకున్న వైసిపి మండల అధ్యక్షుడు బెల్లం ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆయన భౌతికకాయం వద్ద పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరులా ప్రార్థనలు చేశారు.లాలు కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు . వైసిపి నాయకులు ఎంపీటీసీ మస్తాన్,కృష్ణారెడ్డి,డాక్టర్ రామ్మోహన్,మూలి చెన్నారెడ్డి, పట్టెం ప్రతాప్ పలువురు సంతాపం తెలిపారు.

# తెలుగు రాష్ట్రంలో తెలుగు మీడియం లేకుండా చేశారు




రణస్థలం : ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఎస్.వి. రమణ మూర్తి కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యావిధానం 2020లో మాతృభాషలకు ప్రాధాన్యం పెంచమని చెబుతుంటే రాష్ట్రంలో మాత్రం పూర్తిగా తెలుగు మీడియం లేకుండా కేవలం ఇంగ్లీషులో బోధన చేస్తూ తెలుగును కనుమరుగు చేయటానికి పాలక వర్గం కంకణం కట్టుకోవడం తమను ఎంతగానో ఆందోళన గురిచేస్తుందని ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు ఎస్. వి.రమణ మూర్తి ప్రభుత్వాన్ని విమర్శించారు. నేడు శ్రీకాకుళం క్రాంతి భవన్ నందు ముఖ్య నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రమణ మాట్లాడుతూ మాతృభాషలో బోధన జరిగితేనే పిల్లలు సునాయాసంగా నేర్చుకోగలుగుతారని సృజనాత్మక ఆలోచనలకు దోహదపడుతుందని అందుకే మాతృభాషలోనే బోధన జరగాలని ఈ విధంగా ఇంగ్లీష్ భాషకు దూరంగా మాతృభాషలోనే విద్యను బోధిస్తున్నటువంటి చైనా, జపాన్ వంటి దేశాలు నూతన ఆవిష్కరణలలో అగ్రగామిగా నిలుస్తున్నారని కానీ ఇక్కడ బలవంతంగా పరాయి భాషలో ఒకటో తరగతి నుంచి పీజీ వరకు విద్యను అభ్యసించడం వల్ల ఇటు తెలుగు రాక అటు ఇంగ్లీషు రాక చదువులు ఒత్తిడితో పిల్లలు సతమతమవుతున్నారని ఆవేదన చెందారు. గతంలో ఉన్నత పాఠశాలలో తెలుగు, ఇంగ్లీష్ రెండు మీడియంలు ఉండేవని కానీ తర్వాత రోజుల్లో రెండు మీడియంలో బోధనకు ఎక్కువమంది ఉపాధ్యాయుల అవసరం అవుతున్నారని తెలుగు మీడియం ను పూర్తిగా రద్దుచేసి ఒక ఇంగ్లీష్ మీడియంను కొనసాగిస్తూన్నారని ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షలు వరకు మాత్రమే తెలుగులో రాసుకునే అవకాశం ఇచ్చారని తర్వాత రోజుల్లో ఒక ఇంగ్లీష్ మీడియాన్ని కొనసాగించేలా ప్రభుత్వ చర్యలు ఉన్నాయని ఇప్పటికైనా ప్రభుత్వం విద్యార్థులు బోధనకు అనువుగా ఉండేలా రెండు రకాల మీడియంలు అందుబాటులో ఉండాలని మీడియం ఐచ్చికంగా ఉండాలని ప్రాథమిక తరగతులలో మాత్రం మాతృభాషలోనే బోధన జరగాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పాఠశాలలలో సమస్యలును ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలతో ముఖ్యమంత్రి సమావేశం నిర్వహించాలని పెండింగ్ బకాయిల విడుదల, ఐఆర్, పిఆర్ సిలపై నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ముఖ్య అతిధిగా మన్యం జిల్లా అధ్యక్షులు పి. పురుషోత్తం,జిల్లా కార్యవర్గ సభ్యులు కె. శ్రీనివాసరావు, పి. వసంతకుమారి, సిహెచ్ జగన్, యన్ లక్ష్మణరావు, వసంత కుమారి, ఎమ్.తేజేశ్వరరావు, జె. రాజేంద్ర ప్రసాద్ పలు మండలాల అధ్యక్షప్రధాన కార్యదర్శిలు పాల్గొన్నారు.

# ముగిసిన భాగవత సప్తహ పఠనం



పులివెందుల నియోజకవర్గం : లింగాల మండలం తాటి రెడ్డి పల్లి గ్రామంలో కోదండ రామస్వామి ఆలయంలో గత నెల 27 వ తేదీ భాగవత సప్తహా పఠనం ఏడు రోజులపాటు నిర్వహించగా ఆదివారం నేటితో ముగింపు కార్యక్రమం నిర్వహించడం భాగవత పండితులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడు రోజులపాటు నిర్వహించగా గ్రామస్తులు భాగవత పండితులకు అల్పాహారం భోజన సదుపాయాలను ఏర్పాటుచేసి చేయడం జరిగిందని భాగవత పఠనం ముగింపు కార్యక్రమం రోజు భాగవత పండితులకు ఘనంగా సన్మానించారు. వాటిలో భాగంగా గత నెలలో విజయవాడలో జరిగిన హైందవ శంఖారావం సభ విశేషాలతో కూడిన నగర మాసపత్రికలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రామకంచిరెడ్డి కార్యవర్గ సభ్యులు మీడియా ఇంచార్జ్ యాగంటి బాలకృష్ణారెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# బడ్జెట్ పై విపక్షాలు అనవసర విమర్శలు మానుకోవాలి

- ఏడు నూతుల నిషిధర్ రెడ్డి జయశంకర్ భూపాలపల్లి బీజేపీ జిల్లా అధ్యక్షుడు

ఇది సంక్షేమ బడ్జెట్- ప్రజల పెన్నిధి నరేంద్రమోదీ

ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రత్యేక ధన్యవాదాలు.

దేశ గతినే మార్చే అద్భుతమైన బడ్జెట్.

కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం సహకరించాలి.



జయశంకర్ భూపాలపల్లి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ఏడునూతుల నిషిధర్ రెడ్డి పేపర్ ప్రకటన విడుదల చేయడం జరిగినది. పేద, మధ్య తరగతి, యువత, రైతు సంక్షేమ బడ్జెట్ రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు విప్లవాత్మకం తెలంగాణ ప్రజలకు వరం ఈ బడ్జెట్ తెలంగాణ సహా దేశంలోని ఒక్కో ఉద్యోగికి రూ.80 వేల వరకు ఆదా గత 75 ఏళ్లలో మునుపెన్నడూ లేనివిధంగా మధ్యతరగతికి అనుకూలమైన బడ్జెట్ ఇది తెలంగాణలో 50 లక్షల మందికిపైగా రైతులకు రూ.5 లక్షదాకా రుణం పొందే అవకాశం కిసాన్ క్రెడిట్ కార్డుల కోసం రైతులంతా దరఖాస్తు చేసుకోవాలి అమెరికా, చైనా తరువాత మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించే దిశగా బడ్జెట్ ను ప్రవేశ పెట్టడం గొప్ప కార్యం

**పత్తి, పప్పు దినుసులు పండించే రైతులకు లాభదాయకమైన బడ్జెట్**

కేంద్ర బడ్జెట్ అద్భుతంగా ఉంది. పేద, మధ్యతరగతి, రైతులు, చిరు వ్యాపారుల, యువ పారిశ్రామికవేత్తలకు అనుకూలమైన బడ్జెట్ ఇది. మధ్యతరగతి ఉద్యోగుల, వ్యాపారులకు ఈ బడ్జెట్ ఓ వరం. ఉద్యోగులకు రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇవ్వడం విప్లవాత్మక చర్య. గత 75 ఏళ్లలో మధ్య తరగతి ప్రజల కోసం ఇంత అనుకూలమైన బడ్జెట్ ఎన్నడూ రాలేదు. అదే విధంగా ఇది సంస్కరణల బడ్జెట్. 2027నాటికి అమెరికా, చైనా తరువాత భారత్ ను మూడో ఆర్థిక వ్యవస్థగా అవతరించే ఆ దిశగానే ఈ బడ్జెట్ ను రూపొందించడం గొప్ప విషయం. ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో ఇంత గొప్ప బడ్జెట్ ను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కి ప్రత్యేక ధన్యవాదాలు. బీజేపీ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల పక్షపాతి అనడానికి నిదర్శనమిది. తెలంగాణ సహా దేశంలో లక్ష రూపాయల లోపు జీతభత్యాలు పొందే ఉద్యోగులంతా ఇకపై పన్ను కట్టాల్సిన అవసరం లేకపోవడం గొప్ప విషయం. తద్వారా ఒక్కో ఉద్యోగికి సగటున రూ.80 వేలు ఆదా అయ్యే అవకాశముంది. పేద, మధ్య తరగతి ప్రజలు కొనుగోలు చేసే టీవీ, మొబైల్స్, లెదర్ ఉత్పత్తుల ధరలను భారీగా తగ్గబోతున్నాయి. ఎలక్ట్రిక్ వాహనాలపై ధరలు కూడా తగ్గబోతున్నాయి. తద్వారా కాలుష్యం తగ్గే అవకాశముంది. కేన్సర్, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులు వాడుతున్న ఔషధాలపై కస్టమ్స్ డ్యూటీని భారీగా తగ్గించడంవల్ల ఆయా రోగాలకు చికిత్స వ్యయం చాలా వరకు తగ్గే అవకాశముంది. ఆర్థిక వ్యవస్థను స్థిరంగా ఉంచడంతోపాటు వ్యవసాయం, ఉత్పత్తి, సేవా రంగాలను బ్యాలెన్స్ చేసే బడ్జెట్ ఇది. ఈ బడ్జెట్ రైతులకు వరం. 7.7 కోట్ల మంది రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డుల పేరిట రుణాలివ్వడమే లక్ష్యంగా పెట్టుకోవడం గొప్ప విషయం. తెలంగాణలోని దాదాపు 50 లక్షల మంది రైతులకు రూ.5 లక్షల వరకు బ్యాంకుల ద్వారా క్రెడిట్(రుణం) లభించే అవకాశముంది. ప్రైవేట్ వ్యాపారస్తుల, దళారుల వద్ద చేయిచాపే దుస్థితి లేకుండా చేసేందుకు కిసాన్ క్రెడిట్ కార్డులను ప్రవేశపెట్టారు. తక్షణమే తెలంగాణలోని రైతన్నలంతా ఈ కిసాన్ క్రెడిట్ కార్డుల మంజూరు కోసం దరఖాస్తు చేసుకుని లబ్ది పొందాలని కోరుతున్నా. వివిధ రకాల పంట ఉత్పత్తులను పెంచి రైతులను అధిక ఆదాయం తెచ్చేలా చేసేందుకు నూతనగా 'ధన ధాన్య క్రుషి యోజన పథకం'ను ప్రవేశపెట్టడం హర్షణీయం. పప్పు దినుసుల కోసం ప్రత్యేక కమిషన్ ను ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతోపాటు జాతీయ పత్తి కమిషన్ ను ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతో తెలంగాణలో పత్తి, పప్పు దినుసులు పండిస్తున్న రైతులకు అధిక ప్రయోజనాలు కలిగే అవకాశం రావడంతోపాటు గిట్టుబాటు ధర పెరిగే అవకాశముంది. ఉపాధి అవకాశాలను పెంచి యువతను వ్యాపార, పారిశ్రామికవేత్తలను చేసేందుకు బడ్జెట్ లో వీధి వ్యాపారులు, చిన్న వ్యాపారులు, ఔత్సాహిక యువ పారిశ్రామికవేత్తలు, వ్యాపారులకు రుణ పరిమితిని పెంచడం ఆహ్వానించదగ్గర పరిణామం. ఎంఎస్ఎంఈ రుణాలను రూ.5 కోట్ల నుండి రూ.10 కోట్లకు పెంచడంతోపాటు స్టార్టప్ లకు రూ.20 కోట్ల వరకు రుణాలిస్తామని బడ్జెట్లో పేర్కొనడం ద్వారా యువతకు ఎంతో ప్రయోజనం కలగబోతోంది. విద్యుత్ రంగంలో పెను మార్పులు తీసుకొచ్చి ప్రజలకు చౌక ధరకే కరెంట్ ను అందుబాటులోకి తెచ్చే విధంగా బడ్జెట్ ను రూపొందించడం గొప్ప విషయం. గ్రామాల్లో వలసలను నివారించేందుకు ప్రత్యేక ప్రణాళికలను బడ్జెట్ లో ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్ పట్టణాలను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు బడ్జెట్ లో కేటాయింపులు చేయడం సంతోషంగా ఉంది. పట్టణాభివృద్ధికి నరేంద్రమోదీ ప్రభుత్వం చేస్తున్న క్రుషిలో తెలంగాణ ప్రభుత్వం భాగస్వామ్యం కావాలని కోరుతున్నా. మొత్తంగా నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ (2025-26) దేశ గతిని

# వైసిపి నాయకులు నిందలు వేయడం మానుకోవాలి

అభివృద్ధి పేరుట కోట్ల రూపాయలు నాశనం

గత ప్రభుత్వంలో దోచుకోవడమే

లక్ష్యంగా వైసిపి నాయకులు పనితీరు

పులివెందులకు నీళ్లు తెచ్చిన ఘనత కూటమి ప్రభుత్వందే

గత ప్రభుత్వంలో తప్పుడు కేసులు పెట్టి

హింసించారనేదానికి మా కుటుంబమే సాక్ష్యం

టిడిపిజి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల





పులివెందుల : 2014 నుంచి 2019 వరకు అభివృద్ధి పరుగులు పెట్టింది పులివెందులలో నీటి సమస్య ఎక్కడ లేకుండా చేశారు. 2019 నుండి 2024 వరకు పులివెందులలో వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. అభివృద్ధి విషయాలలో ఎక్కడ చూసినా పెండింగ్ పనులు మిగిల్చారు, గత ప్రభుత్వంలో వైసిపి నాయకులు దోచుకోవడమే లక్ష్యంగా పనిచేశారు, 2019 నుండి మా కుటుంబంలో ప్రతి ఒక్కరిని హింసిస్తూ కేసులు మీద కేసులు పెట్టి హింసించారు అనడానికి మా కుటుంబమే ప్రత్యక్ష సాక్ష్యం అని, పులివెందులలో నీటి కష్టాలను తీర్చిన ఘనత టిడిపి దేనని, చంద్రబాబు తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధుసూదన్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలల లోపలనే ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ వచ్చిందన్నారు. వైకాపా నాయకులు తప్పుడు ప్రచారాలు చేయడం మానుకోవాలన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే 4000 రూపాయలు పెన్షన్, అన్న క్యాంటీన్, ఉచిత ఇసుక పథకాలను ఒకటి ఒకటి నెరవేర్చుకుంటూ వస్తుందన్నారు. తొందరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అమ్మ ఒడి , పి జ్ రిమెంబర్ సిమెంట్ పథకాలను అమలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయన్నారు. 2014 ,2019 టిడిపి అధికారంలో ఉన్నప్పుడు పులివెందులలో నీటి సమస్య ఉంటే చంద్రబాబు నాయుడు ప్రత్యేక నిధులు ఇచ్చి నీటి సమస్య లేకుండా కాలవలను పూర్తి చేసి నక్కలపల్లి సమ్మర్ స్టోరేజ్ కి మీరు ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పుడు 24 లో మళ్లీ టిడిపి అధికారంలోకి వచ్చినా కూడా పులివెందులలో నీటి సమస్య ఉందన్నారు. ప్రభుత్వం మళ్ళీ పులివెందులలో బోర్లు వేయించడం జరిగిందన్నారు. నక్కల పల్లె స్టమ్మర్ స్టోరేజ్ వద్ద పోయిన మోటార్లను కూడా తయారు చేయించడం జరిగిందన్నారు. ఐదు సంవత్సరాలలో వీరు పులివెందులకు చేసింది ఏమిటి అని ఆయన ప్రశ్నించారు. 2019లో వైకాపా అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే మాపై కేసులు పెట్టి వేధించడం జరిగిందన్నారు. మహిళలు వృద్ధులు అని చూడకుండా మా కుటుంబంలో అందరిపై కేసులు పెట్టడం జరిగిందన్నారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వెనుక భాగంలో బ్రాందీ షాప్ తొలగించాలని మహిళలు ధర్నా చేస్తే నాపై కేసులు పెట్టడం జరిగిందన్నారు. వైకాపా ప్రభుత్వంలో నాపై మొత్తం తొమ్మిది కేసులు పెట్టారని ఆయన అన్నారు. పులివెందుల మున్సిపాలిటీ లోని చిన్న రంగాపురం, పెద్ద రంగాపురం, ఉల్లిమిళ్ళ తదితర గ్రామాలలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయన్నారు. గత ప్రభుత్వంలో పులివెందుల విచ్చలవిడిగా మటక జూదం నిర్వహించేవారు అన్నారు. కానీ ఇప్పుడు టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పులివెందులలో మటక, జూదం నామరూపాలు, లేకుండా చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేందుకు వైకాపా నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. పాడానిధులు కోట్ల రూపాయలు దుర్వినియోగం చేశారన్నారు. సెంట్రల్ బోలె వార్డు వ్యాపారస్తులుకు అడ్డంగా ఉందన్న వారి స్వలాభం కోసం నిర్మించారన్నారు. ఆరోజు ఇచ్చిన మాట ప్రకారం వ్యాపారస్తులు సెంటర్ బోలె వార్డుతో ఇబ్బంది ఉందంటే పగలగొట్టినందుకు మేము సిద్ధంగా ఉన్నామన్నారు. వైకాపా నాయకులు చేసిన అరాచకాలు కప్పుకునేందుకే టిడిపి నాయకుల పై బురద చల్లుతున్నారన్నారు. గత ప్రభుత్వంలో పోలీసులను ఉపయోగించుకొని అక్రమాలు చేసింది మీరు కదా అని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో తూగుట్ల సిద్దారెడ్డి, సుబ్బారెడ్డి, అంకల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బాబా, ఫయాజ్, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# కోట్ల రూపాయల ఖనిజాన్ని దోచుకున్న వ్యక్తులపై సమగ్ర విచారణ జరపాలి


ముగ్గు రాయి అక్రమ మైనింగ్ ని వెంటనే ఆపాలి..

బిజెపి కడప జిల్లా అధ్యక్షులు వంగల శశిభూషణ్ రెడ్డి



పులివెందుల : కడప జిల్లాలో ముఖ్యంగా వేంపల్లి వేముల, పెండ్లిమర్రి ,మండలాలలో వేల కోట్ల రూపాయల ముగ్గు రాయిని కొల్లగొడుతూ వారి ఆర్థిక సామ్రాజ్యాలు నెలకొల్పుకుంటూ రాజకీయాలు చేస్తున్నారు . గతంలో ఇదే వేముల మండలానికి చెందిన ఒక వ్యక్తి ఇదే విధంగా 200 కోట్ల రూపాయల ముగ్గురాయి ఖనిజాన్ని దోచుకుని ఆర్థిక సామ్రాజ్యాన్ని నిర్మించుకున్నాడు .అక్రమ గని తవ్వకాల ద్వారా వచ్చిన ఆదాయాన్ని అప్పటి ప్రభుత్వ పెద్దలకు వాటాల రూపంలో ఇచ్చుకున్నాడు .ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా మైనింగ్ కార్యకలాపాలను నిర్వహిస్తూ శాంతిభద్రతలకు భంగం కలిగిస్తున్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసం రాజకీయాలు చేయకుండా అక్రమార్జన కోసం రాజకీయాలు ఉపయోగించుకుంటునారు గత ప్రభుత్వంలో తనకున్న కొద్దిపాటి విస్తీర్ణంలో మైనింగ్ సమాంతరంగా ఇతరుల అనుమతులు లేని మైనింగ్ లోకి చొరబడి ఖరీదైన 200 కోట్ల రూపాయల ఖనిజాన్ని దోచుకున్న వ్యక్తిపై సమగ్ర విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని బిజెపి డిమాండ్ చేస్తున్నది .అదేవిధంగా ప్రస్తుతం కూడా కూటమి ప్రభుత్వంలోని వేముల మండలానికి చెందిన కొందరు నాయకులు అదే విధానాన్ని పాటిస్తూ కోట్లు కొల్లగొట్టాలని ప్రయత్నంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొస్తున్నారు . అధికారులు చూసి చూడక పోవడం వల్ల ఈ వ్యవహారాలన్నీ కూడా సాగుతున్నాయి. కావున అధికారులు ఇప్పటికైనా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని లేనియెడల ప్రజలతో కలిసి ప్రజా ఉద్యమం చేయటంలో వెనకడుగు వేయబోమని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సాంస్కృతిక శాఖ కన్వీనర్ భాను ప్రకాష్ , అసెంబ్లీ కన్వీనర్ తేరా మహేశ్వర్ రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు చంద్రమోహన్ రెడ్డి ,పులివెందుల మండల అధ్యక్షుడు వై .నవీన్ , విష్ణు ,కిసాన్ మోర్చాఉపాధ్యక్షులు పగడాల రాజశేఖర్ పాల్గొన్నారు

# విజయవంతమైన ఐఎంఏ ఉచిత వైద్య శిబిరం
## శిబిరాన్ని సందర్శించిన మామునూరు సిఐ ఒంటేరు రమేష్.




వరంగల్ : ఖిల్లా వరంగల్ మండలం నక్కలపల్లి గ్రామంలో ఆదివారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని గ్రామ ప్రజలతోపాటు నక్కలపల్లి చుట్టుపక్కల ఇటుక బట్టీల లో పనిచేసే కార్మికులు సద్వినియోగం చేసుకున్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ బ్రాంచ్ అధ్యక్షులు డాక్టర్ నాగార్జున రెడ్డి సూచనలతో కార్యదర్శి డాక్టర్ అజిత్ మహమ్మద్ పర్యవేక్షణలో వివిధ విభాగాల ప్రత్యేక వైద్యులు చిన్నపిల్లల నుండి పెద్దల వరకు శిబిరానికి వచ్చిన వారికి పరీక్షించినారు. ఉచితంగా బిపి, చక్కెర వ్యాధి,రక్త పరీక్షలు నిర్వహించారు. అవసరమన్న వారికి ఈసీజీ తీశారు. అనంతరం ఉచితంగా ఔషధాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మామనూరు సిఐ ఒంటేరు రమేష్ హాజరై కంటి పరీక్షలు చేయించు కున్నారు. ప్రజలకు వైద్య సేవలు అందించిన వైద్యుల బృందాన్ని, ఆస్పత్రి సిబ్బందిని గ్రామ ప్రజలను వైద్య శిబిరం పెట్టినందుకు అభినందించారు. శిబిరం ముగిసిన అనంతరం ఐఎంఏ కార్యదర్శి అజిత్ మహమ్మద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరంలో 150 కి పైగా ప్రజలు వైద్య సేవలు అందుకున్నారని ఆయన తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఈ ఎన్ టీ వైద్యులు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, కంటి వైద్యులు డాక్టర్ విజయ్ కుమార్, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రేవంత్, డాక్టర్ జటాదర్, ఎముకల వైద్యులు శిరీష్, స్త్రీ వైద్య నిపుణులు మంతెన శిరీష, మానస శ్యామల, ఉచిత వైద్య శిబిరం ఆర్గనైజర్ వాల్ది రాజేందర్ ఉసిల్ల కుమార్ గ్రామ పెద్దలు ఉసిల్ల మల్లయ్య మన్నే బాబురావు సాదు రాజశేఖర్ బన్న కృష్ణ ప్రజలు పాల్గొన్నారు.



# విద్య వ్యవస్థలో నూతన వరవడి సృష్టిస్తున్న మహాత్మా గాంధీ ఇంగ్లీష్ మీడియం స్కూల్



లింగాల : కడప లో జరుగుతున్న అబాకస్, వేదిక్ మేథమాటిక్స్ నేషనల్ కంపిటిషన్స్ కు హాజరైన లింగాల మండలం వెలిదండ్ల మహాత్మా గాంధీ పాఠశాల ఇంగ్లీష్ మీడియం స్కూల్ నుండి సుమారు 53 మంది విద్యార్థులు పాల్గొంటున్నారు. విద్యా వ్యవస్థలో నూతన వరవడిని సృష్టిస్తూ, నేటి తరానికి కావాల్సిన అడ్వాన్స్ ఎడ్యుకేషన్ ను విద్యార్థులకు అందిస్తూ అబాకస్, వేదిక్ మాథ మాటిక్స్, నవోదయ ఏకలవ్య మోడల్ స్కూల్ సెంట్రల్ గవర్నమెంట్ స్కూల్ లాంటి కంపిటిషన్స్ కు విద్యార్థులను తయారు చేస్తున్నటువంటి ఏకైక విద్యా సంస్థ, అన్ని రకాల కంపిషన్స్ లో నేషనల్, ఇంటర్ నేషనల్ ఎన్నికవుతున్న ఏకైక విద్యా సంస్థ మన వేలిదండ్ల మహాత్మా గాంధీ పాఠశాల ఇంగ్లీష్ మీడియం స్కూల్ అని గర్వంగా చెపుతూ, ఇంటర్నేషనల్ కంపిషన్స్ వరకు తీసుకెలుతున్న ఏకైక విద్యా సంస్థ. అబాకస్, వేదిక్ మాథ్స్ లలో రాయలసీమ జిల్లాలలోనే ప్రపంచ చిత్ర పటంలో నిలబెట్టి జీడిఎస్ స్కూల్ విద్యార్థుల ప్రతిభను చాటి చెబుతున్న మా పాఠశాల చిన్నారులకు, విద్యార్థుల భవిషత్తును ప్రపంచ చిత్రపటం లో నిలబెడుతున్న కరెస్పాండెంట్ జి .చిన్న హరి కుమార్ మా గౌరవ ఉపాధ్యాయులు, మహిళా ఉపాధ్యాయుల కృషి అనిర్వచనీయం స్కూల్ పెట్టిన 6 ఇయర్స్ నుండి బంగారు పథకాలతో, ఏ కార్పొరేట్ స్కూల్ తో అయినా పోటీని ఇవ్వగలం అని వినమ్రముగా, గర్వముతో చెపుతున్నాము తెలిపారు

# ఎస్ఆర్ సి కన్స్ట్రక్షన్ మేనేజింగ్ డైరెక్టర్ దేవినేని వెంకటేష్ ల నూతన గృహ ప్రవేశానికి హాజరైన మంత్రులు,ఎంపి,ఎమ్మెల్యేలు

ఉరవకొండ, : మండల పరిధిలోని పెద్ద ముష్టూరు గ్రామంలో ఆదివారం దేవినేని నరసింహులు కుమారుడు ఎస్ఆర్సి కన్స్ట్రక్షన్ మేనేజింగ్ డైరెక్టర్ దేవినేని వెంకటేష్ ల నూతన గృహ ప్రవేశానికి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్,శ్రీ సత్యసాయి జిల్లా పార్లమెంటు సభ్యులు పార్థసారథి, కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు, మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు,రాప్తాడు శాసనసభ్యులు పరిటాల సునీత,రాయదుర్గం శాసనసభ్యులు కాల్వ శ్రీనివాసులు,పోలీస్ సిబ్బంది హాజరయ్యారు.ముందుగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో తో కలిసి మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక పూజలు చేశారు.ఈ నూతన గృహప్రవేశానికి జిల్లాలో ఉన్న టిడిపి నాయకులు,కార్యకర్తలు అభిమానులు,పలు పార్టీ కార్యకర్తలు,గ్రామ ప్రజలే కాకుండా చుట్టుప్రక్కల గ్రామాల నుండి వేలాది మంది ప్రజలు తరలివచ్చారు. నూతన గృహాన్ని చూసిన వారందరూ ఇంద్ర భవనంలా ఉందంటూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం
# అధ్యక్షులు అక్బర్ కు మాతృ వియోగం
### పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



వరంగల్ : కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం వర్ధన్నపేట మండల అధ్యక్షుడు మహ్మద్ అక్బర్ కు మాతృవియోగం జరిగినది. వర్ధన్నపేట మండలంలోని కట్ర్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం మండల అధ్యక్షుడు మహ్మద్ అక్బర్ మాతృమూర్తి మహ్మద్ మహబూబీ (75) ఆదివారం అనారోగ్యం కారణంగా మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, మైనారిటీ విభాగం రాష్ట్ర నాయకులు మహ్మద్ చోటు మృతురాలి స్వగృహానికి చేరుకొని భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి,సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బండారి సతీష్,నాయకులు నాంపల్లి రవీందర్,గజ్జెల సదయ్య,యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కుల్ల యాకాంతం,మహిళా నాయకురాలు తీగల సునీత,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర సురేందర్,సంజీవ,రషీద్,తదితరులు పాల్గొన్నారు.

## లింగాల హై స్కూల్ పూర్వమిత్రుల అపూర్వ కలయిక.



లింగాల : లింగాల జిల్లా పరిషత్ హైస్కూలు 1997 - 98 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం. అకాల మరణానికి గురైన తోటిమిత్రుడు గురుప్రసాద్ కుటుంబానికి లక్షరూపాయలు ఆర్థికసాయం సృష్టిలో స్నేహం ఎంతోవిలువైనదని, ఉన్నతమైనదని, ప్రపంచంలో స్నేహానికి మించిన పరమోత్కృష్టమైన స్థానం మరి ఏ బంధానికి ఉండదని లింగాల జిల్లాపరిషత్ హైస్కూల్లో 1997 - 98 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు 28 సంవత్సరాల తర్వాత, మరలా కలుసుకుని ఒకరికొకరు యోగక్షేమాలు తెలుపుకొని, తమకు చదువుచెప్పిన ఉపాధ్యాయులను గుర్తుంచుకొని, అపూర్వ సత్కారం చేయడం తమ జీవితంలో మర్చిపోలేని అనుభూతి అని విశ్రాంత వ్యాయామఉపాధ్యాయులు పెండ్యాల కృష్ణమూర్తి పేర్కొన్నారు. 1997 - 98 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఎగువలింగాల జిల్లాపరిషత్ హైస్కూల్లో ఏర్పాటుచేసిన పూర్వవిద్యార్థుల అపూర్వ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆపాఠశాల పూర్వ ఉపాధ్యాయులను అప్పటి విద్యార్థులు దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి, పూలమాలలతో ఘన సన్మానం చేసి,



గురుపూజోత్సవం నిర్వహించారు. అనంతరం తమ బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థి గురుప్రసాద్ అనారోగ్యంతో అకాలమరణం చెందడంతో, ఆకుటుంబానికి చెందిన ముగ్గురు ఆడపిల్లలకు మిత్రబృందం లక్షరూపాయలు ఆర్థిక సహాయం అందించారు. తమతో పాటు చదువుకొని మరణించిన విద్యార్థులు, దివంగత ఉపాధ్యాయుల పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈసందర్భంగా పూర్వవిద్యార్థులు తాము చదివిన పాఠశాలకు తమ వంతు సాయంగా వాటర్ ప్యూరిఫైయర్ ను వితరణగా ప్రకటించారు. తాను ఉపాధ్యాయునిగా పనిచేసిన లింగాల హైస్కూల్ కు రిటైర్డ్ పిఈ టి పెండ్యాల కృష్ణమూర్తి బీరువాను బహుమతిగా అందజేశారు. అనంతరం సుదీర్ఘకాలం తర్వాత కలుసుకున్న పూర్వవిద్యార్థులు అప్పటి కాలమాన పరిస్థితులను, మధురజ్ఞాపకాలను, తీపిగుర్తులను ఉపాధ్యాయులతో గడిపిన రోజులను, స్నేహస్మృతులను గుర్తు చేసుకుంటూ, ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. అనంతరం విందుకార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గురుసత్కారం అందుకున్న వారిలో విశ్రాంత ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, రామసుబ్బారెడ్డి, లక్ష్మీకాంతమ్మ, ఉపాధ్యాయులు భారతి, పురుషోత్తమరెడ్డి దంపతులు, బాబయ్య దంపతులు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో 1997- 98 ఎస్ఎస్సి బ్యాచ్ లింగాల జిల్లా పరిషత్ హైస్కూల్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీరామ హుడ్స్,హార్డ్వేర్ ప్రారంభం
### సంస్థ యజమాని అఖిల్ సాయి దత్త..



కడప : కాలానికి అనుగుణంగా ఇంటికి సంబంధించిన కొత్త కొత్త డిజైన్లతో అన్ని రకముల ప్లే వుడ్స్, హార్డ్వేర్ వస్తువులతో శ్రీరామ్ వుడ్స్ హార్డ్వేర్ లో లభించునని అధినేత అఖిల్ సాయి దత్త తెలిపారు. కడప నగరంలోని వై జంక్షన్ దగ్గర ఓం శాంతి నగర్ మెయిన్ రోడ్డు లో శ్రీరామ్ ప్లేహుడ్ హార్డ్వేర్ షాపును శుక్రవారం ప్రారంభించామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ ప్లైవుడ్ అన్ని రకాల వస్తువులతో పాటు సీట్లు గాని హార్డ్వేర్ ఐటమ్స్ అన్ని ఇంటికి సంబంధించి ఫెవికాల్ వంటి వస్తువులు సరసమైన రేట్లకే అందించబడునని ఆయన తెలిపారు. నాణ్యమైన వస్తువులతో పాటు సరసమైన ధరలకే అందించడమే మా షాపు లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగానందం, శీను, రవి, నరేష్, రమణ, మహమ్మద్ పాల్గొన్నారు..

## పలు కుటుంబాలను
## పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మొలుగురి



పరకాల : పరకాల పట్టణానికి చెందిన మున్సిపల్ వైస్ చైర్మన్ రేగురి విజయపాల్ రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి, బొచ్చు సాల్మన్ తల్లి బొచ్చు కోమరమ్మ, పసుల శ్రీనివాస్ తల్లి పసుల రాధ, సోద దత్తు లు ఇటీవల మృతి చెందగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగురి బిక్షపతి. వారితో పాటు పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, దుబాసి వెంకట స్వామి,దార్న వేణుగోపాల్ తదితరులు ఉన్నారు.

## కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి ని
# దర్శించుకున్న రేవూరి ప్రకాశ్ రెడ్డి



పరకాల : హనంకొండ జిల్లా పరకాల నియోజక వర్గం గీసుగొండ మండలం కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామిని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి దర్శించుకుని, ప్రత్యేక పూజలను నిర్వహించారు.పరకాల నియోజకవర్గ ప్రజల పైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు ఉండాలని కోరారు. అనంతరం ఆలయ చుట్టు పరిసరాలను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించి, రానున్న జాతర ఏర్పాట్ల పై సమీక్షించారు.

# 28 యేండ్ల తర్వాత లింగాల పూర్వమిత్రుల ఆపూర్వ కలయిక.

**లింగాల జిల్లా పరిషత్ హైస్కూలు1997 - 98 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం.**

**అకాల మరణానికి గురైన తోటిమిత్రుడు గురుప్రసాద్ కుటుంబానికి లక్షరూపాయలు ఆర్థికసాయం**





లింగాల : సృష్టిలో స్నేహం ఎంతోవిలువైనదని, ఉన్నతమైనదని, ప్రపంచంలో స్నేహానికి మించిన పరమోత్కృష్టమైన స్థానం మరి ఏ బంధానికి ఉండదని లింగాల జిల్లాపరిషత్ హైస్కూల్లో 1997 - 98 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు 28 సంవత్సరాల తర్వాత, మరలా కలుసుకుని ఒకరికొకరు యోగక్షేమాలు తెలుపుకొని, తమకు చదువుచెప్పిన ఉపాధ్యాయులను గుర్తుంచుకొని, అపూర్వ సత్కారం చేయడం తమ జీవితంలో మర్చిపోలేని అనుభూతి అని విశ్రాంత వ్యాయామఉపాధ్యాయులు పెండ్యాల కృష్ణమూర్తి పేర్కొన్నారు.1997 - 98 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఎగువలింగాల జిల్లాపరిషత్ హైస్కూల్లో ఏర్పాటుచేసిన పూర్వవిద్యార్థుల అపూర్వ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆపాఠశాల పూర్వఉపాధ్యాయులను అప్పటి విద్యార్థులు దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి, పూలమాలలతో ఘన సన్మానం చేసి, గురుపూజోత్సవం నిర్వహించారు. అనంతరం తమ బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థి గురుప్రసాద్ అనారోగ్యంతో అకాలమరణం చెందడంతో, ఆకుటుంబానికి చెందిన ముగ్గురు ఆడపిల్లలకు మిత్రబృందం లక్షరూపాయలు ఆర్థిక సహాయం అందించారు. తమతో పాటు చదువుకొని మరణించిన విద్యార్థులు, దివంగత ఉపాధ్యాయుల పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈసందర్భంగా పూర్వవిద్యార్థులు తాము చదివిన పాఠశాలకు తమ వంతు సాయంగా వాటర్ ప్యూరిఫైయర్ ను వితరణగా ప్రకటించారు. తాను ఉపాధ్యాయునిగా పనిచేసిన లింగాల హైస్కూల్ కు రిటైర్డ్ పిఈ టి పెండ్యాల కృష్ణమూర్తి బీరువాను బహుమతిగా అందజేశారు. అనంతరం సుదీర్ఘకాలం తర్వాత కలుసుకున్న పూర్వవిద్యార్థులు అప్పటి కాలమాన పరిస్థితులను, మధురజ్ఞాపకాలను, తీపిగుర్తులను ఉపాధ్యాయులతో గడిపిన రోజులను, స్నేహస్మృతులను గుర్తు చేసుకుంటూ, ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. అనంతరం విందుకార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గురుసత్కారం అందుకున్న వారిలో విశ్రాంత ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, రామసుబ్బారెడ్డి, లక్ష్మీకాంతమ్మ, ఉపాధ్యాయులు భారతి, పురుషోత్తమరెడ్డి దంపతులు, బాబయ్య దంపతులుఉన్నారు.

# బ్రిటీష్ వారి అరాచకాలకు ఎదురు నిలబడ్డ ధీరుడు వడ్డే ఓబన్న

**నేటి తరం యువత ఆయన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి**

**పేరూరులో వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే పరిటాల సునీత**

**వడ్డెర్లకు మొదటి నుంచి ప్రాధాన్యం ఇచ్చింది టీడీపీనే**

**ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించింది కూడా ఈ ప్రభుత్వమే**











పేరూరు : బ్రిటిష్ వారి ఆగడాలు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన రేనాటి యోధుడు వడ్డే ఓబన్న అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం పేరూరులో తొలి స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ పండుగ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడు అంజినప్ప పాల్గొన్నారు. ముందుగా గ్రామానికి వచ్చిన పరిటాల సునీతకు వడ్డెర కులస్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం భారీ ఊరేగింపు చేపట్టారు. వడ్డెర మహిళలతో పాటు ఎమ్మెల్యే సునీత కూడా కళశం ఎత్తుకుని ఊరేగింపులో పాల్గొన్నారు. ఆ తర్వాత రేనాటి యోధుడు వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఆవిష్కరించారు. విగ్రహం వద్ద శిలాఫలకాన్ని కూడా ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ మొదటి తరం స్వాతంత్ర సమరయోధుడుగా పేరుగాంచిన వడ్డే ఓబన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి సైనిక అధ్యక్షుడిగా పని చేస్తూ రైతులపై బ్రిటిష్ వారు విధించిన పన్నులకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ప్రతిఘటించి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల కోసం పని చేశారన్నారు. బ్రిటీష్ వారితో జరిపిన పోరాటంలో 39ఏళ్ల వయసులోనే వీర మరణం పొందారన్నారు. ఇంతటి గొప్ప నాయకత్వ, పోరాట పటిమ ఉన్న వడ్డే ఓబన్న గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. నేటితరం యువత ఇలాంటి గొప్ప వీరులను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఇలాంటి స్వాతంత్ర సమరయోధుని విగ్రహాన్ని పేరూరులో ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ విగ్రహ ఏర్పాటులో దాతలను, నిర్వాహకులను ఆమె అభినందిచారు. వడ్డెర్లకు మొదటి నుంచి రాజకీయ ప్రాధాన్యం కల్పించింది తెలుగుదేశం పార్టీనేనన్నారు. వడ్డే ఓబన్న జయంతిని కూడా అధికారికంగా నిర్వహించింది ఈ ప్రభుత్వమేనన్నారు. వడ్డెర్లు రాజకీయ, ఆర్థికంగా, సామాజికంగా మరింత ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత ఆకాంక్షించారు.

# సామాన్యుల నడ్డి విరిచిన కేంద్ర బడ్జెట్

**కడప ఉక్కు పరిశ్రమకి బడ్జెట్ కేటయింపులో అన్యాయం**

**ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జయవర్ధన్..**




కడప : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ సామాన్యులకు అందని ద్రాక్ష లాగా వుందని, నిత్యావసరాల ధరలు పెంచి కార్పొరేట్ బడ్జెట్ గా అవతరించిందని ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయవర్ధన్ వాపోయారు. ఆదివారం కడప నగరంలోని ఓం శాంతి నగర్ ఫార్వార్డ్ బ్లాక్ పార్టి కార్యాలయం లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఉద్యోగాల వూసే లేదని, ఉద్యోగాలు భర్తీ చేయకుండా ఆర్థిక అభివృద్ధి చెందాలంటే అసాధ్యమని వారు వాపోయారు. దేశంలో నిరుద్యోగుల సంఖ్య రోజుకి పెరిగిపోతున్న కూడా మోడీ సర్కార్ పట్టి పట్టినట్లు వివరించడం దారుణం అన్నారు. సామాన్యులకు నిత్యవసరాలు ధరల పెంచి జీవన పరిస్థితిని క్లిష్టంగా మార్చారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో పేదరికం పెరిగిపోతుందని, పేదరిక నిర్మూలనకు కృషి చేయకుండా కార్పొరేట్ శక్తులకు తొత్తుగా వ్యవహరించే బడ్జెట్ అని ఆవేదన వ్యక్తం చేశారు. రూపాయి విలువ పడిపోయిందని , దేశంలో ఆర్థిక వ్యవస్థ పతనానికి దారి తీసే విధంగా నరేంద్ర మోడీ సర్కార్ బడ్జెట్ కేటాయింపు చాలా దారుణమన్నారు. కేంద్ర బడ్జెట్లో పునర్ విభజన చట్ట ప్రకారము కడప ఉక్కు పరిశ్రమకు కేటాయించాల్సిన నిధులు కేటాయించకపోవడం చాలా దారుణమన్నారు. కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మించాలని గతంలో బిజెపి నాయకులు సీఎం రమేష్, టిడిపి నాయకులు బీటెక్ రవి గారు అమర నిరాహార దీక్ష చేశారని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో " కడప ఉక్కు" పై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంపై కేంద్రని నిలదియకుండ ఏమి చేస్తున్నారని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కడప ఉక్కు పరిశ్రమపై చిత్తశుద్ధితో బడ్జెట్ కేటాయించి, అదేవిధంగా కడప బెంగళూరు రైల్వే పనులను పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో అఖిల భారత అగ్రగామి మహిళా సమితి రాష్ట్ర కోకన్వీనర్ సుబ్బమ్మ, హిమబిందు, అఖిల భారత విద్యార్థి బ్లాక్ రాయలసీమ కన్వీనర్ సగిలి రాజేంద్రప్రసాద్ , సుమంత్ పాల్గొన్నారు...

# ఫీజు రియంబర్స్ మెంట్ పై మాట్లాడే అర్హత వైసిపి పార్టీకి లేదు

**ఫీజు పోరు కాదు ఉనికి పోరు అని పెట్టుకుంటే బాగుంటుంది..**

**కడప జిల్లా టీఎన్ఎస్ఎఫ్**



కడప : గత ప్రభుత్వంలో డిగ్రీ, పీజీ విద్యార్థులను దగా చేసి తాను పెట్టిన బకాయిలపై తానే ఆందోళనకు పిలుపునివ్వడం హాస్యాస్పదంగా ఉందని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్ పేర్కొన్నారు. ఆదివారం కడప ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తిరుమలేష్ మాట్లాడుతూ విద్యార్థులు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల పైన వైసిపి నాయకులు ఆందోళనలకు పిలుపునివ్వడం చూస్తా ఉంటే "దొంగే దొంగ అని అరిచాడు" అన్న సామెత గుర్తు చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పెట్టింది జగనే తాను పెట్టిన బకాయిలపై తానే ఆందోళనలకు పిలుపునివ్వడం సిగ్గుచేటన్నారు. వైసిపి నాయకులందరూ ఫీజు పోరులో జగన్ ఐదేళ్లలో పెట్టిన బకాయిల కుప్ప గురించి వివరించాలన్నారు. ఎలాంటి ఆవంతరాలు లేకుండా కళాశాలల అకౌంట్లో నేరుగా ఫీజులు చెల్లించే విధానాన్ని మార్చి తల్లుల ఖాతాలోనికి అంటూ తన ఓటు బ్యాంకు రాజకీయాల కోసం సకాలంలో వేయక బకాయిలు పెట్టి విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న వ్యక్తి జగన్ రెడ్డి అని గుర్తు చేశారు. వైసిపి నాయకులు ఉనికి కోసం పేటీఎం బ్యాచ్ ని కలుపుకొని దొంగ పోరులను ప్రజలు విద్యార్థులు నమ్మడానికి సిద్ధంగా లేరన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేస్తూ వారికి అండగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉన్నారని గుర్తు చేశారు. 2014 -19 టిడిపి పాలనలో ఏటా 16 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ఇస్తే గత జగన్ రెడ్డి పాలనలో కేవలం 9 లక్షల మందికి మాత్రమే అది కూడా విడతల వారీగా అందించి 7 లక్షల మంది పేద విద్యార్థులను మోసగించి ఇంకా సిగ్గు లేకుండా మాట్లాడతారా అని హెచ్చరించారు. ఉనికి కోసం వైసిపి చేసిన రైతు పోరు ఫ్లాప్ అయిన జగన్ కు బుద్ధి రాక ఫీజు పోరు అని కొత్త డ్రామాకు తెర లేపారు అది కూడా అట్టర్ ఫ్లాప్ అవుతుందన్నారు. ప్రజలు ఛీ కొట్టిన సిగ్గు లేకుండా దుష్ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. వైసిపి పేటీఎం బ్యాచ్ కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తే తాము ఆధారాలతో అక్కడికి వచ్చి వాస్తవాలను వివరిస్తామని తెలిపారు. వైసిపి నేతలకు సిగ్గు శరం ఉంటే జగన్ కు వ్యతిరేకంగా పోరు బాట కార్యక్రమం చేసి జగన్ ఇంటి ముందు ధర్నా చేయాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి హమీద్, జిల్లా నాయకులు అమృత్, బిల్లా నవీన్, హరి, సుమంత్, ఆసిఫ్, పవన్ పాల్గొన్నారు.

## మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు
## రావడం బడుగులకు దక్కిన గౌరవం

**తెలంగాణ మాదిగల జర్నలిస్టుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి కోడెపాక భాస్కర్.**



పరకాల : మూడు దశాబ్దాలుగా అలుపెరగకుండా సామాజిక న్యాయం కోసం పోరాటం చేస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించడం అభినందనీయమని, ఇది మందకృష్ణ మాదిగకే కాకుండా బడుగులకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామని కోడెపాక భాస్కర్ తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నారు. కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎత్తిన జెండా దించకుండా తను నమ్మిన సిద్ధాంతం కోసం కడదాకా పోరాడుతున్న మందకృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ ప్రకటించడం అంటే ఇది సామాజిక ఉద్యమాలు చేస్తున్న వారికి మరింత ప్రోత్సహించే విధంగా భవిష్యత్ తరాలకు ఆదర్శవంతంగా నిలిచే విధంగా ఉండడం కోసమే ఇలాంటి అత్యున్నత పురస్కారమైన పద్మశ్రీ అవార్డు ఇచ్చి గౌరవించడం ఎంతో సంతోషకరమన్నారు. మందకృష్ణ మాదిగకు ఈ పురస్కారాన్ని ప్రకటించిన భారత ప్రధాని నరేంద్ర మోడీకి, కేంద్ర ప్రభుత్వానికి కోడెపాక భాస్కర్ తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృతజ్ఞతలు తెలిపారు.

## మల్లిక మిర్చి రకం తోటను సందర్శించిన రైతులు




పరకాల : వంగపల్లి గ్రామము కమలాపురం మండలం హనుమకొండ జిల్లా లో దొణికల నరేష్ తనకున్న ఒక్క ఎకరం భూమిలో యునిసెమ్ అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ బెంగళూరు కంపెనీ హైబ్రీడ్ మిరప రకం "మల్లిక "మిర్చి విత్తనం నాటిగా ఇట్టి తోట బాగా ఏపుగా పెరిగి మొదటి క్రాప్ రెండవ క్రాప్ కాసి మూడవ క్రాప్ పిందలు పూత తో వున్నది ఇట్టి తోటను 300 మంది రైతులు సందర్శించి రైతును విత్తనాల గురించి అడిగి తెలుసుకున్నారు. రైతు మల్లిక మిర్చి విత్తనం మా గ్రామములో గత రెండు సంవత్సరాల నుండి పెడుతున్నారు అని వేరు కుళ్ళు, కుచ్చు తెగుళ్లు, నల్లిని తట్టుకొని చిక్కటి క్రాప్ కాసింది అని దాదాపు ఒక్క ఎకరంలో 35ు40 క్వింటాళ్ల దిగుబడి వచ్చేవిదంగా ఉన్నదని రైతు తన మాటల ద్వారా వచ్చిన రైతులకు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమములో కంపెనీ ఏరియా మేనేజర్ రాంబాబు . కంపెనీ డిస్ట్రిబ్యూటర్ మణికంఠ ట్రేడర్స్ పరకాల యజమాని శ్రీరామ్ రవీందర్. కంపెనీ సేల్స్ అఫీసర్ అనిల్. కంపెనీ ఎఫ్ ఏ కమలాకర్. వంగపల్లి. మర్రిపెల్లి. మర్రిపెల్లి గూడెం. పంగిడిపెల్లి. నేరేళ్ల. గుండెడు. కమలాపురం. లక్మాజిపల్లి రైతులు పాల్గొన్నారు.

# ఓట్లు మావి సీట్లు మీ వా బీసీల దమ్ము ఎంటో చూపిస్తాం

- మత్స్యశాఖ చైర్మన్ గుండెబోయిన బిక్షపతి

- అగ్రవర్ణాల అణిచివేతకు తిరుగుబాటు మొదలైంది




ఆత్మకూర్ : హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలో అగ్రవర్ణాల అణిచివేతకు బీసీల తిరుగుబాటు మొదలైంది మా దమ్ము ఏంటో చూపిస్తామని ఆత్మకూర్ మత్స్యశాఖ చైర్మన్ గుండెబోయిన బిక్షపతి అన్నారు. ఆత్మకూరు మండల కేంద్రంలోని మత్స్యశాఖ కార్యాలయంలో బీసీల ఐక్యత ర్యాలీని మత్స్యశాఖ చైర్మన్ ప్రారంభించారు. వరంగల్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో జరిగే బీసీ సభలో పాల్గొనేందుకు వేలాది మంది ఆత్మకూరు మండలం నుంచి తరలి వెళ్తున్నామని బీసీ గర్జన చూసిన అగ్రవర్ణాల గుండెల్లో గుబులు పుట్టిస్తా మన్నారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల నుండి వార్డ్ మెంబర్ నుండి ప్రతి పదవికి పార్టీలకు అతీతంగా బీసీలను గెలిపించుకుంటా మన్నారు. అగ్రవర్ణాల అణచి వేతలకు బీసీల తిరుగుబాటు మొదలైందని వారికి గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైంది ఎన్ని జిమ్మిక్కులు చేసినా అగ్ర వర్ణాలను గెలవ కుండా చూస్తామన్నారు. గత 70 సంవత్సరాల నుంచి అగ్రవర్ణాలు బీసీలను ఆర్థికంగా రాజకీయంగా అణిచివేస్తూ దాడులు దౌర్జన్యాలు చేస్తున్నారన్నారు. బీసీ గర్జనతో బీసీల ఐక్యతతో అగ్రవర్ణాలకు మా బీసీల దమ్ము సత్తా చూపిస్తామన్నారు. ఈ ర్యాలీలో పార్టీలకు అతీతంగా మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు, బిసి ఐక్యవేదిక, బీసీ సంఘాలన్నీ తరలారు. బీసీలంతా ఐక్యతగా ఉంటే అగ్రవర్ణాలు ఏమి చేయలేవు అన్నారు. ఈ ర్యాలీలో భారీ సంఖ్యలో బీసీ గర్జనకు వెళ్తున్నామని అన్నారు.

# మునిసిపల్ చైర్మన్ ఎన్నిక నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించిన, డిఆర్ఓ .. విజయ సారథి.



హిందూపురం, : హిం దూపురం పురపాలక సంఘం చైర్మన్ ఎన్నికకు సంబంధించి ఏర్పాట్లను ఆదివారం ప్రి సేడింగ్ అధికారి, పెనుగొండ ఆర్డిఓ ఆనంద్ కుమార్ తో కలిసి డిఆర్ఓ విజయ సారధి పురపాలక సంఘ కార్యాలయంలో ఏర్పాట్లను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా మొత్తం సభ్యులు ఎంతమంది ఉన్నారు, సభకు హాజరవుతున్న ఎంపీ, ఎమ్మెల్యేలకు సీట్ల కేటాయింపు తదితర అంశాలను కౌన్సిల్ హాల్ లో పరిశీలన చేశారు. అదేవిధంగా పోలీసు అధికారులతో తగిన బందోబస్తు గురించి అడిగి తెలుసుకున్నారు. సోమవారం జరిగే చైర్మన్ ఎన్నిక ప్రశాంతంగా సజావుగా జరిగే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. ప్రొసీడింగ్ అధికారి, మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులకు కౌన్సిల్ హాల్ లో అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ పరిశీలనలో మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మోహన్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఉధ్యానశాఖ సమావేశం కార్యక్రమానికి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ని ఆహ్వానించిన అధికారులు.



: ఈ నెల అనగా ఫిబ్రవరి 5వ తేదీన అనంతపురం నగరంలోని ఫంక్షన్ హాల్ నందు జరుగుచున్న (హార్టికల్చర్ కాన్క్లేవ్) ఉధ్యానశాఖ సమావేశం కార్యక్రమానికి రాప్తాడు శాసనసభ సభ్యురాలు పరిటాల సునీతమ్మ ని ఆ శాఖ అధికారులైన పిడి రఘునాథ రెడ్డి , ఏపిడి ఫిరోజ్ ఖాన్ , జిల్లా హార్టికల్చర్ అధికారి నరసింహా రావు , హార్టికల్చర్ అధికారి రత్న కుమార్ తదితరులు వెంకటాపురంలోని నివాసంలో కలసి ఆహ్వానించడం జరిగింది.

# డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా




అనంతపురం : జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాలతో అనంతపురం నాల్గవ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా.. సి.ఐ కనుమూరి సాయినాథ్ పర్యవేక్షణలో పోలీసు సిబ్బంది వెళ్లి స్థానిక ప్రసన్నాయపల్లి రైల్వే స్టేషన్, ఆదర్శనగర్ , శ్రీనగర్ కాలనీ, తదితర ప్రదేశాలలో డ్రోన్లు ఆపరేట్ చేశారు గ్యాంబ్లింగ్, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై ప్రత్యేక నిఘా కొనసాగించిన పోలీసులు.

# ఈనెల 3వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.



అనంతపురం, : ఈనెల 03వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# శాప్ కమిటీ చైర్మెన్ అనిమిని రవి నాయుడు కి శుభాకాంక్షలు తెలిపిన

## జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి శిరిశాల రాంబాబు



అనంతపురం అర్బన్, : అనంతపురం నగరానికి విచ్చేసిన శాప్ కమిటీ చైర్మెన్ అనిమిని రవి నాయుడు మా ప్రియతమ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ సమక్షంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు శాప్ కమిటీ చైర్మెన్ అనిమిని రవి నాయుడు ని కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేసిన అనంతపురం జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి శిరిశాల రాంబాబు

# ప్రజాదర్బార్ లో వినతులను స్వీకరించిన మంత్రి



ఉరవకొండ, : ఉరవకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ప్రజాదర్బార్ లో రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఉరవకొండ నియోజకవర్గంతో పాటు, జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆయనకు వినతులను అందించారు. వాటిని పరిశీలించి, పరిష్కారానికి చొరవ చూపుతామని మంత్రి పయ్యావుల కేశవ్ ప్రజలకు భరోసా ఇచ్చారు.

# వైసీపీ బలోపేతంలో మీ పాత్ర కీలకం.

యువజన విభాగం ఓ సైన్యంలా పని చేయాలి.

కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి.

కేసులు, బెదిరింపులకు ఎవరూ భయపడొద్దు.

ఎవరికి ఇబ్బంది వచ్చినా పార్టీ తోడుగా ఉంటుంది

వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ

యువజన విభాగం నాయకుల ఆత్మీయ సమావేశం

ఫిబ్రవరి 5న చేపట్టే 'ఫీజు పోరు' పోస్టర్లు ఆవిష్కరణ



అనంతపురం, : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో యువజన విభాగం కీలక పాత్ర పోషించాలని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని గుత్తి రోడ్డులో ఉన్న కనకదాస కళ్యాణ మండపంలో వైసీపీ యువజన విభాగం నేతల ఆత్మీయ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన అనంత వెంకటరామిరెడ్డి.. వైసీపీ బలోపేతంపై



వారికి దిశానిర్దేశం చేశారు. వైసీపీ ఆవిర్భావం తర్వాత వైఎస్ జగన్ ఎదుర్కొన్న కష్టాలను వివరించారు. ప్రతిపక్షంగా ఉన్నప్పుడు యువజన విభాగం ఎలాంటి పాత్ర పోషించిందో తెలియజేశారు. అధికారంలోకి వచ్చాక ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. యువత అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదని తెలియజేశారు. వైసీపీ హయాంలో గతంలో ఏ ప్రభుత్వం అమలు చేయని విధంగా మేనిఫెస్టోను అమలు చేశామని గుర్తు చేశారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు అవుతున్నా ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేదన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పోరాటాలు చేయడానికి ఎవరూ భయపడొద్దని తెలిపారు. అధికార పార్టీ నేతల బెదిరింపులు, అక్రమ కేసులపై కలిసికట్టుగా పోరాటం చేద్దామన్నారు. మనలో ఎవరికి ఇబ్బంది వచ్చినా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని చెప్పారు. సోషల్ మీడియాను సమర్థవంతంగా వాడుకుని ప్రజలను చైతన్యం చేయాలన్నారు. ఒక రాజకీయ పార్టీగా వైఎస్ఆర్‌సీపీ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల పక్షానే నిలుస్తుందని స్పష్టం చేశారు. ఇప్పటికే రైతు సమస్యలు, విద్యుత్ చార్జీల పెంపుపై పెద్ద ఎత్తున ఆందోళనలు చేశామని, ఎవరూ ఊహించని విధంగా స్పందన వచ్చిందన్నారు. ఫిబ్రవరి 5వ తేదీన విద్యార్థుల సమస్యలపై నిర్వహించే 'ఫీజు పోరు'కు పెద్ద ఎత్తున యువత తరలిరావాలని పిలుపునిచ్చారు. యువజన విభాగం నాయకులు కళాశాలలకు వెళ్లి కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అన్యాయాలను తెలియజేయాలన్నారు. వైసీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ మాట్లాడుతూ చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటబాట పడదామని పిలుపునిచ్చారు. అన్ని నియోజకవర్గాల్లో యువజన విభాగం కమిటీలు త్వరలోనే పూర్తవుతాయన్నారు. ఎక్కడికక్కడ ప్రజల సమస్యలను, కూటమి నేతలు ఇచ్చిన వాగ్దానాలను గుర్తు చేస్తూ ఆందోళన చేయడానికి సిద్ధం కావాలన్నారు. ఫిబ్రవరి 5వ తేదీన జరిగే ఫీజుపోరుకు అందరూ సమాయత్తం కావాలని తెలిపారు. అనంతరం ఫీజు పోరుకు సంబంధించి పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో యువజన విభాగం అనంతపురం, గుంతకల్లు, కళ్యాణదుర్గం, రాయదుర్గం అసెంబ్లీ నియోజకవర్గాల అధ్యక్షులు శ్రీనివాస్ దత్తా, అబ్దుల్ బషీద్, తలారి చరణ్, రవి, వైసీపీ యువజన విభాగం నాయకులు సురేష్, లోకనాథ్‌రెడ్డి, బుల్లె జగదీష్, వినీత్, మణికంఠ రాయల్, కిరణ్, చంద్రశేఖర్, బిల్లే నాగార్జున, మైను, సాకే కుమార్ పాల్గొన్నారు.

# చంద్రబాబు పేరు చెబితే గుర్తొచ్చేది,

నారా వారి 'వంచన పథకం'!!?

లోకేష్ గారూ.. ఏటా జాబ్ కేలండర్ ఏదీ?

జనవరి పోయి.. ఫిబ్రవరి కూడా వచ్చేసింది!

'గోపాల్ అండ్ కో కేలండర్'లో జనవరిలో 31 రోజులే

'చంద్రబాబు అండ్ కో కేలండర్'లో రోజులెక్కువున్నాయా?

బాప్ ఏక్ నంబర్.. బేటా దస్ నంబర్ అనేలా బాబు, లోకేష్ తీరు

డీఎస్సీ ఫైల్‌పై తొలి సంతకాలు చేసి 7 నెలల 22 రోజులు

అప్పుడూ..ఇప్పుడూ లోకేష్‌కి మాత్రమే మంత్రి ఉద్యోగం..!

జగన్ హయాంలో 2 లక్షల 31 వేల శాశ్వత ఉద్యోగాలు భర్తీ

ఒకే నోటిఫికేషన్‌తో 1.25 లక్షల పోస్టులు భర్తీ చేసిన చరిత్ర ఎవరికైనా ఉందా?

2014, 2018 డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేసిందీ వైఎస్ జగనే

16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయడానికి నెలలు నెలలు కావాలా?

జాబ్ కేలండర్ ప్రకటించకపోతే యువత సత్తా చూపిస్తాం

వైసీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్ర.




అనంతపురం, : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పేరు చెబితే ఒక్క పథకమైనా గుర్తొస్తుందా అని అంతా అంటుంటారు. ఎందుకు రాదు? చంద్రబాబు ఎప్పుడు అధికారంలో ఉన్నా సజావుగా అమలు చేసే పథకం ఒకే ఒక్కటి.. అదే నారా వారి వంచన పథకం" అంటూ వైసీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ ఎద్దేవా చేశారు. ఆదివారం గుత్తి రోడ్డులోని కనకదాస కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా జాబ్ కేలండర్‌పై 2024 ఎన్నికలకు ముందు యువగళం పాదయాత్రలో నారా లోకేష్.. సీఎంగా ప్రమాణ స్వీకరం చేశాక చంద్రబాబు మాట్లాడిన వీడియోలను ప్రదర్శించారు. చంద్రబాబు, లోకేష్‌ల మాటలు వింటే బాప్ ఏక్ నంబర్.. బేటా దస్ నంబర్ అనేలా ఉన్నాయన్నారు. "ఈ రోజు తేదీ 2025 ఫిబ్రవరి 2.. ఇదిగో మా దగ్గరున్న ఈ 'గోపాల్ అండ్ కో' క్యాలెండర్.. ఇది 110 ఏళ్ల నుంచి వస్తోంది. ఇందులో జనవరి నెలలో 31 రోజులే ఉన్నాయి. మరి.. లోకేష్ దగ్గర 'చంద్రబాబు అండ్ కో' క్యాలెండర్ ఉందేమో? అందులో ఏమైనా జనవరిలో రోజులు ఎక్కువున్నాయా?" అంటూ క్యాలెండర్ చూపుతూ చురకలంటించారు.

## -అప్పుడూ..ఇప్పుడూ లోకేష్‌కే మంత్రి ఉద్యోగం

2014 ఎన్నికల సమయంలో టీడీపీ మేనిఫెస్టోలో యువతకు అనేక హామీలు ఇచ్చారని సాకే చంద్రశేఖర్ తెలిపారు. అప్పట్లో ఏ ఊరిలోకి వెళ్లినా గోడలపై 'జాబు రావాలంటే బాబు రావాలి' అంటూ స్లోగన్స్ కనిపించేవన్నారు. ఒక వేళ జాబు ఇవ్వకపోతే నెలకు రూ.2 వేలు నిరుద్యోగ భృతి ఇస్తా అంటూ ఊదరగొట్టారని మండిపడ్డారు. తీరా 2014లో అధికారంలోకి వచ్చాక నిరుద్యోగులకు టోకరా పెట్టారని, ఇంటికో ఉద్యోగమూ లేదు.. రూ.2 వేల నిరుద్యోగ భృతీ లేదని విమర్శించారు. ఆ రోజు ఉద్యోగం ఎవరికైనా వచ్చిందంటే అది వార్డు మెంబర్‌గా కూడా గెలవని లోకేష్‌కేనని.. ఏకంగా ఎమ్మెల్సీ చేసి మంత్రిని చేశారన్నారు. ఇక 2024 ఎన్నికల ముందు యువగళం పాదయాత్రలో కూడా లోకేష్ మాట్లాడుతూ ఏటా జనవరి 1వ తేదీన జాబ్ క్యాలెండర్ ఇస్తామన్నారు. డేట్, టైం రాసుకో.. పారిపోయే బ్యాచ్ కాదంటూ ఊగిపోయారని చెప్పారు. ఎన్ని ఉద్యోగాలు, ఎప్పుడు పరీక్షలు, ఎప్పుడు ఇంటర్వ్యూలు, ఎప్పుడు ఆఫర్ లెటర్లు ఇస్తామో 2025 జనవరి ఫస్టునే ప్రకటిస్తామన్నారు. ఇప్పుడు జనవరి పోయి ఫిబ్రవరి వచ్చిందని.. ఏవీ ఉద్యోగాలు? ఎప్పుడు పరీక్షలు? ఎప్పుడు ఇంటర్వ్యూలు? ఆఫర్ లెటర్లు ఎప్పుడిస్తారు? అంటూ ప్రశ్నించారు. 2014లో అయినా.. 2024లో అయినా ఫస్ట్ ఉద్యోగం వచ్చింది ఎవరికయ్యా అంటే అది లోకేష్‌కు మంత్రి ఉద్యోగమేనని అన్నారు.

## -తొలి సంతకం చేసి 7 నెలల 20 రోజులు

2024 జూన్ 13వ తేదీన చంద్రబాబు సీఎంగా బాధ్యతలు చేపట్టి తొలి సంతకం మెగా డీఎస్సీ ఫైల్‌పై పెట్టారని సాకే చంద్ర గుర్తు చేశారు. నారా లోకేష్ కూడా 2024 జూన్ 25వ తేదీన విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్నాక తొలి సంతకం చేసింది కూడా డీఎస్సీ ఫైల్ మీదేనని చెప్పారు. తండ్రీకొడుకులిద్దరూ డీఎస్సీ ఫైల్‌పై సంతకాలు చేసి ఈ రోజుకు సరిగ్గా.. 7 నెలల 20 రోజులన్నారు. ఇన్ని రోజులు గడిచినా మీరు పెట్టిన తొలి సంతకమే అమల్లోకి రాకుంటే ఎలాగని ప్రశ్నించారు. కేవలం 16 వేల డీఎస్సీ పోస్టులు భర్తీ చేసేందుకు చంద్రబాబు ప్రభుత్వం ఇంకా నెలలు నెలలు తీసుకుంటుందన్నారు.

## ఒక్క నోటిఫికేషన్‌తో 1.25 లక్షల శాశ్వత ఉద్యోగాలు

రాష్ట్ర విభజన తర్వాత 2014 నుంచి 2019 వరకు చంద్రబాబు సీఎంగా ఉన్నారని.. ఆ ఐదేళ్లలో చంద్రబాబు భర్తీ చేసిన ప్రభుత్వ ఉద్యోగాలు కేవలం 34,108 మాత్రమేనని సాకే చంద్రశేఖర్ తెలిపారు. 2019లో చంద్రబాబు దిగిపోయే నాటికి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్య 3 లక్షల 97 వేల 128 మంది అని తెలిపారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2019 మే 30వ తేదీన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారని అన్నారు. సరిగ్గా అదే ఏడాది అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతి రోజు నాటికి.. అంటే సీఎంగా బాధ్యతలు తీసుకున్న నాలుగంటే నాలుగు నెలలకు ఏకంగా 1 లక్షా 25 వేల గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను భర్తీ చేశామన్నారు. దేశ చరిత్రలో ఒకే నోటిఫికేషన్‌తో లక్షకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిన సీఎం ఎవరైనా ఉన్నారా? అని ప్రశ్నించారు. ఏడు నెలలుగా సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు అందరూ ఒకటో తేదీన పింఛన్ పంపిణీ చేస్తున్నారని.. ఆ పింఛన్లను అందజేస్తోందే జగన్ హయాంలో నియమితులైన సచివాలయ ఉద్యోగులేనని గుర్తుంచుకోవాలన్నారు.

## ఎవరి హయాంలో ఎక్కువ ఉద్యోగాలు ఇచ్చినట్టు?

వైఎస్ జగన్ హయాంలో 2019 నుంచి 2024 వరకు ఏకంగా 2 లక్షల 31 వేల శాశ్వత ఉద్యోగాలను భర్తీ చేసినట్లు సాకే చంద్రశేఖర్ తెలిపారు. అదేవిధంగా కాంట్రాక్ట్ ఉద్యోగాలు 44 వేలు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు 3 లక్షల 73 వేలు భర్తీ చేశామన్నారు. 2019లో చంద్రబాబు దిగిపోయే సమయానికి రాష్ట్రంలో 3 లక్షల 97 వేల 128 మంది ఉద్యోగులు ఉంటే.. 2024లో వైఎస్ జగన్ దిగిపోయే సమయానికి 6 లక్షల 48 వేల మంది ఉద్యోగులు ఉన్నారంటే ఎవరి హయాంలో ఉద్యోగాలు ఎక్కువ వచ్చినట్టు? అని ప్రశ్నించారు.

## ఐదేళ్లలో 23 వేల టీచర్ పోస్టులు భర్తీ.

వైఎస్ జగన్ ఐదేళ్ల పాలనలో ఏకంగా 23 వేల టీచర్ పోస్టులను భర్తీ చేశామని సాకే చంద్ర తెలిపారు. చంద్రబాబు హయాంలో 2014, 2018లో డీఎస్సీలు ప్రకటించి పోస్టులు భర్తీ చేయకుండా వదిలేస్తే జగన్ సీఎం అయ్యాక 2014 డీఎస్సీకి సంబంధించి 8926 పోస్టులు, 2018 డీఎస్సీకి సంబంధించి 7,2,54 పోస్టులే కాకుండా అంతకు ముందు ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు హయాంలో చేపట్టిన 1998 డీఎస్సీకి సంబంధించి 3800 పోస్టులను కూడా వైసీపీ హయాంలోనే పోస్టింగులు ఇచ్చామన్నారు. ఇందుకు సంబందించిన జీవోలను చూపించారు. ఇక కేజీబీవీ (కస్తూర్బా గాంధీ విద్యాలయం)కి సంబంధించి రెగ్యులర్ పోస్టులు 1200 కూడా భర్తీ చేసిన ఘనత జగన్‌దన్నారు. వాస్తవాలన్నీ ఇలా ఉంటే.. డీఎస్సీకి ఆద్యుడు చంద్రబాబే అన్నట్లు ప్రచారం చేసుకుంటున్నారని దుయ్యబట్టారు. వైసీపీ హయాంలోనే 6100 టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చామని, అంతలోనే అధికారం మారి కూటమి ప్రభుత్వం వచ్చిందన్నారు. మెగా డీఎస్సీ పేరుతో ఆ నోటిఫికేషన్‌ను రద్దు చేశారని.. కానీ కొత్త నోటిఫికేషన్ కోసం నెలలు.. నెలలు తీసుకుంటున్నారని మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈ విద్యా సంవత్సరం ముగిసేలోగా డీఎస్సీ ప్రక్రియను పూర్తి చేయకపోతే ఈ ప్రభుత్వానికి యువత సత్తా ఏంటో తెలియజెప్పేలా భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. సమావేశంలో యువజన విభాగం అనంతపురం, గుంతకల్లు, కళ్యాణదుర్గం, రాయదుర్గం అసెంబ్లీ నియోజకవర్గాల అధ్యక్షులు శ్రీనివాస్ దత్తా, అబ్దుల్ బషీద్, తలారి చరణ్, రవి, వైసీపీ యువజన విభాగం నాయకులు సురేష్, లోకనాథ్‌రెడ్డి, బుల్లె జగదీష్, వినీత్, మణికంఠ రాయల్, కిరణ్, చంద్రశేఖర్, బిల్లే నాగార్జున, మైను, సాకే కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి ముఠాలను దేగలా వేటాడుతోంది ఈగల్ టీం

ఏపీని వైసీపీ గంజాయి మయంగా మార్చేంది

వీ వైబ్ 10కే రన్ లో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి

10కే రన్ లో శాప్ ఛైర్మన్ రవినాయుడు,

అహుడా ఛైర్మన్ వరణ్

కూటమి వచ్చిన ఆరు నెలల్లోనే గంజాయిని కట్టడి చేశాం.. ఎమ్మెల్యే దగ్గుపాటి

జిల్లాను క్రీడా హబ్ గా మారుస్తాం..

శాప్ ఛైర్మన్ రవినాయుడు

డ్రగ్స్ నిర్మూలనపై పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా దృష్టి సారించారు.. అహుడా ఛైర్మెన్ టీసీ వరుణ్




అనంతపురం : అనంతపురం : గతంలో ఎక్కడ డ్రగ్స్ దొరికినా దాని మూలాలు ఏపీలోనే ఉండేవని.. కూటమి ప్రభుత్వం వచ్చాక దీనిని పూర్తిగా కట్టడి చేశామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. సే నో టూ డ్రగ్స్ నినాదంతో అనంతపురం కోసం పరుగు పేరుతో ఆదివారం నగరంలో 10కే రన్ నిర్వహించారు. వీ వైబ్ అధినేత్రి రాధా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాప్ ఛైర్మన్ రవినాయుడు, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, అహుడా ఛైర్మన్ టీసీ వరుణ్ లు హాజరయ్యారు. కలెక్టరేట్ వద్ద ఈ రన్ ను శాప్ ఛైర్మెన్ రవినాయుడు, ఎమ్మెల్యే దగ్గుపాటి, టీసీ వరుణ్ ప్రారంభించారు. ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ బృందంతో వందల సంఖ్యలో యువత ఈ రన్ లో పాల్గొన్నారు. సే నోటూ డ్రగ్స్ నినాదాలు చేస్తూ ఈ పరుగు సాగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ఏ కళాశాలలో చూసినా డ్రగ్స్ దొరికేదని రాష్ట్రాన్ని గంజాయి మయంగా మార్చేశారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక దీనిని పూర్తిగా అరికట్టామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో పోలీసులు ఈగల్ టీం పేరుతో గంజాయి ముఠాలను దేగలా వెంటాడుతున్నారన్నారు. శాప్ ఛైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ అనంతపురంలో డ్రగ్స్ మహమ్మారిని నియంత్రి ంచాలన్నారు. డ్రగ్స్, గంజాయి కట్టడికి అనంతపురం యువత పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. డ్రగ్స్ నియంత్రణకు క్రీడలు దోహదపడుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. అనంతపురం జిల్లాను క్రీడా హబ్ గా మారుస్తామని రవినాయుడు అన్నారు. డ్రగ్స్ కట్టడికి కృషి చేస్తున్న వీ వైబ్ నిర్వాహకుల సేవలు అభినందనీయని గంజాయి కట్టడికి అనంతపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కృషి చేస్తుందని అహుడా ఛైర్మన్ టీసీ వరుణ్ అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా డ్రగ్స్ నియంత్రణ పై ప్రత్యేకంగా దృష్టి సారించారన్నారు. ఈ కార్యక్రమంలో నార్కో టీం సభ్యులు, వి వైబ్ ప్రతినిధులు, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, పద్మశాలి ఫెడరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు, రజక ఫెడరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, రాయలసీమ బలిజ సంఘం జిల్లా యువజన అధ్యక్షుడు తొండపునాటి రమేష్, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్, టిడిపి నాయకుడు రాయల్ మధు, తదితరులు పాల్గొన్నారు.

## అరసవెల్లిలో రథసప్తమి భక్తులకు నిరంతర అన్నదానం

-డా.కంచర్ల



విశాఖపట్నం : భారతదేశంలోని ప్రముఖ సూర్యదేవాలయం అరసవెల్లి శ్రీసూర్యనారాయణమూర్తి దేవస్థానంలో ఎంతో వైభంగా నిర్వహించే రథసప్తమి వేడుకల్లో భక్తులకు అన్నదానం రెండు రోజుల పాటు నిరంతరాయంగా చేయడానికి ఏర్పాట్లు చేసినట్టు ఉపకార్ ట్రస్ట్ చైర్మన్, ఏపీ ఫిలిం ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు, సినీ నిర్మాత, ప్రముఖ సంఘ సేవకులు డా.కంచర్ల అచ్యుతరావు పేర్కొన్నారు. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తుల కోసం చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం శ్రీకాకుళం ఆధ్వర్యంలో ఈ అన్నదానం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ మేరకు ఆయన విశాఖలో మీడియాతో మాట్లాడారు. సోమవారం మధ్యాహ్నం నుంచి ప్రారంభమయ్యే అన్నన మారాధన కార్యక్రమం నిరంతరాయంగా బుధవారం వరకూ కొనసాగుతుందన్నారు. ఇప్పటికే జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేసి, ప్రత్యేక కౌంటర్లు కూడా పెట్టినట్టు ఆయన వివరించారు. సూర్యనారాయణమూర్తి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్నసంతర్పణ సేవ చేస్తున్నట్టు చెప్పారు. భక్తులకు పాలు, టీ, కాఫీ, ఉప్మా,చక్రపొంగలి, మజ్జిగ, పులిహోర, మంచినీరు అందించనున్నామన్నారు. ఈ ప్రత్యేక కౌంటర్ వద్ద సేవా వాలంటర్లను భక్తులకు అన్నప్రసాదాలను అందిస్తారని వివరించారు. చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం ఆధ్వర్యంలో చేస్తున్న ఈ అన్నసమారాధనలో భక్తులు పాల్గొని అన్నపానియాలు స్వీకరించాలని..అత్యధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించుకొని , ఆ దేవ దేవునికి కృపకు పాత్రులు కావాలని డా.కంచర్ల అచ్యుతరావు కోరారు.



## గొట్టూరుపంచాయతీ ముళ్లపాడు
## గ్రామానికి త్రాగునీరు సదుపాయం



పాచిపెంట : మన్యం జిల్లా.. పాచిపెంట మండలం, గొట్టూరు పంచాయతీ ముల్లపాడు గ్రామానికి త్రాగునీరు సదుపాయం కల్పించుటకు జల్ జీవన్ గ్రాంట్ నిధుల నుంచి సర్పంచ్ మాదాల సింహాచలం ఆధ్వర్యంలో వాటర్ ట్యాంక్ కట్టుటకు భూమి పూజ చేసామని సర్పంచ్ తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూ మా గిరిజన ప్రజలు స్వచ్ఛమైన నీరు అందుబాటులోకి రావడం వల్ల అనారోగ్య భారీ నుండి విముక్తి కలుగుతుందని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎంపీటీసీ చదల రాజు, ఎం రాజు, బి సామ్యల్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్కూల్ ముందు గుంతలగా
## మారిన రోడ్డు. స్పందించని అధికారులు




:సాలూరు మున్సిపాలిటీ మన్యం జిల్లా.. సాలూరు మున్సిపాలిటీ పరిధిలో గల జూనియర్ కాలేజీ నుంచి బంగారమ్మ కోలనీకి వెళ్లే రహదారి గుంతలమైందని ప్రజలకు ఇబ్బంది కలుగుతున్న కూడా పట్టించుకోని అధికారులు. డ్రైనేజ్ వాటర్ రోడ్లపై కొచ్చి గుంతలుగా మారి వాహనదారులు యాక్సిడెంట్లు అవుతున్నా కూడా స్పందించిన వైనం. మున్సిపాలిటీ అధికారులు దీనిపై వెంటనే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. దీనివల్ల రాత్రి భాగాల్లో టు వీలర్స్ చాలా ఇబ్బంది పడుతున్నారని, వెంటనే ఈ యొక్క సమస్య పై మున్సిపాల్ కమిషనర్ వెంటనే ఈ యొక్క సమస్యను పరిష్కరించాలని కోరుతున్నా ప్రజలు .

## ప్రపంచ మూడో ఆర్థిక శక్తిగా భారత్
## అవతరించేందుకు ఊతమిస్తోన్న కేంద్ర బడ్జెట్

-సిఐఐ ప్రతినిధులు




విశాఖపట్నం : నేడు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రపంచంలో మూడో ఆర్థిక శక్తిగా భారత్ అవతరించేందుకు చాలా దోహదం చేస్తుందని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ(సిఐఐ) అభిప్రాయపడింది. ఈ మేరకు శనివారం నగరంలోని ఒక హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న సిఐఐ ఏపీ శాఖ ప్రెసిడెంట్ డాక్టర్ వూన్న మురళీ కృష్ణ మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ దేశంలోని అన్ని వర్గాల ప్రజల ఆర్థిక పరిస్థితులను సమూలంగా మార్చి వేసి బాగా అభివృద్ధి చేయగలదన్నారు. ముఖ్యంగా మధ్య తరగతి ప్రజలపై ఆదాయపు పన్ను భారాన్ని గతంలో ఎప్పుడూ లేని విధంగా 12లక్షల రూపాయల వార్షిక ఆదాయం వరకు పన్ను మినహాయింపునివ్వడం ఆహ్వానించదగ్గ పరిణామమన్నారు. దీని వల్ల దేశంలో ఎక్కువగా ఉన్న మధ్యతరగతి ప్రజల కొనుగోలు శక్తి పెరగడంతో పాటుగా మార్కెట్లో నిధుల లభ్యత బాగా పెరుగుతుందన్నారు. ఇది పారిశ్రామికీకరణకు అత్యంత అనుకూలమన్నారు. విదేశాల నుంచి దిగుమతి చేసుకునే 36 రకాల ఖరీదయిన ప్రాణ రక్షక ఔషధాలపై పన్ను మినహాయింపు నివ్వడం అత్యంత మానవీయ నిర్ణయమన్నారు. ఆరు రకాల ప్రధాన ఔషధాల మీద ట్యాక్స్ స్లాబ్స్ సవరించడం వల్ల చాలా మంది దీర్ఘకాల రోగుల వైద్య ఖర్చులపై గణనీయమైన తగ్గుదల ఉంటుందన్నారు. ముఖ్యంగా దేశంలో ఆరోగ్య పరంగా వెనుక పడ్డ 100 జిల్లాలను గుర్తించి వారికి పౌష్టికాహారం సరఫరా చేయాలని బడ్జెట్లో ప్రతిపాదించడం చాలా మంచిదన్నారు. 500 కోట్ల రూపాయల ఖర్చుతో వైద్య రంగంలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజన్స్ వినియోగించి దేశంలోని నలుమూలలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను తీసుకు వెళ్తామని ప్రతిపాదించారన్నారు. ఈ బడ్జెట్ వికషిత్ భారత్ లక్ష్యం దిశగా మంచి ముందడుగన్నారు. సీఐఐ ఏపీ శాఖ తాజా మాజీ ప్రెసిడెంట్ నీరజ్ సర్దా మాట్లాడుతూ ఈ బడ్జెట్లో మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ ప్రైజస్ (ఎంఎస్ఎంఈ) ల అభివృద్ధికి పలు సంస్కరణలు ప్రతిపాదించడం వల్ల వాటికి చాలా మేలు జరుగుతుం దన్నారు. స్టార్ట్ అప్ కంపెనీల పురోగతికి చేసిన ప్రతిపాదనలు వాటి అభివృద్ధికి ఇతోధికంగా దోహదం చేస్తాయన్నారు. మన దేశ జిడిపి పెరిగే విధంగా పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారని, ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారతదేశ ర్యాంకింగ్ మెరుగు పరుస్తుందన్నారు. ఆక్వా అండ్ ఫార్మా రంగాలకు పెద్ద పీట వేశారన్నారు. ఈ సమావేశంలో ఇండియన్ స్టార్ట్ అప్ కంపెనీల ప్యానల్ మెంబర్ ఫణీంద్ర, సీఐఐ మెంబర్ శ్రీనివాస రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎన్నికలు
## కోడ్ అమలులో ఉన్నందున తాత్కాలిక వాయిదా

పాచిపెంట : మన్యం జిల్లా.. పాచిపెంట మండలంలో మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం తేదీ 29.01.2025 నుండి తేదీ 08.03.2025 వరకు ఎమ్మెల్సీ ఎలక్షన్స్ సందర్భంగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించబడదని పాచిపెంట మండల ప్రజా పరిషత్ అధికారి బి. వి. జె పాత్రు తెలియజేశారు.

## మానసిక రుగ్మతలకు సహజ యోగ మెడిటేషన్ తో మంచి పరిష్కారం




విశాఖపట్నం : ఆధునిక సమాజంలో తీవ్రమైన ఒత్తిడి జీవితం గడుపుతూ ఒత్తిడికి గురై పలు మానసిక శారీరక సమస్యల భారిన పడిన వారికి సహజ యోగ మెడిటేషన్ వల్ల మంచి మేలు జరుగుతుందని సహజ యోగ మెడిటేషన్ స్టేట్ కో ఆర్డినేటర్ కె.రామకృష్ణ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం నగరంలోని కళాభారతి ఆడిటోరియంలో జరిగిన నిర్మలాంజలి ఫెస్టివల్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ ఒత్తిడితో నిండిన జీవితంలో ప్రశాంతతను మార్గాలలో సహజ యోగ మెడిటేషన్ ముఖ్యమైన దన్నారు. శ్రీ మాతాజీ నిర్మలాదేవి సహజ యోగమును మొట్ట మొదట ప్రారంభించగా ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా 149 దేశాలలో ఉచితంగా సహజ యోగ ధ్యానం కొనసాగుతోందన్నారు. స్వతంత్ర పోరాటంలో మహాత్మ గాంధీతో కలిసి పోరాటం చేసిన నిర్మలా దేవికి 500కి పైగా అవార్డులు లభించాయన్నారు. 1970 మే 5 న గుజరాత్ లోని నార్గోల్ లో సహజ యోగము ప్రారంభమైందని తెలిపారు. శ్రీ మాతాజీ 100 వ జయంతి సందర్భంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి చేతుల మీదుగా రూ. 100 ల నాణెం విడుదల చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాకినాడ శ్రీరంగరాయ మెడికల్ కాలేజ్ న్యూరో సర్జన్ ప్రొఫెసర్ ఎంవి విజయ్ శేఖర్ మాట్లాడుతూ సహజ యోగ మెడిటేషన్ వల్ల మన శరీరంలో ఉన్న నాడులన్నీ ఉత్తజితమై ఆరోగ్యంగా తయారవుతాయన్నారు. దీని వల్ల మానసిక ఆరోగ్యంతో పాటు శారీరక ఆరోగ్యం కూడా సిద్ధిస్తుందన్నారు. ఆంధ్ర మెడికల్ కాలేజీ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి మాట్లాడుతూ పలు మానసిక సమస్యలను సహజ యోగ మెడిటేషన్ సమర్ధవంతంగా అదుపు చేస్తున్నట్లు పలు పరిశోధనల్లో తేలిందన్నారు. అందుకే ఆరోగ్యం కావాలనుకునే ప్రతి ఒక్కరూ దీన్ని ప్రతి రోజూ అభ్యాసం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సహజ యోగ మెడిటేషన్ విశాఖ జిల్లా కో ఆర్డినేటర్ డి.వి.శివరమేష్, కేజీహెచ్ ఇఎన్టీ ప్రొఫెసర్ బి.అన్నపూర్ణారావు, బీజేపీ మహిళా నాయకురాలు సుహాసిని ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రఖ్యాత కళాకారులు హృదయానికి హత్తుకునేలా చేసిన పలు ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి. సహజ యోగ మెడిటేషన్ లో మధురమైన అనుభూతిని ప్రేక్షకులకు తెలిసినట్లు ఈ కార్యక్రమం జరిగింది. ఈ ఫెస్టివల్ కార్యక్రమంలో “స్వారంగ్” సంగీత ప్రదర్శన, “కుండలినీ వృత్తాంతము” కథక్ ఒడిస్సీ నాట్యాల జుగల్బందీ నృత్య రూపకము, ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ అవార్డు గ్రహీత అయిన హిందుస్థానీ గాత్ర సంగీతకారుడు కౌశిక్ ఐతల్ మంచి ఆదరణ పొందాయి.

## ప్రభుత్వ మోసాలను ప్రజల్లోకి తీసుకువెళ్లండి

మాజీ ఎమ్మెల్యే – “బొత్స”

మాజీ ఎంపీ – “బెల్లాన” ల పిలుపు



గజపతినగరం : ప్రభుత్వం ఎన్నికల హామీలను తుంగలోకి తొక్కిందని, ప్రజలను నయవంచన చేసిందని, ఈ విషయాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని తాజా మాజీ శాసనసభ్యులు బొత్స అప్పలనరసయ్య ,మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక వైకాపా పార్టీ కార్యాలయంలో 28 విభాగాలకు సంబంధించిన నూతనంగా నియమింపబడ్డ కమిటీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పల నరసయ్య మాట్లాడుతూ, సూపర్ సిక్స్ హామీలతో అధికారంలోనికి వచ్చి, ఇప్పుడు వాటి అమలకు చంద్రబాబు నాయుడు కుంటి సాకులు చెప్తున్నారని అన్నారు. ప్రజలకు ప్రభుత్వ ఘరానా మోసాలను వివరించవలసిన అవసరం ఉందన్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకుల పైన అధికార ప్రభుత్వం దాడులకు తెగబడుతుందని, వీటిని సమర్థవంతంగా ఎదుర్కోవాలన్నారు. ప్రభుత్వంపై పోరాటాలకు సిద్ధం కావలసిన అవసరం ఆసన్నమైందన్నారు. ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లను, అంగన్వాడీలను అన్యాయంగా తొలగిస్తూ ఆ పోస్టులను డబ్బులకు అమ్ముకుంటున్నారని విమర్శించారు. మాజీ ఎంపీ చంద్రశేఖర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను క్రమశిక్షణతో నిర్వర్తించి, తద్వారా పార్టీ బలోపేతంకి కృషి చేయాలన్నారు. చంద్రబాబు ప్రభుత్వ 7 నెలల పాలన అట్టర్ ఫ్లాపు అయిందన్నారు . ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గార తవుడు, మండల పార్టీ అధ్యక్షులు వెంకటరావు, మాజీ ఎంపీపీ కంది తిరుపతినాయుడు, కరణం ఆదినారాయణ, పిఎస్ఎన్ మూర్తి, ప్రసాదు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మద్యం బాటిల్లతో వ్యక్తి అరెస్ట్



గజపతినగరం : మండలంలోని బంగారమ్మపేట గ్రామంలో ఎక్సైజ్ సీ.ఐ జె. జనార్ధనరావు ఆధ్వర్యంలో నిర్వహించిన దాడుల్లో శనివారం 10 మద్యం సీసాలతో కొంకి సత్యం అనే వ్యక్తి పట్టుబడ్డారు . ఈ మేరకు మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకుని, సత్యం పై కేసు నమోదు చేసినట్లు సీ.ఐ జనార్దన్ రావు విలేకరులకు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్.ఐ పి. నరేంద్ర కుమార్,. హెడ్ కానిస్టేబుల్ జె.భాషా, కానిస్టేబుళ్లు అప్పారావు, ఫాతిమాబేగం పాల్గొన్నట్లు తెలిపారు.

## అట్టహాసంగా కార్పెంటర్స్ యూనియన్ ప్రమాణ స్వీకారం




గజపతినగరం : మండల కార్పెంటర్స్ యూనియన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం శనివారం స్థానిక పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో అట్టహాసంగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర వర్కింగ్ సెక్రటరీ కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. అధ్యక్షులుగా బొద్దూరు వీరన్న, గౌరవ అధ్యక్షులుగా కొమ్మోజు అప్పలాచారి, ఉపాధ్యక్షులు కనితి వీరాచారి, సెక్రటరీ అండ్లూరి గణేష్, జాయింట్ సెక్రెటరీ పారాది సూరిబాబు, కోశాధికారి మోసూరు శివాజీ, ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా కార్యవర్గం సభ్యులు వీర్రాజు సుందర్ రావు, ముసినాన సాంబమూర్తి పాల్గొన్నారు.



## త్రివేణి స్కూల్ ప్రిన్సిపల్ అనిత రావు
## ఆధ్వర్యంలో ఘనంగా సైన్స్ ఎక్స్పో



శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి పరిధిలోని త్రివేణి పాఠశాల విద్య సంస్థ లో శనివారం రోజున జరిగిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శన లో పాల్గొన్న త్రివేణి స్కూల్ డైరెక్టర్ వీరేంద్ర చౌదరి, త్రివేణిస్కూల్ ప్రిన్సిపల్ అనితా రావు. త్రివేణి స్కూల్ డైరెక్టర్ వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ త్రివేణి పాఠశాలలో ప్రీ ప్రైమరీ మొదలు కొని తొమ్మిదవ తరగతి వరకు విద్యార్థినీ విద్యారులు అందరు కలిసి విద్యా వైజ్ఞానిక ప్రయోజన కార్యమాలకు ప్రాజెక్టు పనులను తయారు చేసి ఘనంగా వైజ్ఞానిక ప్రదర్శలను ప్రదర్శించబడ్డారు. ఈ కార్యక్రమంలో నాలుగు వందలకు పైగా సైన్స్ ఎక్స్పో ప్రాజెక్టులకు ఈ సందర్శనలో ఉంచారు. విద్యార్థి విద్యార్థినీలు కలిసి చక్కగా తమ మేధాశక్తి నీ ప్రదర్శించడం జరిగినది. ఉపాధ్యాముల సహకారంతొ చేసిన వైజ్ఞానిక ప్రతిరూపాలు, యోజన పరికరాలు వివరిస్తుం “ఎలా ఉపయోగ పడతాయో తెలియజేయడం జరిగింది. విద్యార్థుల యొక్క ప్రతిభను గుర్తించడమే తమ యొక్క ఉపాధ్యాయుల లక్ష్యం అని అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క తల్లిదండ్రులకి కన్నుల పండుగగా వారి యొక్క కళ్ళల్లో హర్షిత భావంతో వ్యక్తం చేశారు . ఈ యొక్క కార్యక్రమం విజయవంతం చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.




ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల డైరెక్టర్ డి ఆర్ వీరేంద్రి చౌదరి, సెంట్రల్ అకడమిక్ కోఆర్డినేటర్ నటరాజ్, సెంట్రల్ సైన్స్ ఆఫీసర్ సుబ్బారావు , సెంట్రల్ ప్రైమ ఇంచార్జ్ అర్చనా, సి ఆర్ ఓ సాయి నర్శింహ రావు, ఏసీ ఆర్వో నరేష్ , టీచర్ సుప్రీయా, టీచర్ జ్యోతి , విశ్వనాథ్ ,విద్యార్థులు విద్యార్థినీలు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## దేవస్థానం, పంచ గ్రామాల,
## రైతు భూ సమస్యల పరిష్కారానికి మార్గం

-ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్




విశాఖపట్నం 1: ఎంతో కాలంగా పెండింగ్ లో ఉన్న దేవస్థానం, పంచ గ్రామాల, రైతు భూ సమస్యల పరిష్కారానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మార్గం చూపించారని దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం సీతంపేటలోని పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ తన నియోజకవర్గంలో దేవస్థానానికి చెందిన రెండు ఎకరాల భూమి ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్ర ప్రజలకు అండగా ఉన్నాయని, రెండు లక్షల కోట్లు రాష్ట్రానికి మోడీ కేటాయించడం అభినందనీయమన్నారు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేయగలుగుతున్నామని, ప్రతి పక్ష పార్టీకి చెందిన పేపరు ఛానల్ తనపై తప్పుడు కథనాలు రాస్తున్నాయని ఆయన మండిపడ్డారు. తనకు రాజకీయాలంటే అంత ఆసక్తి ఉండేది కాదని, ప్రజారాజ్యం పార్టీ అధినేత చిరంజీవి వల్ల రాజకీయాల్లోకి రావడం జరిగిందని గుర్తు చేసుకున్నారు. పదే పదే జగన్ పార్టీలోకి రమ్మని రాజకీయంగా ఆహ్వానించారని, వైసీపీ వలన తన రాజకీయ భవిష్యత్ అగమ్య గోచరంగా తయారైందని చెప్పారు. జనసేనతో రాజకీయ వైభవం వచ్చిందన్నారు. ఆరు స్థలాలను, 60 ఎకరాల భూమిని రాజకీయలలోకి వచ్చిన తర్వాత అమ్ముకున్నానని తెలిపారు. తనపై ఆరోపణలు నిరూపించండి నిజమైతే, లిక్కర్ కు తనకు సంబంధం ఎంటీ అని ప్రశ్నించారు. ప్రతిపక్ష పార్టీ పేపర్ కు ఆనాడు కోట్ల రూపాయల యాడ్స్ ఇచ్చిన విషయం మర్చి పోయారా, అప్పుడు మంచి వాడని రాసిన విషయం మర్చిపోయారా అని నిలదీశారు. ఆస్తులు అమ్ముకుని ప్రస్తుతం తాను కేవలం సాగిస్తున్నానని, తప్పుడు వార్తలు రాయడానికి సిగ్గు ఉండాలన్నారు. చట్ట పరంగా తనపై వచ్చిన ఆరోపణలను ఎదుర్కొంటానని తెలిపారు. రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ శివశంకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తుందన్నారు. సమస్యల పరిష్కారంలో ప్రజలు ఎలాంటి అపోహలకు గురి కావద్దని తెలిపారు. అదే విధంగా గాజువాక ఇనాం భూముల సమస్యలు కూడా పరిష్కరిస్తామని, కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అన్నారు.

## రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ
## మహిళ సెక్రెటరీ గా ఆలు రాణి



శేరిలింగంపల్లి 1:తెలంగాణ స్టేట్ మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సమక్షంలో గాంధీభవన్ లో రంగారెడ్డి జిల్లా మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు చేతులమీదుగా కాంగ్రెస్ పార్టీ తరపున మహిళ సెక్రటరీ గా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా మహిళా సెక్రెటరీ ఆలు రాణి మాట్లాడుతూ నాకు ఇంతటి గొప్ప అవకాశం ఇచ్చినటువంటి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు నాకు పదవీ రావడానికి సహకరించిన తెలంగాణ స్టేట్ మహిళా అధ్యక్షురాలు రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు సునీత కి ధన్యవాదాలు మహిళా కాంగ్రెస్ సంస్థను మరింత బలోపేతం చేయడానికి మరింత చైతన్యవంతం చేయడానికి నవంతు కృషిచేస్తానని తెలియజేస్తున్నాను. అలాగే నా తోటి సహచరులకి ఈ సందర్భంగా ధన్య వాదాలు తెలియజేస్తున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి లక్షణాలు పై అవగాహన ర్యాలీ.

డాక్టర్ జగదీష్ కుమార్




జియ్యమ్మవలస మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ జగదీష్ ఆధ్వర్యంలో కుష్టు వ్యాధి లక్షణాలపై అవగాహన ర్యాలీనిర్వహించడం జరిగిందని డాక్టర్ జగదీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కుష్టు వ్యాధి లక్షణాలు పై అవగాహన కల్పించడంతోపాటు ప్రతి వీధిలో ర్యాలీ చేయడం జరిగిందని ఆయనతెలిపారు. అలాగే కుష్టు వ్యాధి యొక్క లక్షణాలు కుష్టు వ్యాధి అనేది అంటువ్యాధి కాదని ఏ ఒక్కరు భయపడనవసరం లేదని ఆయన తెలిపారు. కుష్టు వ్యాధిని గుర్తించడం అంటే చర్మంపై స్పర్శ లేని మచ్చలు. చెవులపై.వీపుపై.మెడపై నొప్పులేని బొ డిసెలు. కనుబొమ్మలు అలాగే కనురెప్పలు వెంట్రుకలు రాలిపోవడం. కాలు. చేతులు తిమ్మిర్లు కలిగి ఉండటం అలాగే పాదాలు వాపు అరిచేతులు. అరికాళ్ల లో స్పర్శ లేకపోవడం చల్లని నీరు వేడి నీళ్లు గుర్తించలేకపోవడం. చేతులు నుండి వస్తువులు జారిపోవడం అలాగే చేతి వేళ్ళు. కాలు వేళ్ళు వంకర్లు తిరిగి అంగవైకల్యం రావడము అటువంటి లక్షణాలు ఉంటే కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్నట్లు డాక్టర్ జగదీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## చెక్ డ్యాం కింద రబీ పంటల సాగు పరిశీలన

:పాచిపెంట మన్యంజిల్లా.. కొండమూసురు, గుమ్మివలస, మూలపాడు , దొరలుఉద్దండి గ్రామాలలో సాగుతున్న పంటలను, చెక్ డాం స్థితిగతులను వ్యవసాయ అధికారి కే. తిరుపతిరావు పాటు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కొర్ర జన్నీ సింహాచలం, సర్పంచ్ సోము నచ్చయ్య పరిశీలించారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలుచెక్ డాం నిర్మాణాలు చేపట్టడం వల్ల గిరిజనులు ఐదు వేళ్లు నోటి వెళ్తున్నాయని ఈ మధ్య తుఫానులు వల్ల చెక్ డాం పాడు అయ్యాయని తెలియజేస్తూఈ నాలుగు గ్రామాలలో చెక్ డాం లకు మరమ్మతులు చేపడితే గిరిజనులకు సాగునీటి అవసరాలు గట్టెకుతాయని జెడ్పి వైస్ చైర్మన్ కోర్రజన్ని సింహాచలం, మరియు కేరంగి సర్పంచి సోము నచ్చయ్య అన్నారు. ఈ గ్రామాలలో ఆరు చెక్ డ్యాముల కింద రబీ పంటలో కూడా మొక్కజొన్న మరియు వరి సాగుతుందని చెక్ డాం మరమ్మతులు చేపడితే ఆయకట్టు మరింత స్థిరపడుతుందని సుమారు 300 ఎకరాలు, ఖరీఫ్ సీజన్లోనూ 150 ఎకరాలకు, పైగా రబీ సీజన్లో పంటలకు నీరు అందించవలసిన రిటైనింగ్ గోడలు ఫ్లాట్ ఫారం లు పాడైపోయాయని తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఈ విషయాలను జిల్లా కలెక్టర్ మరియు ఐటిడిఏ పిఓ గార్లకు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ద్వారా తెలియపరుస్తామని తెలిపారు. అనంతరం డ్యాముల కింద సాగుతున్న వరి మరియు మొక్కజొన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా మొక్కజొన్న పంటకు ఆశించిన కత్తెర పురుగు నివారణ చర్యలను సూచించారు. కత్తెర పురుగు నివారణకు తప్పనిసరిగా గుడ్లను నివారించే వేప మందు లేదా వేప కషాయం పిచ్చిగారి చేసుకోవాలని సూచించారు. కొండలపై మొక్కజొన్న లాంటి పంటలు వేయడం కంటే చెక్ డ్యామ్ కింద చిరుధాన్యాల సాగు చేపడితే అధిక ఆదాయం వస్తుందని అంతేకాకుండా తక్కువ నీటితో మూడు పంటలు పండించుకోవచ్చని కాబట్టి రైతులు ఎక్కువ నీటిని తీసుకునే వరి మొక్కజొన్న పంటలను విడనాడి తక్కువ నీటితో అధిక ఆదాయాన్నిచ్చే కొర్రలు, రాగులు, గంటెలు, తెల్లజున్న ,వంటి పంటల సాగు చేపట్టాలని కత్తెర పురుగు మొక్కజొన్న లేని సమయంలో ఇతర 100 రకాల పంటలను తినివేస్తుందని కాబట్టి మొక్కజొన్న సాగు చేపట్టి కొండలపై కత్తెర పురుగును అభివృద్ధి చేయొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు అనిల్ కుమార్ పాల్గొన్నారు.



## కెనరా బ్యాంకు ఆర్థిక సహకారంతో

# మీ కలలను సాకారం చేసుకోండి

### కెనరా బ్యాంకులో ఖాతాదారులకు మెరుగైన సేవలు

### నూతనంగా పునరుద్ధరించిన కెనరా బ్యాంకు ను ప్రారంభించిన జనరల్ మేనేజర్



పులివెందుల : కెనరా బ్యాంకు ఆర్థిక సహకారంతో మీ కలలను సాకారం చేసుకోవాలని తిరుపతి సర్కిల్ కార్యాలయ జనరల్ మేనేజర్ పాండురంగ మితంతయ్య అన్నారు గురువారం పట్టణంలోని పార్లపల్లి పార్నపల్లి రోడ్డు లో నూతనంగా పునరుద్ధరించిన కెనరా బ్యాంక్ ను జనరల్ మేనేజర్ పాండు రంగ మితంతయ్య, కడప ఏజయం మురళీ కృష్ణ లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించే లక్ష్యంగా కెనరా బ్యాంకు కృషి చేస్తుందని, కెనరా బ్యాంకు ఆర్థిక సహకారంతో నీ కలలను సాకారం చేసుకోవాలని ఆయన అన్నారు. మా బ్యాంకులో కారు లోను, హౌసింగ్ లోన్, గోల్డ్ లోన్, సదుపాయం ఉందన్నారు. తక్కువ వడ్డీలకే ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉన్నత చదువు రుణ సదుపాయం, ఎటువంటి తనకా లేకుండా రూ.,7.50 లక్షల వరకు ఇవ్వడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు 0.50 వడ్డీ రాయితీ సౌకర్యం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ కెనరా బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అంతకుముందుగా బ్యాంకు సిబ్బంది వారిని బ్యాండ్ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికి పూల బొకేలు అందజేశారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల బ్యాంకు చీఫ్ మేనేజర్ వి.కృష్ణ చైతన్య , సీనియర్ మేనేజర్ శ్రీనివాస్, ఎరువుల దుకాణ యజమాని గంగాధర్ రెడ్డి, . బ్యాంకు సిబ్బంది, సి ఓ లు, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు

# పులివెందుల అభివృద్ధిని అడుగడుగునా అడ్డుపడుతున్నది కూటమి ప్రభుత్వ నాయకులే

### మెడికల్ కాలేజీకి వచ్చిన 50 సీట్లను వెనక్కు పంపించిన ఘనత కూడా మీదే

### బీటెక్ రవి వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి


### అభివృద్ధి అంటే వైయస్, వైయస్ అంటే అభివృద్ధి వైకాపా నాయకులు



పులివెందుల: పులివెందులలో అడుగడుగునా అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నది టిడిపి నాయకులేనని, మెడికల్ కాలేజ్ కు వచ్చిన 50 సీట్లు వెనక్కి పంపించిన ఘనత కూడా కూటమి ప్రభుత్వం దేని, అభివృద్ధి అంటే వైయస్, వైయస్ అంటే అభివృద్ధి అని, పులివెందులలో జరిగిన 800 కోట్ల రూపాయలు అభివృద్ధి పనులు మీకు కనిపించలేదా అని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హాఫీజ్, మాజీ చైర్మన్ చిన్నప్ప, పట్టణ కన్వీనర్ గంగాధర్ రెడ్డి, జె సి ఎస్ ఇంచార్జ్ పార్నపల్లి కిషోర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కోళ్ల భాస్కర్ లు ప్రశ్నించారు. ఈ సందర్భంగా గురువారం జగన్ క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులు 90% పూర్తి అయ్యాయన్నారు. ఉన్న 10 శాతాన్ని ఎనిమిది నెలలు గడిచినా కూడా మీ ప్రభుత్వంలో మీరు ఒరగబెట్టింది ఏమిటి అని వారు ప్రశ్నించారు. నిన్న కలెక్టర్కు పట్టణంలో నిలిచిపోయిన అండర్ డ్రైనేజీ, రోడ్డు విస్తీర్ణత, సెంటర్ బోలె వార్డు పనులు పెండింగ్లో ఉన్న పనులను పూర్తిచేయాలని అర్జీ ఇవ్వడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో పేదలకు ఇంటింటికి వెళ్లి రేషన్ బండ్ల ద్వారా బియ్యం పంపిణీ చేయడం జరిగిందన్నారు. కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో రేషన్ తెచ్చుకునేందుకు ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. మూడు, నాలుగు రోజులు కన్నా డీలర్లు ఎక్కువ ఇవ్వడం లేదని వారన్నారు. ఇవన్నీ రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారంటే ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. కరోనా కష్ట కాలంలో రైతులు తాము పండించిన చీని అరటి పంటలను కొనుగోలు చేసే దిక్కు లేక, లబోదిబోని రైతన్నలు అంటూ ఉంటే వారి బాధను గుర్తించిన అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డి మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప లకు చెప్పి లారీలు, ఏర్పాటుచేసి వారి తోటలలో పండించిన పంటలను కొనుగోలు చేసి వారి అకౌంట్లో 11 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. ఇక్కడే గాని అవినీతికి తావు లేకుండా రైతులకు మేలు చేయడం జరిగిందన్నారు.జగనన్న కాలనీలో నిలబడిపోయిన ఇండ్ల నిర్మాణాలు మీ ప్రభుత్వంలో పూర్తి చేయాల తప్ప లబ్ధిదారులకు మళ్లీరెండు సెంట్లు మూడు సెంట్లు స్థలం ఇస్తానని చెప్పడం వద్దూరంగా ఉందన్నారు. పులివెందులలో నిలిచిపోయిన పనులను మీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి నిధులు తీసుకురావాలన్నారు. సింహాద్రిపురం మండలంలో జడ్పీహెచ్ఎస్ స్కూల్ 90% గత ప్రభుత్వంలో పనులు పూర్తయితే ఈ ప్రభుత్వంలో 10% పనులు పూర్తి చేసేందుకు 8 నెలల పైన పట్టిందన్నారు. ఈ ఎనిమిది నెలల కూటమి ప్రభుత్వంలో పులివెందుల నియోజకవర్గంలో మీరు అభివృద్ధి చేసింది ఏమిటో చెప్పాలని వారి ప్రశ్నించారు. టిడిపి నాయకులు నిజానిజాలు తెలుసుకొని వాస్తవాలుమాట్లాడాలని వారన్నారు. జగనన్న ప్రభుత్వంలో ఆర్టీసీ బస్టాండ్, రాణి తోపు, మినీ సెక్రటేరియట్, మున్సిపల్ కార్యాలయం, మెడికల్ కళాశాల, సెంటర్ బోలె వార్డ్, ఏపీ కార్లు అగ్రికల్చర్ ఆర్టికల్చర్ కళాశాలలో, ఉలిమెల్ల రోడ్డులో ఉల్లిమిళ్ళ లేక్, వందలాదిమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా ఆదిత్య బిర్లా ఫ్యాక్టరీని నిర్మించడం జరిగిందన్నారు. ఇవన్నీ అభివృద్ధి పనులు కాదా మీకు కనిపించలేదా అని వారు ప్రశ్నించారు. మున్సిపాలిటీ జనరల్ ఫండ్ నిధులతో బోర్లు వేస్తే అవి మీ సొంత డబ్బులు పెట్టి వేపించుకున్నట్లు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. మీకు చేతనైతే నిధులు తెప్పించి పులివెందులను బెస్ట్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో రసూల్, తదితరు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## సమాచార పౌర సంబంధాల శాఖ విశ్రాంత

# సూపరింటెండెంట్ డి. వెంకటేశ్వర్లు మృతి..



కడప : సమాచార పౌర సంబంధాల శాఖ విశ్రాంత ఉద్యోగి డి.వెంకటేశ్వర్లు అనారోగ్యం కారణంగా తిరుపతి స్విమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతిచెందారు. విషయం తెలుసుకున్న కడప సమాచార పౌర సంబంధాల శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు ఎస్. మహబూబ్ బాషా, సహాయ సంచాలకులు పి. వేణుగోపాల్ రెడ్డి, ఏ ఈ ఐ ఈ శ్రీనివాసరావు, డివిజనల్ పౌర సంబంధాల అధికారులు డి. మస్తాన్ సాహెబ్, కె. సునీల్ సాగర్, సూపరింటెండెంట్ సరస్వతీ భాయి, పి ఆర్ ఓ రవి కుమార్, సీనియర్ అసిస్టెంట్ జయ శాంత షరీఫా, ఇతర సిబ్బంది గురువారం కడప లోని వారి ఇంటివద్ద వెంకటేశ్వర్లు భౌతిక కాయానికి నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి ఓదార్పునిచ్చి ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. కాగా సమాచార పౌర సంబంధాల శాఖ, కడప ప్రాంతీయ కార్యాలయంలో సూపరింటెండెంట్ గా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన వెంకటేశ్వర్లు.. సమాచార పౌర సంబంధాల శాఖలో టైపిస్టు నుండి వివిధ హోదాల్లో పనిచేస్తూ అధికారుల వద్ద మన్ననలు పొందారు..

## గండి క్షేత్రంలో తలనీలాలు

# కొబ్బరి చిప్పల వేలంపాట వాయిదా



చక్రాయపేట : గండిక్షేత్రం లొ గురువారం జరిగిన బహిరంగ వేలం పాట కార్యక్రమం వాయిదా వేసినట్లు గండి ఆలయ కమిటీ చైర్మన్ కావలి కృష్ణ తేజ , గండి ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య తెలిపారు. తలనీలాల పోగు చేసుకునే హక్కులకు, కొబ్బరి చిప్పలు పోగు చేసుకునే హక్కు లకు ఒక సంవత్సరం కాలం హక్కు కు సంబంధించి గురువారం గండిక్షేత్రం లోని కార్యాలయం లో బహిరంగ వేలం పాట నిర్వహించగా, 14 మంది టెండర్లు వేశారని వారు తెలిపారు. అధికారుల పర్యవేక్షణ లో టెండర్లు నిర్వహించగా టెండర్ల లో పాల్గొన్న టెండర్ దారులు హెచ్చు వేలంపాట పాడకపోవడంతో టెండర్లు వాయిదా వేసినట్లు వారు తెలిపారు. తదనంతరం టెండర్ తేదిని తొందరలో ప్రకటిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప ప్రధాన అర్చకులు రాజా స్వామి , కడప దేవాదాయశాఖ ఇన్స్ పెక్టర్ సి. శివయ్య , మాజీ చైర్మన్ కల్లూరు వెంకటస్వామి , సూపర్నెంట్ షరీఫ్ , గండి ఆలయ ఇన్స్ పెక్టర్ మురళి కృష్ణ, రవిచంద్రారెడ్డి , టెండర్ దారులు పాల్గొన్నారు.

# కడప ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్




వేంపల్లె : కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్యను తీర్చాలని సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. కడప ఉక్కు-ఆంధ్రుల హక్కు నినాదంతో నిర్వహించిన జీపు జాతా గురువారం వేంపల్లెకు చేరుకొంది. ఈ నేపథ్యంలో వేంపల్లెలోని నాలుగు రోడ్ల కూడలిలో సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ కడపలో ఉక్కు పరిశ్రమ నిర్మించేందుకు బిజెపి, టిడిపి, వైసీపీ ప్రభుత్వాలు సాకులు చూపడం జరిగిందని చెప్పారు. ఎన్ డిఏ లో భాగస్వామ్యంగా ఉన్న టీడీపీ పార్టీ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి ఉక్కు పరిశ్రమను కడప జిల్లాలో ఏర్పాటు చేయాలని కోరారు. ఉక్కు కర్మాగారం కోసం ప్రజాప్రతినిధులు తమ పదవులకు రాజీనామాలు చేసేందుకు సిద్ధంగా ఉండాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తున్నదని ఆయన చెప్పారు. ఢిల్లీ పీఠం కదిలేందుకు సిపిఎం పార్టీ చేసే పోరాటాల్లో పాలు పంచుకోవాలని కోరారు. అనంతరం సిపిఎం సభ్యుడు బైరవ ప్రసాద్ మాట్లాడుతూ కడపలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేస్తే దాదాపు లక్ష మందికి ఉద్యోగ అవకాశాలు వచ్చే అవకాశాలు ఉంటాయాని చెప్పారు. రాష్ట్రాన్ని పరిపాలన చేస్తున్న ప్రభుత్వాలు శంకుస్థాపనలకే పరిమితం అయినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యవర్గ సభ్యుడు అన్వేష్, సిపిఎం పార్టీ నాయకులు చాన్ బాష, రఘు, రమణయ్య, రాజమణి, రామప్ప సురేష్ పాల్గొన్నారు.

# సత్యం, అహింస మార్గాలే మహాత్మా గాంధీ జీవితం

### జనసేన పార్టీ నేత డా దాసరి రవిశంకర్



వేంపల్లె:: సత్యం, అహింస మార్గాలే మహాత్మా గాంధీ జీవితమని జనసేన పార్టీ పులివెం దుల నియోజకవర్గ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్ అన్నారు.గాంధీ వర్ధింతి సంధర్భంగా స్థానిక వేంపల్లి పట్టణంలోని కార్యాల యంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యోమ యోధుడు మహాత్మా గాంధీ అని చెప్పా రు.జీవితాంతం సత్యం, అహింస తో పాటు సర్వజీవులందు ప్రేమ చూపాలని చెప్పిన గొప్ప వ్యక్తి జాతి పిత మహాత్మా గాంధీ అని కొనియాడారు.సత్యాగ్రహమే ఆయుధంగా అహింస మార్గం లో పోరాడి యావత్ భారత దేశ జాతికి స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు అందించిన మహనీయుడు జాతి పిత మహా త్మా గాంధీ అని అన్నారు.ఎందరో దేశ భక్తుల ప్రాణ త్యాగ ఫలంతో నేడు మనకు స్వాతంత్ర్యం వచ్చిం దని చెప్పారు.స్వేచ్ఛా భార తం కోసం అమరులైన వీరు లందరికీ అమర వీరుల సంస్మరణ దినోత్స వంగా ఘన నివాళి అర్పించారు ఈ కార్యక్రమంలో జనసేన యువ నాయకుడు నాగ మల్లికార్జున, గంగులయ్య, నారాయణరెడ్డి, శివశంకర పాల్గొన్నారు

## ఇల్లు లేని ప్రతి పేదవానికి రెండు

# సెంట్లు స్థలం ఇవ్వాలని సిపిఐ పార్టీ ధర్నా ...



కనేకల్ : కనేకల్ భారత కమ్యూనిస్టు పార్టీ సిపి ఐ అనంతపురం జిల్లా కనేకల్ మండలం లో రాష్ట్ర పార్టీ సిపిఐ పిలుపు మేరకు మండల కార్యదర్శి ఎం గౌస్ పీర్ మాట్లాడుతూ, కనేకల్ పట్టణంలో సిపిఐ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ఇంటి స్థలం లేనివారిని గుర్తించి సమాచారం స్వీకరించారు, ఎన్నికల ముందు గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మేము అధికారంలో వస్తే గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణంలో రెండు సెంట్లు ప్రతి పేదవానికి అర్హులకు ఇస్తామని హామీ ఇచ్చినారు ,మన రాష్ట్రంలో ఉన్న ఐదు కోట్ల మంది ఓట్ల వేసి అత్యధిక మెజార్టీతో కూటమి ప్రభుత్వం గా ఏర్పడి అధికారం పీఠం ఎక్కి ఆరు నెలలు ప్రభుత్వం సభలలో ఎక్కడ కూడా ఇచ్చిన హామీని ఇంటి స్థలాలు విషయం ప్రస్తావించకుండా చాలా బాధాకరం కాబట్టి ఏపీ రాష్ట్రమంతటా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఇంటి స్థలం లేని ప్రతి లబ్ధిదారునికి ఇంటి స్థలం ఇవ్వాలని మండల ఎమ్మార్వో కార్యాలయం నందు లబ్ధిదారులని తీసుకొని వారి అర్జీలను ఎమ్మార్వో కి సమర్పించాలని ఆదేశించడం జరిగింది, ఇంటి స్థలం తో పాటు ఇల్లు నిర్మించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వమే ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని సిపి ఐ పార్టీ డిమాండ్ గత ప్రభుత్వము 30 లక్షలు ఇండ్లు ఇస్తామని ప్రతి పేదవానికి అందిస్తామని నమ్మ పలికి ఇంటి స్థలాలు ఇచ్చారు కానీ వాగులో వంకల్లో ఇచ్చి ఉపయోగం లేని చోట ఇవ్వడంతో ఏ ఒక్కరు కూడా ఆ స్థలాలలో నిర్మాణాలు చేపట్టలేదు కాబట్టి గత ప్రభుత్వం చేసిన తప్పే



అలాంటి తప్పు మీరు చేయకుండా ప్రస్తుత ఎన్డీఏ కూటమి ప్రభుత్వంఊరి దగ్గరలో ఉన్నపొలం కొని లేఅవుట్ చేసి ప్లాట్లు వేసి నీటి సౌకర్యము విద్యుత్ సౌకర్యము రోడ్లు సౌకర్యము కల్పించి ప్రతి లబ్ధిదారునికి ఇవ్వాలి, అందులో భాగం మన రాష్ట్రంలో రేషన్ కార్డ్ లేని వారికి తక్షణమే రేషన్ కార్డు ప్రక్రియ చేపట్టి రేషన్ కార్డు ప్రతి పేదవానికి ఇవ్వాలని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాం, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు కనేకల్ మండల కార్యదర్శి ఎం గౌస్ పీర్, కనేకల్ మండల సహాయ కార్యదర్శి ఎస్ బషీర్, కనేకల్ పట్టణ ఇంచార్జ్ జిఎం భాష ఇన్సాఫ్ ,కమిటీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ కాకిడి జిలాన్ , కనేకల్ పట్టణ మైనార్టీ నాయకులు మన్సూర్, టైలర్ ఇషాక్, ఫారూఖ్ ఖాజా పీర్, ఏపీ దళిత హక్కుల మండల కార్యదర్శి ఎస్సీ జనార్ధన్, మహిళ ఎన్ఎఫ్ఐ డబ్ల్యు మండల సహాయ కార్యదర్శి1 ఎం శర్మాస్ బి, అధ్యక్షురాలు పి హసీనా, కోశాధికారి బి లలిత, 2సహాయ కార్యదర్శి బి పద్మ ,మరియు లబ్ధిదారులు సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు



వరంగల్ : కాశీబుగ్గ శివాలయం గుడి ఆవరణలో జాతిపిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ మంత్రి ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సారయ్య మాట్లాడూతూ భారత స్వాతంత్ర్య సంగ్రామంలో కీలకపాత్ర పోషించి మహాత్మా గాంధీ దేశంలోని పలు ప్రాంతాలతో ప్రత్యేక అనుబంధం ఉంది. అందులో హైదరాబాద్ కూడా ఉంది. భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్యం వస్తే.. హైదరాబాద్ రాష్ట్రానికి మాత్రం 1948 సెప్టెంబర్ 17న స్వేచ్ఛ లభించింది. హైదరాబాద్ ప్రాంతం నిజాం పాలనలో ఉన్నప్పటికీ.. జాతిపిత మహాత్మా గాంధీ జ్ఞాపకాలతో హైదరాబాద్‌కు ప్రత్యేక సంబంధం ఉంది.తెలంగాణలో ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం.. మూసీ పునరుజ్జీవంలో భాగంగా బాపూ ఘాట్ వద్ద గాంధీ సరోవర్ ప్రాజెక్టు అభివృద్ధి చేయాలని చూస్తుంది. బాపూఘాట్‌ను ప్రపంచ స్థాయిలో గాంధీ తాత్వికతను చాటిచెప్పే కేంద్రంగా తీర్చిదిద్దాలని భావిస్తోందని తెలిపారు ఈ కార్యక్రమంలో 20వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్,25వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు శిరీష శ్రీమన్, వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొరివి పరమేష్, చాగంటి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ తత్తర లక్ష్మణ్,ధూపం సంపత్, జన్ను అరుణ్,జన్ను రవి,బిల్లా శ్రీకాంత్,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గోరింటల్ రాజు, కోదాడ అనిల్, కరాటే ప్రభాకర్,జన్ను శ్యామ్,ఎండి అమిన్,ఎండి ఇమ్రాన్, చంద్రమౌళి,వేణు, అంజయ్య,యాదగిరి,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో ఆకట్టుకున్న ధర్మవరం

# శ్రీ లలిత నాట్య కళానికేతన్ ప్రదర్శన.



ధర్మవరం, (: శ్రీశైలం లో జనవరి 28, 29 తేదీలలో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి ఆలయం ఆహ్వాన మేరకు శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం మనకు చెందిన శ్రీ లలిత నాట్య కళానికేతన్ నాట్య గురువులు బాబు బాలాజీ, కమలా బాలాజీ వారి శిష్య బృందం ధర్మపతంలోని భ్రామ్మరి వేదికపై 40 మంది శిష్య బృందంతో నిర్వహించిన నాట్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. నాట్య ప్రదర్శనలో శివనామ నృత్యములు దేవి నాట్యములు ప్రదర్శించిన తీరు అందరిని ముగ్ధుల్ని చేసింది. ప్రేక్షకుల చప్పట్లు మారుమోగాయి. అదేవిధంగా బాబు బాలాజీ కుమార్తెలు హర్షశ్రీ రామ లాలీత్యా చేసిన జంట నాట్యములు ప్రేక్షకులను, వీక్షకులను, ఎంతగానో అలరించాయి. అనంతరం ఆలయ పిఆర్ఓ శివారెడ్డి చేతులమీదుగా అందరికీ జ్ఞాపికలతో పాటు సర్టిఫికెట్లు కూడా పంపిణీ చేశారు. నాట్య ప్రదర్శన చేసిన 40 మందిని ప్రత్యేకంగా వీఆర్వో శివారెడ్డి అభినందన శుభాకాంక్షలు తెలిపి, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ రెండు రోజుల కార్యక్రమం కొరకు ధర్మవరం నుండి 200 మంది పిల్లల తల్లిదండ్రులు రావడం కూడా జరిగిందని బాబు బాలాజీ తెలిపారు. దేశ, రాష్ట్ర, జిల్లాల వారీగా తమ ప్రదర్శనను ఇవ్వడం జరుగుతోందని, భారతీయ సంస్కృతి కలలను విస్తరింప చేయడమే మా ధ్యేయము అని బాబు బాలాజీ తెలిపారు.

## జిల్లా ఎస్పీ ఆదేశాలతో... విద్యార్థులకు

# " యాంటీ డ్రగ్ అవేర్నెస్ " పై అవగాహన.



అనంతపురం : జిల్లా ఎస్పీ,పి.జగదీష్ ఆదేశాల మేరకు పోలీసులు పాఠశాలల విద్యార్థులకు " యాంటీ డ్రగ్ అవేర్నెస్ " పై అవగాహన చేశారు. ఈసందర్భంగా ఆయా సి.ఐ లు మాట్లాడారు. గంజాయి, తదితర మత్తు పదార్థాలు వాడకం వల్ల ఆరోగ్యం క్షీణించడమే కాదు ప్రాణాపాయం తలెత్తి జీవితాలు నాశనమవుతాయన్నారు. మత్తు పదార్థాల జోలికెళ్లకుండా చదువుపై దృష్టి సారించాలన్నారు. ఎలాంటి చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉద్యోగాలే లక్ష్యంగా ఇప్పటి నుండీ సిద్ధం కావాలన్నారు. మత్తు పదార్థాలకు అలవాటుపడితే దేహాన్ని మనకు తెలియకుండానే అవి పీల్చిపిప్పి చేస్తాయి. అంతేకాదు తనపై నియంత్రణ కోల్పోయి విచక్షణారహితంగా ప్రవర్తించేలా చేస్తుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ మాదక ద్రవ్యాల జోలికెళ్ల రాదని సి.ఐ లు తెలియజేశారు.

## ఫిబ్రవరి 3వ తేదీ న,భగత్ సింగ్ ఆటో డ్రైవర్ యూనియన్

# ఆధ్వర్యంలో ధర్నాను విజయవంతం చేయండి.



అనంతపురం : ఫిబ్రవరి 3వ తేదీ భగత్ సింగ్ ఆటో డ్రైవర్ యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ దగ్గర ధర్నాని జయప్రదం చేయాలని పోస్టర్ విడుదల సీఐటీయూ,అనుబంధం అనంతపురం నగరంలో దాదాపు 20 వేల మంది ఆటో డ్రైవర్లు ఉన్నారు ఇప్పుడున్న పరిస్థితులలో ఆటో డ్రైవర్ కుటుంబం గడవంగానే కష్టంగా ఉంది, ఇలాంటి తరుణంలో రాపిడో అనే ప్రైవేట్ సంస్థ నీ నగరంలోకి తీసుకొచ్చారు గంటల తరబడి ఆటో స్టాండ్ లో కిరాయి కోసం వేచి ఉంటున్న పరిస్థితిలో ఈ పరిస్థితులలో వేరే ఆటో వచ్చి రాపిడో అని ప్యాసింజర్ ని పిలుచుకొని వెళ్లే సమయంలో డ్రైవర్ కి డ్రైవర్ కి మధ్య ఘర్షణ వాదన ఏర్పడుతుంది ఈ యాప్ వల్ల సాధారణ ఆటో డ్రైవర్లు సంపాదన లేకుండా కృంగిపోతున్నారు అందువల్ల ఆటో డ్రైవర్లకు సమస్యనుగా మారిన ఈ రాపిడ్ మహామారిని తక్షణమే అనంతపురం నగరం నుంచి బహిష్కరించాలని ఫిబ్రవరి మూడో తేదీ కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ని విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి ముత్తుజ గారు వెంకట్ నారాయణ గారు ఆటో యూనియన్ అధ్యక్షులు షేక్ అజం బాషా కార్యదర్శి ఆదినారాయణ రెండో పట్టణ కార్యదర్శి ఎన్టీఆర్ శీన, అధ్యక్షులు నాగరాజు, ట్రెజరర్ రామలింగారెడ్డి .ఆటో యూనియన్ నాయకులు, ఉలిగప్ప, గఫూర్, బంగారు నాగరాజు, శివ, సీనా, ఇర్ఫాన్, నిజాం, నాగేంద్ర, మరి స్టాండలీడర్లు డ్రైవర్లు పాల్గొన్నారు..

## గుంతకల్లులో సైబర్ నేరాలపై

# అవగాహన కల్పించిన పోలీసులు.

-జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో... సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజల్లో అవగాహన.



అనంతపురం : జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో... గుంతకల్లు పట్టణం 10వ,వార్డులో టూటౌన్ సి.ఐ మస్తాన్ ఆధ్వర్యంలో పోలీసులు సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. రోజు రోజు కూ సైబర్ నేరాలు పెరిగి పోతున్నాయని ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అప్రమత్తంగా ఉండాలన్నారు. కుటుంబ సభ్యులకు, స్నేహితులకు సైబర్ నేరాల గురించి తెలియజేయాలన్నారు. చదువుకోని వారు, చదువుకున్నవాళ్ళు కూడా ఇద్దరూ సైబర్ నేరగాళ్ళ చేతిలో మోసపోతున్నారన్నారు. కొరియర్ పేరుతో మోసాలు, చైల్డ్ ఫోర్నో గ్రఫీ, డిజిటల్ అరెస్టు, ఓటీపీ మోసాలు, లోన్ యాప్, హనీ ట్రాప్, లాటరీల పేరుతో మోసాలు, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు మోసాలు , 10 లక్షలు పెట్టుబడి పెడితే 10 కోట్లు ఇస్తామని, వీడియోకాల్స్ చేసి స్క్రీన్ రికార్డు చేసి బ్లాక్ మెయిలింగ్ , తదితర సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించారు.అంతేకాకుండా.రోడ్డు సేఫ్టీ, మత్తు పదార్థాలు-అనర్థాలపై చైతన్యం చేశారు.

## జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లా అంతటా

# ఏక కాలంలో పోలీసుల, సర్ప్రైజ్ వెహికల్ చెకింగ్.

-గంజాయి, తదితర నిషేధిత పదార్థాలు అక్రమ రవాణా జరుగకుండా క్షుణ్ణంగా తనిఖీలు.

అనంతపురం : జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో పోలీసులు జిల్లా అంతటా ఏక కాలంలో సర్ప్రైజ్



వెహికల్ చెకింగ్ నిర్వహించారు. తెల్లవారుజామున 5 గంటల నుండీ ఉదయం 7 గంటల వరకు జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిల్లోని జాతీయ/ రాష్ట్రీయ/ జిల్లా రహదారులపై తనిఖీలు కొనసాగాయి. గంజాయి, తదితర నిషేధిత పదార్థాలు అక్రమ రవాణా జరుగకుండా క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. టూవీలర్లు, ఆటోలు, కార్లు, లారీలు, లగేజీ వెహికల్స్ లలో చెకింగ్స్ నిర్వహించారు.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com